దేవుని వాక్యం – అద్భుత విత్తనం



ఆయన వాక్యం ద్వారా దేవుని అతీంద్రియ శక్తిని అనుభవించడం

ఆశిష్ రాయచూర్

ఉచిత పంపిణీకి మాత్రమే
ఆల్ పీపుల్స్ చర్చ్ మరియు వరల్డ్ ఔట్రీచ్, బెంగుళూరు, ఇండియా ద్వారా ముద్రించబడింది మరియు పంపిణీ చేయబడింది.
ప్రస్తుత ముద్రణ: 2026

సంప్రదింపు సమాచారం
All Peoples Church & World Outreach,
319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

ఫోన్: +91-80-25452617
ఇమెయిల్: bookrequest@apcwo.org
వెబ్‌సైట్: apcwo.org

ప్రత్యేకంగా సూచింపబడితే తప్పించి, అన్ని వాక్య భాగాలు పరిశుద్ధ గ్రంథము, తెలుగు పాత వెర్షన్ బైబిల్(O.V. బైబిల్) నుండి తీసుకోబడ్డాయి. కాపీరైట్ © 2016 బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా. అనుమతి ద్వారా ఉపయోగించబడింది. అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

ఆర్థిక భాగస్వామ్యం
ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యులు, భాగస్వాములు మరియు స్నేహితుల ఆర్థిక సహకారం ద్వారా ఈ ప్రచురణ యొక్క ఉచిత పంపిణీ సాధ్యమైంది. మీరు ఈ ఉచిత ప్రచురణ ద్వారా సంపన్నులైతే, ఆల్ పీపుల్స్ చర్చి నుండి ఉచిత ప్రచురణల ముద్రణ మరియు పంపిణీకి సహాయం చేయడానికి ఆర్థికంగా సహకరించమని మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. దయచేసి **apcwo.org/give** ని సందర్శించండి లేదా మీ సహకారాన్ని ఎలా అందించాలో ఈ పుస్తకం వెనుక ఉన్న **"ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి"** పేజీని చూడండి. ధన్యవాదాలు!

ఉచిత వనరులు మరియు సంబంధిత వెబ్‌సైట్‌లు
ప్రసంగాలు: apcwo.org/sermons | **పుస్తకాలు:** apcwo.org/books
చర్చి యాప్: apcwo.org/app | **బైబిల్ కళాశాల:** apcbiblecollege.org
ఇ-లెర్నింగ్: apcbiblecollege.org/elearn | **కౌన్సెలింగ్:** chrysalislife.org
సంగీతం: apcmusic.org | **పరిచారకుల సహవాసం:** pamfi.org
ఎ.పి.సి వరల్డ్ మిషన్స్: apcworldmissions.org
విశ్వాసుల బైబిల్ విశ్వాసుల: believersbiblecommentary.com

(Telugu – God's Word–The Miracle Seed)

దేవుని వాక్యం – అద్భుత విత్తనం

ఆయన వాక్యం ద్వారా దేవుని అతీంద్రియ శక్తిని అనుభవించడం

విషయ సూచిక

పరిచయం

1. దేవుని వాక్యం: మన విశ్వాసానికి పునాది 1
2. దేవుని వాక్యం: దాని పరిశుద్ధత, దాని శక్తి 9
3. దేవుని వాక్యం: ఆశ్చర్యకార్యాల విత్తనం 20
4. దేవుని వాక్యమే విత్తనం 24
5. విత్తనం హృదయంలో నాటబడాలి 29
6. దేవుని వాక్యాన్ని ధ్యానించడం 35
7. విత్తనాన్ని సంరక్షించి, దానిని పోషించాలి 60
8. ప్రత్యక్షత: ఆధ్యాత్మిక అవగాహనను పొందడం 65
9. పంట నిరోధకాలు: దేవుని వాక్యానికి విరోధులు 69
10. పంట నిరోధకాలు: వాక్యాన్ని అణచివేసే ముళ్ళు 72
11. మూడు కీలకవిషయాలు: గ్రహించుట, స్వీకరించుట, అవలంబించుట 75
12. వాక్యపు విత్తనాలు 81

పరిచయం

మనమంతా మన జీవితాల్లో దేవుని కార్యాన్ని అనుభవించాలని కోరుకుంటాం. వ్యక్తిగతంగా మన జీవితంలో, ఇతరుల జీవితాల్లో దేవుని శక్తి మనల్ని రక్షించి, స్వస్థపరచి, విడుదల కలిగించి, అద్భుతాలను జరిగించాలని ఆశిస్తాం. తరచుగా మనం మనల్ని అబ్బురపరిచే దేవుని శక్తి మనలో బయలుపరచబడాలని ఎదురుచూస్తాం. దేవుడు తన పరిశుద్ధాత్మ శక్తిని ఆశ్చర్యకరమైన, సంభ్రమపరిచే గుర్తులు, అద్భుతాల ద్వారా వెల్లడి చేస్తాడన్నది సత్యమే అయినా దేవుడు తన వాక్యం ద్వారా కూడా పనిచేస్తాడనే విషయాన్ని మనం మరచిపోకూడదు. దేవుని ఆత్మ దేవుని వాక్యం ద్వారా తన శక్తిని విడుదల చేస్తాడు. దేవుని వాక్యాన్ని చదవడం, దానిని ధ్యానించడం, దానిని మన జీవితాల్లోకి స్వీకరించడం అనే ప్రక్రియ అంత అబ్బురపరిచే విధంగా కనిపించకపోవచ్చు గాని అక్కడ పనిచేసేది మాత్రం దేవుడే. చాలామంది విశ్వాసులు ఏవో సంభ్రమపరిచే కార్యాలకోసం ఎదురు చూస్తూ దేవుడు తన వాక్యం ద్వారా విడుదల చేసే మానవాతీత కార్యాలను గుర్తించడంలో విఫలమవుతున్నారు.

మరొక సాధారణ సమస్య ఏమిటంటే చాలామంది విశ్వాసులు ఎవరో ఒక అభిషిక్తుడైన దైవజనుడో లేక దైవజనురాలో దేవుని శక్తిని తమపైకి పంపించాలని కనిపెడుతుంటారు. తన ఆత్మశక్తి ద్వారా ప్రజలకు సేవచేయడానికి దేవుడు కొందరు దైవజనులను అభిషేకించాడు అన్నది నిజమే గాని, అంతిమంగా ప్రతి విశ్వాసీ దేవుని వాక్యం ద్వారా, ఆయన ఆత్మద్వారా దేవునినుండి పొందడాన్ని అలవరచుకొనే ఒక స్థాయికి చేరుకోవలసి ఉంది. మనమంతా నేరుగా తన దగ్గరకు రావాలనీ, తననుండి భుజించడం, త్రాగడం ద్వారా మనలో ప్రతి ఒక్కరూ ఆయన కృపను ఇతరులకు ప్రసరింపజేయడం ద్వారా వారు కూడా యేసు దగ్గరకు వచ్చి భుజించి, పానం చేసే వారిగా

మారాలని యేసు కోరుతున్నాడు. మనం కేవలం మధ్యవర్తులపై ఆధారపడేవారిగా ఉండిపోకూడదు.

దేవుడు తన వాక్యం ద్వారా కార్యం చేస్తాడని మనకు తెలుసు. ఆయన తన వాక్యం ద్వారా విడుదలైన తన శక్తి ద్వారా సమస్తాన్నీ సృష్టించాడు. మన జీవితాల్లో ప్రతి రంగాన్నీ ప్రభావితం చేసే దేవుని జీవాన్ని, ఆయన శక్తిని మోసుకొచ్చేది ఆయన వాక్యమే. తన వాక్యాన్ని మనకు అనుగ్రహించి ఆ వాక్యపు శక్తి ద్వారా మనలో కార్యం చేయాలని దేవుడు ఆశిస్తున్నాడు. ఆయన వాక్యాన్ని ఏ విధంగా అందుకోవాలో కూడా ఆయన మనకు ప్రత్యక్షపరిచాడు. తద్వారా ఆయన వాక్యంలో దాగి ఉన్న జీవాన్ని, శక్తినీ మనలోకి విడుదల చేసి మనలో ఆయన దైవికమైన కార్యాలు మనలో జరిగేలా చేస్తాడు.

దేవుని వాక్యాన్ని ధ్యానించడం అనే ప్రక్రియ ద్వారా ఆ వాక్యం మన హృదయాల్లో నాటుకుపోతుంది. దేవుని వాక్య ధ్యానంలో దీర్ఘాలోచన, దృశ్యీకరణ, ఒప్పుకోలు ఇమిడి ఉంటాయి. దేవుని వాక్యాన్ని ధ్యానించడం ఎలాగో మీరు నేర్చుకోబోతున్నారు. తద్వారా దేవుని వాక్యం అనే అద్భుత విత్తనం మీ జీవితంలో ఉత్పత్తిని సాధించగలుగుతుంది. దేవుని వాక్యం అనే అద్భుత విత్తనం ద్వారా మనలో విడుదల అయ్యే దేవుని మానవాతీత శక్తిని పొంది అనుభవించడానికి ఈ పుస్తకం కొన్ని సాధారణ సత్యాలను మీకు నేర్పుతుంది.

దేవుడు మిమ్ము ను దీవించుగాక!
ఆశిష్ రాయచూర్

1
దేవుని వాక్యం: మన విశ్వాసానికి పునాది

మన క్రైస్తవ జీవిత పయనంలో మన సమస్త క్రైస్తవ అనుభవం యొక్క నాణ్యతను నిర్ణయించే తప్పనిసరి వస్తువు ఒకటి ఉంది. అది దేవుని వాక్యం. మనం దేవునిలో ఎంత లోతులోకి ఎదిగి పరిణతి సాధిస్తాం అనేది మన జీవితాల్లో దేవుని వాక్యానికి ఇచ్చే స్థానంపై ఆధారపడి ఉంటుంది. మనం విజయవంతంగా జీవిస్తున్నామా అన్నదీ, మనం అనుభవించే ఆశీర్వాదాలు ఎంతగా ఉంటాయి అనేదీ మనం దేవుని వాక్యాన్ని ఎంతగా అందుకొని దానిని మన అనుదిన జీవితంలో ఎడతెగక ఆచరించడంపై ఆధారపడి ఉంటుంది.

అయితే ఆశ్చర్యకార్యాలకు లొంగిపోయి, సంభ్రమాల కోసం ఎదురు చూసే ఈ లోకంలో ఏదో ఒక "పురాతన గ్రంథం" లోని అంశాలకు అంతగా ప్రాధాన్యతనివ్వడానికి అందరూ సిద్ధంగా లేరు. కొందరు అంటున్నట్టుగా సామాజికంగా, సాంస్కృతికంగా, నైతికంగా అసంబద్ధమైనదిగా కనిపించే ఒక మతగ్రంథాన్ని చదవడం కోసం తమ సమయాన్ని వెచ్చించడానికి ఎవరు ఇష్టపడతారు? విచారకరం ఏమిటంటే విశ్వాసుల్లో సహితం ఏదో "ధ్యానసమయం" పాటించాలి అనే ఒక తప్పనిసరి నియమాన్ని నెరవేర్చాలని తప్ప లేఖనాలు ఒకని జీవితంపై చూపగలిగే ప్రభావం యొక్క లోతులను గ్రహించినవారు బహు తక్కువ. నిజానికి లేఖనాలను చదివేవారికి మొదట్లో అవి నిర్జీవంగా, ఇంకా చెప్పాలంటే విసుగు పుట్టించేవిగా ఉంటాయన్నది వాస్తవమే. అయితే దానిలో అంతర్గతంగా దాగి ఉన్న శక్తినీ, తన ప్రజల జీవితాలపై చూపవలసిన ప్రభావం చూపడానికి దేవుడు దానికి ఇచ్చిన స్థానాన్ని గ్రహించినవారికి మాత్రం దేవుని వాక్యం సజీవంగా కనిపిస్తుంది. అలాటివారి శక్తికీ, ఆదరణకూ,

నిరీక్షణకూ, విశ్వాసానికీ, బోధనకూ, జ్ఞానానికీ దేవుని వాక్యమే మూలాధారం. వారు తమ వర్తమానాన్ని, భవిష్యత్తును పూర్తిగా లేఖనాలు ఏమి చెబుతున్నాయో దాని మీద నిర్మించుకున్నారు. జీవితంలో ఎదురయ్యే తుపానుల్లో దేవుని వాక్యం తమను బ్రతికించి, నిలబెడుతుందని వారికి తెలుసు. అనారోగ్యంలో వాక్యం వారికి స్వస్థతనూ, విడుదలనూ తీసుకువస్తుందని వారికి తెలుసు. తమకెదురయ్యే సవాళ్ళు, వత్తిడుల మధ్య వారు దేవుని వాక్యపు వాగ్దానాల మీద నమ్మకంగా నిలబడతారు. వాక్యంలో వారు చూసే సాధ్యమయ్యే విషయాలపై దృష్టి ఉంచడం ద్వారా వారు అసాధ్యాలను చూసి నవ్వుకుంటారు. వారు చూడలేకపోయినా, తాకలేకపోయినా, వాసన చూడలేకపోయినా, రుచి చూడకపోయినా కూడా అది వారికి తెలుసు, ఎందుకంటే దేవుని వాక్యం వారిలో ఒక నమ్మకంతో కూడిన నిర్ధారణను, ఒక బలమైన, అచంచలమైన నిశ్చయతను వారిలో ఉత్పత్తి చేసింది.

ఈ గ్రంథం చదువుతున్న ప్రతి ఒక్కరూ ప్రభువుతో తమ జీవిత పయనంలో ఇలాంటి నిర్ధారణను పొందాలని మా హృదయాభిలాష. మీరిప్పటికే దేవుని వాక్యం గురించి కొంత అవగాహన కలిగి ఉంటే మీరు మరింత బలపడాలనీ, మరింతగా ప్రోత్సాహం పొందాలనీ మా కోరిక.

నిత్యమైన వాక్యం, మానవరూపమెత్తిన వాక్యం, గ్రంథస్థం అయిన వాక్యం

లూకా 24:27

మోషేయు సమస్త ప్రవక్తలును మొదలుకొని లేఖనములన్నిటిలో తన్నుగూర్చిన వచనముల భావము వారికి తెలిపెను.

దేవుని కుమారుడు, నిత్యమైన వాక్యము (యోహాను 1:1-4) అయిన యేసు మానవరూపమెత్తిన వాక్యంగా మారి (యోహాను 1:14) గ్రంథస్థం అయిన లేఖనాలను అనుసరించి జీవించాడు, ప్రసంగించాడు, బోధించాడు. బాల్యం నుండీ యేసు లేఖనాలను చదవడం, వాటినుండి

నేర్చుకోవడంలో నిమగ్నమయ్యాడు (లూకా 2:46). వ్రాయబడిన వాక్యాన్ని ఉపయోగించి ఆయన శోధనను ఎదిరించాడు (మత్తయి 4:1-10). మానవరూపమెత్తిన ఆ వాక్యం పరిశుద్ధాత్మతో అభిషేకించబడి లేఖనాల నెరవేర్పు కోసమే జీవించాడు (లూకా 4:21; మార్కు 14:49; లూకా 24:44). నిత్యమైన వాక్యం, శరీరధారియైన దేవుడు వ్రాయబడిన వాక్యానికి ఇంత విలువనివ్వడం—ఇది మనకు విస్మయం కలిగించే అంశం కదా! మరి మనం ఇంకెంత గౌరవంగా ఉండాలి?

సువార్త ప్రకటన అనే వెఱ్ఱితనముద్వారా

1 కొరింథీయులకు 1:21

దేవుని జ్ఞానానుసారముగా లోకము తన జ్ఞానముచేత దేవునిని ఎరుగకుండినందున, సువార్త ప్రకటన యను వెఱ్ఱితనము చేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను.

దేవుడు తన అనంత జ్ఞానంతో, సామాన్యమైన సువార్త ప్రకటన ద్వారా మానవుని నిత్య గమ్యాన్ని నిర్ణయించాడు. ఒక్కసారి ఆలోచించండి, ఈ *"నమ్మువారిని రక్షించుటకు ... దేవుని శక్తియైన క్రీస్తు సువార్త"* ను మానవులందరికీ ప్రకటించడానికి దేవుడు ఒక దేవదూతల సైన్యాన్ని ఎంపిక చేసుకోలేదు గాని, "వెఱ్ఱితనము"గా కనిపించే సువార్త ప్రకటన ద్వారా, అదికూడా మర్త్యమైన, తప్పిపోయే బుద్ధిగల పాత్రలైన మానవులద్వారా నశించిపోతున్నవారిని రక్షించడానికి నిశ్చయించుకున్నాడు. కాబట్టి సువార్త ప్రకటన అనేది చాలా ప్రాముఖ్యం. అపొస్తలుడైన పౌలు వివరించినట్లు, కొందరు సందేశాన్ని, దాన్ని ప్రకటించడాన్ని కూడా వెఱ్ఱితనముగా భావించవచ్చు. కాని పిలువబడినవారికి, సందేశం, దాని ప్రకటన రెండూ దేవుని శక్తి, జ్ఞానమైన క్రీస్తును (1 కొరింథీయులకు 1:24) బయల్పరుస్తుంది. అదేవిధంగా, దేవుని శక్తిని, జ్ఞానాన్ని మన జీవితాలలోనికి తీసుకువచ్చే సాధనంగా దేవుడు లేఖనాలను నియమించాడు. బైబిల్అని మనం పిలుచుకునే పుస్తకంలోని పేజీలలో లిఖితమైన మాటలద్వారా, మన జీవితాలలోనికి దైవిక శక్తి, జ్ఞానం ప్రసరిస్తాయి అనేది ఒక మర్మంగానే కనబడుతుంది. సామాన్యమైన

మాటలు, మన అనుదిన జీవితంలో ఉపయోగించే పదాలు, బైబిల్లో ముద్రించబడినందుచేత హఠాత్తుగా దైవిక విలువను శక్తిని ఎలా పొందుతాయి? మాటలు సామాన్యమైనవే గాని అవి తెలియజేసే సత్యాలు దైవికమైనది. ఆ మాటలను కూర్చినవాడు మానవుడే, కాని అవి చెప్పే సత్యానికి ప్రేరణ దేవుడు. లేఖనాలద్వారా మనకు అందించబడే మాటలలోని సత్యాలను అర్థం చేసుకునే, స్వీకరించే మనం దేవుని శక్తిని, జ్ఞానాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకుంటాం.

ప్రతి లేఖనము ''దైవావేశము'' వలన కలిగినది

2 తిమోతికి 3:14-17

14-15 క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసముద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధలేఖనములను బాల్యమునుండి నీ వెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢియని తెలిసి కొన్నవి యెవరివలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని, వాటియందు నిలుకడగా ఉండుము. ‘

16-17 దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది.

అపొస్తలుడైన పౌలు “పరిశుద్ధ లేఖనములు” అని పేర్కొన్నపుడు, అతడు లిఖితములైన లేఖనాలనుగూర్చి చెబుతున్నాడు. “దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము” అని అంటున్నపుడు, అతడు లేఖనాలు దేవునిచేత లిఖించబడి గ్రంథస్థం చేయబడినవిగా నిర్ధారిస్తున్నాడు. మాటలు రాసింది మానవుడే అయినా, ఆ సందేశం, ప్రేరణ దేవునినుండి వచ్చినవి. *“ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొన వలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింప బడినవారై దేవుని మూలముగ పలికిరి”* (2 పేతురు 1:20,21) అని చెప్పినపుడు, అపొస్తలుడైన పేతురు దీనినే కొంచెం భిన్నంగా చెప్పాడు. ప్రతి లేఖనం ప్రవచనాత్మకమైనది అంటే అవి దేవుని ఆత్మ ప్రేరపణద్వారా పుట్టినవి అని భావం. లిఖితములైన లేఖనాలు దైవికంగా ప్రేరేపించబడినవి. ఈ సత్యాన్ని మీ ఆంతర్యంలో విశ్వసిస్తే, లేఖనాలపట్ల ఉన్న మీ దృక్కోణం

పూర్తిగా మారిపోతుంది. ప్రతి లేఖనం దేవునిచే ప్రేరేపించబడిరది అని మీరు నిజంగా నమ్మితే, మీ జీవితంలో దేవుని వాక్యానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తారు. ఈ విశ్వానికి దేవుడైనవాడు మీతో తన ఆలోచనలు పంచుకుంటున్నాడని ఎరిగి మీరు బైబిల్‌తెరుస్తారు. తన అపరిమితమైన జ్ఞానంలోనుండి, భూమిమీద జీవిస్తున్న మన జీవితాలకు అవసరమని, చాలునని ఆయన భావించిన సారాన్ని ఎంచుకుని, బైబిల్లోని పుటలలో ఉంచాడు. లేఖనాలు ఉపదేశించుటకు (సిద్ధాంతం), ఖండించుటకు (ఒప్పించుటకు), తప్పుదిద్దుటకు, నీతియందు శిక్షచేయుటకు ప్రయోజనకరమైనవి.

లేఖనాలు—దేవునిలోనికి మనం చూచే కిటికీలు

కీర్తనలు 119:18

నేను నీ ధర్మశాస్త్రమునందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము.

జీవముగల దేవుని ఆంతర్యాన్ని ఎరగడానికి లేఖనాలు మార్గం చూపుతాయి. అవి ఆయన హృదయ స్వభావాన్ని, ఆయన వ్యక్తిత్వాన్ని, ఆయన గుణలక్షణాలను బయల్పరస్తాయి. లేఖనాల పుటల్లో, దేవుడు ఎవరో, ఆయన ఏమి చేశాడో, ఆయన భావోద్వేగాలు, ఆయన కోరికలు మనకు కనిపిస్తాయి. కాబట్టి లేఖనాలద్వారా మనం దేవునిని ఎరుగుతాం గనుక ఆయనతో వ్యక్తిగత అనుబంధాన్ని కట్టుకుంటాం. అనుబంధం అనేది అవతలి వ్యక్తిని ఎరగడంమీద ఆధారపడి వుంటుంది. వ్యక్తిగత విషయాలు ఎరుగకుంటే ఆ అనుబంధం గాఢమైనదిగా ఉండదు. కాబట్టి జీవముగల దేవునితో గాఢమైన, సన్నిహితమైన అనుబంధం ఉండాలంటే లేఖనాలలో బలయల్పరచబడిన ఆయనను సన్నిహితంగా ఎరగాలి. బైబిల్లోని పుటలను తెరవడం చాలా ఉద్విగ్నంగా ఉంటుంది ఎందుకంటే అవి దేవుని అంతరంగంలోనికి చూడడానికి మార్గాలు. మనం చదివే పదాల ఆంతర్యాన్ని అర్థం చేసుకోవడానికి జ్ఞానం సంపాదించుకొన్నపుడు, మనం దేవుని మహాత్మ్యాన్ని, ఆయన తేజస్సును గూర్చి అవగాహన చేసుకోవచ్చు. మన అనుభవాలు, ఇతరుల అభిప్రాయాలవంటి

వాటిమీద దేవుని గూర్చిన అవగాహనను మనం ఆధారం చేసుకోవడం అన్ని సార్లు ఖచ్చితంగా ఉండకపోవచ్చు. ఉదాహరణకు దేవుడు తన సృష్టిలో కూడా తనను తాను బయల్పరచుకుంటాడనేది నిజమే. అయితే, వేరే ఏ విధంగానైనా దేవునిగూర్చి మనం ఎరిగే విషయాలు మొదటగా లేఖనాల వెలుగులో పరిశీలించాలి.

మన కొలబద్ద, మన విధానం—లేఖనాలు

కీర్తనలు 119:133

నీ వాక్యమునుబట్టి నా యడుగులు స్థిరపరచుము ఏ పాపమును నన్ను ఏలనియ్యకుము.

ఏది సరైనది ఏది సరైనది కాదు అనే విషయంలో నిర్దిష్టమైన నిర్వచనం లేని ప్రజలతో నిండిన లోకంలో మనం జీవిస్తున్నపుడు దేవుని వాక్యాన్ని మన కొలబద్దగా మనం ఎంచుకుంటూ, అన్ని జీవన పరిస్థితులలో లేఖనాలు చెప్పేది సత్యంగా ఎంచుతాం. ఏది సరైనది, ఘనమైనదని దేవుని వాక్యం చెబుతుందో, దాన్ని సరైనదిగా, ఘనమైనదిగా మనం ఎంచుతాం. వాక్యం దేనిని తప్పు అని చెబుతుందో, దాన్ని తప్పుగా మనం భావిస్తాం. లేఖనాలద్వారా స్థాపించబడిన నైతిక విలువలను మనం "తార్కికంగా" (ఆలోచనతో), "స్వేచ్ఛగా" (విశాలదృక్పథంతో చూడడం) లేక "సందర్భానుసారంగా" (వాటిని సామాజికంగా, సాంస్కృతికంగా ప్రస్తుతానికి) అనువదించము. లేఖనాలలో నిర్దేశించినదానికి ఏ మాత్రం తక్కువ కాకుండా ఉండడానికి మనం చూస్తాం.

దేవుని లేఖనం మనకు మార్గదర్శిని. లేఖనాలను అనుసరించి మన జీవితాలను మనం తీర్చిదిద్దుకుంటాం. భర్తలు, భార్యలు, తల్లిదండ్రులు, పిల్లలు, ఉపాధి కల్పించేవారు, ఉద్యోగస్తులు, సేవకులు, ఇంకా సామాన్య విశ్వాసులు ఎలా ప్రవర్తించాలో లేఖనాలు నిర్దేశిస్తాయి. పరిశుద్ధాత్మ శక్తితో, మన ప్రవర్తన, మన జీవిత విధానం, మన విలువలు, మన విశ్వాసాలు, మన లక్ష్యాలు, మన ఆశయాలు లేఖనాల సూత్రాలకు అనుగుణంగా మార్చుకోవడానికి మనం

శాయశక్తులా ప్రయత్నిస్తాం.

లేఖనాలు—మన అధికారం

కీర్తనలు 119:101

నేను నీ వాక్యము ననుసరించునట్లు దుష్టమార్గము లన్నిటిలోనుండి నా పాదములు తొలగించుకొనుచున్నాను.

మన జీవితాలలో అంతి అధికారం లేఖనాలదేనని మనం లోబడతాం. మానవులు ఏర్పరచిన విధానం లేక చట్టం మనలను సరిచేయకపోయినా సరే, లేఖనం సరిదిద్దినపుడు మనం లోబడతాం. మనం చేసిన తప్పులు ఎవరో ఎత్తి చూపేవరకు మనం ఎదురుచూడం. అయితే కొన్నిసార్లు అదికూడ అవసరమే. వాక్యం తప్పు అని చెప్పే విషయాలు మనం చేస్తున్నట్లుగా మనం కనుగొన్నపుడు, వాక్యానికి విధేయులయ్యేటట్లు మనలో మార్పులు చేసుకోవడానికి మనం ఇష్టపడతాం. దేవుని వాక్యంతో మన నడత సమన్వయం చేసుకోవడానికి మన జీవితాలలో క్రమశిక్షణను అలవరచుకోవడానికి ఇష్టపడతాం. నిజానికి దేవుని వాక్యానికి లోబడడం అంటే దేవునికి లోబడడమే. లేఖనాల ఆలోచనకు విరోధంగా తిరుగుబాటు చేయడం అంటే దేవునికి విరోధంగా తిరగబడడమే! *"నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును."* (యోహాను 12:48) అని యేసు చెప్పాడు. మనుష్యులందరికీ తీర్పు తీర్చే ధర్మశాస్త్రం దేవుని వాక్యమే.

లిఖితపూర్వకంగా ఉన్న దేవుని వాక్యంపట్ల గౌరవపూర్వకమైన భయాన్ని పెంపొందించుకునే సమయం ఇది. దేవుని వాక్య అధికారానికి మన జీవితాలను లోబరచుకుండా మనం దేవుని అనుసరించువారిగా ఉండలేము. మన శరీరానికి సంతోషాన్నిస్తున్నాయని, లేక మన ఆలోచనకు అంగీకృతంగా ఉన్నాయని లేఖనాలకు విరుద్ధంగా ఉన్నవాటిలో మనం కొనసాగితే మనం "బలమైన విశ్వాసులం" కాలేము. విశ్వాసులుగా మన భావాలను, ఆలోచనలను దేవుని

వాక్యానికి లోబడునట్లుగా చేయడం నేర్చుకోవాలి. ప్రతివిధమైన చెడును మాని, అంతిమ అధికారం గల దేవుని వాక్యానికి మనలను మనం లోబరచుకోవాలి.

వాక్యమును మీలో సమృద్ధిగా నివసింపనివ్వాలి

కొలొస్సయులకు 3:16

సంగీతములతోను కీర్తనలతోను ఆత్మ సంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపాసహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు, సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి.

మన విశ్వాసానికి పునాది దేవుని వాక్యం. ఆధ్యాత్మిక ఎదుగుదల, పరిపక్వతకు అదే ప్రాముఖ్యమైనది. మనం క్రీస్తులో నిలిచివుండాలి, ఆయన మాటలు మనలో నిలిచి వుండాలి (యోహాను 15:7). మీలో క్రీస్తు వాక్యము సమృద్ధిగా నివసించాలనేదే మేము మీకిచ్చే ఆజ్ఞ. లేఖనాలను పరిశోధించడానికి, అధ్యయనం చేయడానికి, ధ్యానించడానికి సమయాన్ని వెచ్చించండి. ప్రత్యక్షతకోసం, అవగాహన కోసం పరిశుద్ధాత్మ సహాయం కోరండి. ప్రత్యక్షతకు సంబంధించిన సమృద్ధి జ్ఞానాన్ని మీ హృదయాలలో పోగుచేసుకోండి. తరచూ మీరు నేర్చుకున్నవాటిని సమీక్షించండి. దేవుని ఆత్మ మీకు అవగతమయ్యేటట్లు నేర్పిన విషయాలను మరలా మరలా జ్ఞాపకానికి తెచ్చుకోండి. వాక్యాన్ని వ్యక్తిగతంగా పద్యాలుగా, కీర్తనలుగా, పాటలుగా, పాడండి. మీకు అనుగ్రహించబడిన ప్రత్యక్షతలన్నిటినీ ఆచరించండి. ఆ విధంగా చేసినపుడు, మీరు మీ క్రైస్తవ అనుభవాన్ని కట్టుకోవడానికి ఒక బలమైన పునాదిని స్థాపించుకుంటారు.

వాక్యాన్ని విని దాన్ని ఆచరించే వ్యక్తి, ప్రభువు చెప్పినట్లుగా, బండమీద తన ఇల్లుకట్టుకొనిన బుద్ధిమంతుని పోలివుంటాడు (మత్తయి 7:24,25).

మీ జీవితాన్ని ఎలాంటి పునాదిపై కట్టుకుంటున్నారు?

2
దేవుని వాక్యం: దాని పరిశుద్ధత, దాని శక్తి

ఇండియాలోని మణిపాల్‌కాలేజీలో నాలుగు ఉద్విగ్నభరితమైన సంవత్సరాల చివరిలో, అనేకమైన అద్భుతాలు జరిగాయి. వీటన్నిటిలో ప్రాముఖ్యమైనది ఏమిటంటే, సాధారణమైన కాలేజీ విద్యార్థులమైన మాలో కొందరిని వాడుకొని, మేము విద్యార్థి సమాజంలో ఒక బలమైన క్రైస్తవ సహవాసంగా ఎదగడానికి కావలసిన పునాది కార్యాన్ని చేయడానికి కలసి పనిచేసే అవకాశాన్ని దేవుడు మాకు అనుగ్రహించాడు. అది విద్యా సంవత్సరం పూర్తవుతున్న వేళ. నా స్నేహితుల్లో అనేకులు తమ తమ గృహాలకు వెళ్ళిపోయారు. ఈ సమయంలో మేముండే గదులు పూర్తిగా నిశ్శబ్దంగా ఉంటాయని ఎరిగి, ప్రభువుతో ఒంటరిగా కొంచెం సమయం గడపాలనే ఆశతో నేను కొద్దిరోజులు అక్కడే ఉండాలని ఆశించాను. నా భవిష్యత్తు, ఇంకా నా ముందున్న అస్పష్టమైన అనేక విషయాలనుగూర్చి ప్రార్థించాలని నిర్దిష్టంగా ఆశించాను. ఈ ప్రార్థనా కాలంలోనే యెషయా 45:1-3 నా ఆత్మపై గాఢమైన ముద్ర వేసింది. నా మట్టుకైతే ఇవి మూలరాయి వంటి వచనాలుగా మారాయి—నా హృదయంలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న వచనాలుగా మారాయి. వాటి భావాన్ని నేను అర్థం చేసుకున్నాను, అవి నా జీవితానికి ఎలా అన్వయిస్తాయో గ్రహించాను.

ఈ వాగ్దానంలో భాగంగా, ప్రభువు మా ముందు నడచి, ద్వారాలు తెరుస్తాడని, అవి ఎన్నటికీ మూయబడవని ప్రభువు చెప్పాడు. అప్పటినుండి అనేకానేక సందర్భాలలో నేను అసాధ్యాలను, మూయబడిన తలుపులను ముఖాముఖిగా ఎదుర్కొన్నాను. అది అడ్మిషన్‌పొందడం కాని, విశ్వవిద్యాలయాల్లో ఆర్థిక సహాయం కోసం

గాని లేక వేరే దేశాలకు వెళ్ళే వీసాలలో గాని, లేక వ్యక్తిగతంగా ఆర్థిక సంక్షోభం తలెత్తినపుడు గాని, ఇంకా అనేక ఇతర పరిస్థితులలో, నేను ఈ వచనాలను ముందు పెట్టుకుని, తాను వాగ్దానం చేసింది ఆయన చేయగలడని గుర్తిస్తూ దేవుని ముందు నిలువబడ్డాను. లేఖనాలలోని ఈ వచనాలను తీసుకుని, క్రీస్తులో మనకు అనుగ్రహించబడిన అధికారంబట్టి, వాటిని పరిస్థితులకు, స్థితిగతులకు అన్వయించి, ఆయా పరిస్థితులు మారడం చూశాను. తార్కికమైన మనస్సుకు అసంబద్ధంగా అనిపించే లేక ఇంకా చెప్పాలంటే బహుశా బుద్ధిహీనతగా కనిపించేటంతగా ఈ వచనాల పవిత్రత, శక్తిపైన నేను ఆధారపడ్డాను. దేవుని వాక్యం ఎన్నడూ విఫలం కాలేదని నేను సంతోషంగా సాక్ష్యమిస్తున్నాను! అలాగే, తాము వరుసగా ఎదుర్కొన్న అనేక సవాళ్ళలో, తత్తరపడని దేవుని వాక్యంపై నమ్మకం ఉంచి, ఆయన వాక్యంలోని శక్తిద్వారా అద్భుతమైన విజయాలను సాధించిన సాక్ష్యాలు అనేకానేకం ఉన్నాయని ప్రపంచమంతటా అనేకులు సాక్ష్యమిస్తారు!

మనందరమూ ఒకచోటికి రాగలుగుతాం- అది దేవుని ప్రశస్తమైన వాక్యాన్ని మనం ప్రేమించి, సన్మానించే చోటు; మన హృదయాలు దేవుని వాక్యంలోని యథార్థత, శక్తిలో నిస్సందేహంగా ధైర్యంగా నమ్మికయుంచే చోటు; ఆయన వాక్యాన్ని అన్నికంటే హెచ్చుగా మనం ఎంచే చోటు; వాక్యం మన వ్యక్తిత్వాన్ని మార్చివేసి, మన ఆలోచనలను ప్రభావితం చేసి, మన క్రియలను నిర్దేశించేటట్లుగా చోటు; వాక్యంద్వారా వచ్చే ఆధ్యాత్మిక ఆధ్యాత్మిక అవగాహన కోసం మన హృదయాలు ఆకలితో, గాఢంగా కాంక్షించేచోటు; లేఖనాలలో బయల్పరచబడిన ఆయన మహాత్మ్యాన్ని చూడాలని మనం ఆశించే చోటు; దేవుని వాక్యంలోనే మనం పూర్తిగా సంతోషించే చోటు.

అలాంటి చోటులో మనందరమూ నిలిచివుండి ఆ సంతోషాన్ని ఎల్లప్పుడూ అనుభవించాలనేది మా ప్రార్థన.

దేవుని సార్వభౌమ హస్తం

రోమీయులకు 11:33

ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము. ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్యములు. ఆయన మార్గములెంతో అగమ్యములు.

దేవుని మార్గములు *"అగమ్యములు"* లేక మానవ అవగాహనకు అతీతమైనవి. దేవుని సార్వభౌమ హస్తం మానవచరిత్రలో, తరచుగా తరచూ అల్పమైన విషయాలద్వారా, అగమ్యమైన రీతిలో కార్యాలు చేయడం కొనసాగిస్తూనే ఉంది. తరచుగా దేవుని కార్యం చాలా లౌకికమైనదిగా, చాలా సామాన్యమైనదిగా, అయినప్పటికీ ఒక ఆశ్చర్యకార్యం చేసే దేవుని చేతిపనికి తక్కువ కాకుండా కనిపిస్తూ ఉంది. మోషే తన చేతికఱ్ఱతో కొట్టగా బండనుండి నీళ్ళు ప్రవాహంలా పారజేసిన దేవుడే, అరణ్యంలో ప్రత్యక్షపు గుడారాన్ని నిర్మించడానికి బెసలేలు అతని తోటిపనివారు దినదినం పడుతున్న ప్రయాసలోను ఉన్నాడు (నిర్గమకాండము 31:1-11). బెసలేలు, అతని కళాకారుల బృందం కష్టపడి చేస్తున్న పని దేవుడే చేస్తున్న పనిలా స్వీకరించడానికి మానవ ఆలోచనకు కష్టంగా అనిపిస్తుంది. అయినా, ఆ కళాకారులు బంగారు, వెండి, ఇత్తడి వస్తువులను రూపొందించడానికి జ్ఞానం, అవగాహన, తెలివితో నింపినది దేవుని ఆత్మయే.

ఈ సామాన్యమైన ఉదాహరణకు కొనసాగింపుగా, సామాన్యమైన మానవుల జీవితాలద్వారా దేవుడు తన దైవిక ఉద్దేశాలను జరిగిస్తున్నాడని మనం ధైర్యంగా చెప్పవచ్చు. కాబట్టి, క్రైస్తవుల బైబిల్లోని 66 పుస్తకాల సంకలనం ద్వారా కూడా జరిగింది ఇదే. లేఖనాలను సమకూర్చి, వాటిని అధికారికంగా ప్రకటించడంలో కూడా దేవుని సార్వభౌమ హస్తం పనిచేసింది. అలాంటి మాటలను నమ్మవచ్చా అని మానవ మేధస్సు ప్రశ్నించవచ్చు. కాని మానవుడు తన అనుదిన జీవితంలో కొనసాగుతుండగా, దేవుడు తన పనిని నిశ్శబ్దంగా చేస్తున్నాడు అని అర్థం చేసుకునే మనవంటివారికి, ఇది స్థిరపరచబడిన సత్యం!

ఆయన నామముకన్నా హెచ్చుగా

కీర్తనలు 138:2

నీ పరిశుద్ధాలయము తట్టు నేను నమస్కారము చేయుచున్నాను. నీ నామమంతటి కంటె నీవిచ్చిన వాక్యమును నీవు గొప్పచేసి యున్నావు. నీ కృపాసత్యములనుబట్టి నీ నామమునకు కృతజ్ఞతాస్తుతులు నేను చెల్లించెదను.

తన వాక్యానికి దేవుడు తన నామముకన్నా అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చాడు. ఆయన తన నామముకంటే తన వాక్యమును హెచ్చించాడు. దేవునికి, తాను మాట్లాడిన తన వాక్కు, తన కీర్తికంటే ఎక్కువ ప్రాధాన్యత గలది. ఎందుకంటే ఆయన పేరు – ఆయన కీర్తి – ఆయన వాక్యమంత మంచివి! మనం దీన్ని అర్థం చేసుకోవాలి. ఆయన కీర్తి ఆయన వాక్యంమీద ఆధారపడివుంది. ఆయన నామానికి మహిమ, ఘనతలు ఆయన వాక్యంనుండే వస్తాయి.

రెండు ప్రాముఖ్యమైన భావాలున్నాయి.

1) దేవుని పక్షంగా

తన నామముకంటే ఆయన తన వాక్యాన్ని హెచ్చించాడు కాబట్టి, తాను ఏమైయున్నాడో దాన్నిబట్టి ఆయన తన మాటను కాపాడుకుంటాడు. దేవుని వాక్యాన్ని నిలబెట్టేది ఆయనకున్న సర్వశక్తి, సర్వవ్యాప్తి, సర్వజ్ఞానం. *"యెహోవా – నీవు బాగుగా కనిపెట్టితివి; నేను చెప్పిన వాక్యమును నెరవేర్చుటకు నేను ఆతుర పడుచున్నాననెను"* (యిర్మీయా 1:12).

2) మన పక్షంగా

ప్రభువు నామమునే గాక ఆయన వాక్యమును కూడా ఎరగడం ఎంత ప్రాముఖ్యమో మనం గుర్తించాలి. మనమాయన నామమున ప్రార్థించి, రక్షణపొందాం (రోమీయులకు 10:13). ఇప్పుడు ఆయన వాక్యాన్ని మనం ఎరగడం కొనసాగించాలి. ఎందుకంటే దేవుడే తన నామముకంటే ఎక్కువ ఘనతగల స్థానాన్ని తన వాక్యానికి ఇచ్చాడు.

దేవుని వాక్యం ఆయన వ్యక్తిత్వమంత బలమైనది

హెబ్రీయులకు 6:11-18

11-12 మీరు మందులు కాక, విశ్వాసము చేతను ఓర్పు చేతను వాగ్దానములను స్వతంత్రించుకొను వారిని పోలి నడుచుకొను నట్లుగా మీలో ప్రతివాడును మీ నిరీక్షణ పరిపూర్ణమగు నిమిత్తము మీరిది వరకు కనుపరచిన ఆసక్తిని తుదమట్టుకు కనుపరచవలెనని ఆపేక్షించున్నాము.

13 దేవుడు అబ్రాహామునకు వాగ్దానము చేసినప్పుడు తనకంటె ఏ గొప్పవాని తోడు అని ప్రమాణము చేయలేక పోయెను గనుక

14 తనతోడు అని ప్రమాణము చేసి -నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును నిశ్చయముగా నిన్ను విస్తరింపజేతును అని చెప్పెను.

15 ఆ మాట నమ్మి అతడు ఓర్పుతో సహించి ఆ వాగ్దాన ఫలము పొందెను.

16 మనుష్యులు తమకంటె గొప్పవానితోడు అని ప్రమాణము చేతురు. వారి ప్రతి వివాదములోను వివాదాంశమును పరిష్కారము చేయునది ప్రమాణమే.

17-18 ఈ విధముగా దేవుడు తన సంకల్పము నిశ్చలమైనది ఆ వాగ్దానమునకు వారసులైన వారికి మరి నిశ్చయముగా కనుపరచవలెనని ఉద్దేశించినవాడై, తాను అబద్ధమాడజాలని నిశ్చలమైన రెండు సంగతులనుబట్టి, మనయెదుట ఉంచబడిన నిరీక్షణను చేపట్టుటకు శరణాగతులమైన మనకు బలమైన ధైర్యము కలుగునట్లు ప్రమాణము చేసి వాగ్దానమును దృఢపరచెను.

దేవుడు అబ్రహాముకు ఒక వాగ్దానం చేసినపుడు, ఆయన తనతోడు అనే తన వాగ్దానాన్ని చేశాడు. *"నేను నిన్ను ఆశీర్వదిస్తాను"*, "నేను నిన్ను *అభివృద్ధిచేసెదను"* అని ఆయన చెప్పాడు. "రెండు స్థిరమైన విషయాలను" దేవుడు అబ్రహాముకు ఇచ్చాడు—తన వాగ్దానం (వాక్కు), తన ప్రమాణము (ఒట్టు). *"నేను ..."* అని దేవుడు చెప్పిన ప్రతిసారి, ఆయన రెండు స్థిరమైన విషయాలను మనకు ఇస్తున్నాడు—ఆ వాగ్దానాన్ని బలపరచడానికి ఆయన వాగ్దానం (ఆయన వాక్కు), ఆయన ప్రమాణము (బాస, ప్రతిజ్ఞ, ఒట్టు). దేవుని ప్రతి మాట (వాక్యం లేక వాగ్దానం) ప్రమాణ వాక్యం, గౌరవమైన మాట ఎందుకంటే అది ఒక వాగ్దానం, ఒక ఒట్టు. *"ఆయన తనతోడు అని ప్రమాణం చేసి"*. దేవుడు నిర్ధారించే ఒట్టు, స్వయంగా ఆయన మీదనే ఆధారపడివుంది. ఆయనే ఎలాంటి మార్పులేని దేవుడు కనుక, ఆయనకంటే స్థిరమైనది మరేమీ లేదు. *"యెహోవానైన నేను మార్పులేనివాడను గనుక"* (మలాకీ 3:6) అని ఆయన అన్నాడు. కాబట్టి ప్రతి దేవుని వాక్యం ఆయన మార్పులేని వ్యక్తిత్వంతో

స్థాపించబడుతూ ఉంది. దేవుని గుణలక్షణాలలో ఒక ప్రాముఖ్యమైన విషయం దేవుడు అబద్ధం చెప్పడం అసాధ్యం!

ఆయన *"అబద్ధమాడనేరని దేవుడు"* (తీతుకు 1:2). ఆయన మాట్లాడే ప్రతి మాట సత్యమే. *"నీ వాక్యమే సత్యము"* (యోహాను 17:17) అని యేసు కూడా అన్నాడు. దేవుని మార్పులేని వ్యక్తిత్వం అనే ఈ విషయంపై ఆధారపడే స్థానానికి మనం రావలసి ఉంది. ఆయన అబద్ధమాడనేరడు అని మనకు తెలుసు కనుక ఆయన పలికే ప్రతి మాట ఖచ్చితంగా సత్యమే. *"దేవుడు అబద్ధమాడుటకు ఆయన మానవుడు కాడు, పశ్చాత్తాపపడుటకు ఆయన నరపుత్రుడు కాడు. ఆయన చెప్పి చేయకుండునా? ఆయన మాట యిచ్చి స్థాపింపకుండునా?"* (సంఖ్యాకాండము 23:19). ఒక్కసారి దీన్ని మనం నిశ్చయం చేసుకుంటే, లేఖనాలు చెప్పినట్లు "మనకు బలమైన ధైర్యము" కలుగుతుంది. లేక మరొక అనువాదంలో చెప్పినట్లు, *"శరణా గతులమైన మనకు బలమైన ధైర్యము"* ఉంటాయి (హెబ్రీయులకు 6:18)

పవిత్రమైన మాటలు

కీర్తనలు 12:6

యెహోవా మాటలు పవిత్రమైనవి అవి మట్టిమూసలో ఏడు మారులు కరిగి ఊదిన వెండియంత పవిత్రములు.

మన దేవుడు సత్యవంతుడైన దేవుడు. ఆయన మాటలు సత్యమైనవి, పవిత్రమైనవి. దేవుని వాక్యంలో ఎలాంటి తప్పు లేదు. *"నీ వాక్య సారాంశము సత్యము"* (కీర్తనలు 119:160). *"ఆయన చేసిన శుభవాగ్దానములో ఒక మాటైన తప్పిపోయినది కాదు"* (1 రాజులు 8:56). గొప్ప ధైర్యంతో మనం ఆయన మాటలపై ఆధారపడవచ్చు. ఆయన వాగ్దానాలను నిస్సందేహంగా నమ్మవచ్చు, ఆయన సూచనలను హృదయపూర్వకంగా స్వీకరించాలి. దేవుని వాక్యము ఆకాశమందు నిత్యము నిలకడగా ఉన్నది (కీర్తనలు 119:89). తాను చేసిన నిబంధనను ఆయన ఎన్నడూ మీరడు,

తాను పలికిన మాటను ఎన్నడూ మార్చడు గనుక అవి ఎన్నడూ మారవు (కీర్తనలు 89:34). ఆయన వాక్యం నిత్యము నిలుస్తుంది (1 పేతురు 1:23). ఆయన వాక్యం బలమైన సంరక్షణ ఎందుకంటే దానివంటి పవిత్రమైనది, స్థిరమైనది, నిలిచివుండేది మరేదీ లేదు.

దేవుని వాక్యం దేవుని శక్తిని తెస్తుంది

హెబ్రీయులకు 11:3

ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవనియు, అందును బట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడ లేదనియు విశ్వాసము చేత గ్రహించుకొను చున్నాము.

హెబ్రీయులకు 1:3,4

3-4 ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునై యుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి, దేవదూతలకంటె ఎంత శ్రేష్ఠమైన నామము పొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై, ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను.

హెబ్రీయులకు 4:12

ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది.

ఈ విశ్వమంతటినీ కేవలం తన నోటి మాటచే దేవుడు సృష్టించాడని బైబిల్‌బోధిస్తుంది. "బిగ్‌బ్యాంగ్" ఇంకా ఇతర సిద్ధాంతాలు ప్రతిపాదించినట్లు కాలగమనాన అన్ని వాటికవే తయారయ్యాయి అనేదాన్ని నమ్మడంకన్నా ఇది నమ్మడమే మరింత హేతుబద్ధంగా ఉంటుంది. *"ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవని"* మనం అర్థం చేసుకుంటాం. దేవుడు పలికిన మాటలవల్ల ఈ విశ్వం నిర్మితమైంది, రూపుదిద్దుకొంది. *"దృశ్యమైనది కనబడెడు పదార్థములచేనిర్మింపబడలేదని"*–అంటేకనబడేవి,కనబడనివాటిచేత నిర్మించబడ్డాయి (హెబ్రీయులకు 11:3). ఆధ్యాత్మికమైనదానినుండి ప్రాకృతికమైనది వచ్చింది. ఇది మనం గ్రహించాల్సిన శక్తివంతమైన

సత్యం. అదృశ్యమైన, ఆధ్యాత్మికమైన దేవుని వాక్యంద్వారా మనకు కనబడే ప్రాకృతిక ప్రపంచంగా ఉనికిలోనికి వచ్చింది. సమస్తమును దేవుని నోటి మాటనుండి వచ్చినవే కాక, హెబ్రీయులకు 1:3 ప్రకారం, దేవుని వాక్యం చేతనే సమస్తం నిర్వహించ బడుతున్నాయి. సమస్త విశ్వం దేవుని వాక్యం చేతనే కాపాడబడుచూ, సంరక్షించబడుతూ, ఒక క్రమంలో నిర్వహించబడుతూ ఉంది.

దేవుని వాక్యం దేవుని శక్తితో నింపబడివుంది అని మనం గుర్తిస్తే మనకు ఈ సత్యం అర్థమౌతుంది. భౌతికశాస్త్రం (ఫిజిక్స్) లో వెలుగునుగూర్చి ఉన్న అనేక సిద్ధాంతాలలో వెలుగు (కాంతి) లో ఫోటాన్లు ఉంటాయని వివరణ ఉంది. ఫోటాన్లు అనేవి శక్తిని కలిగివున్నవి. ఈ ఫోటాన్లు సరియైన లక్ష్యాలను ఢీకొట్టినపుడు, వాటి శక్తి కొంచెం విడుదలౌతుంది. అదేవిధంగా దేవుని వాక్యం సర్వశక్తిమంతుడైన దేవుని సర్వశక్తితో నిండినదిగా ఉంది. దేవుని వాక్యం ఈ దైవిక శక్తిని విడుదల చేసి, దేవుని సృష్టి కార్యాలను జరిగింపజేస్తుంది.

తన వాక్‌శక్తిచేత దేవుడు ఈ విశ్వమంతటిని ఉనికిలోనికి తెస్తే, ప్రస్తుతం మన జీవితంలో లేని విషయాలను ఉనికిలోనికి తీసుకురాలేడా? వ్యాధి ఉన్నదగ్గర దేవుడు తన వాక్‌శక్తితో స్వస్థతను ఆరోగ్యాన్ని ఉనికిలోనికి తేగలడు. అవసరత ఉన్నదగ్గర దేవుడు తన వాక్కులోని శక్తితో వనరులను ఉనికిలోనికి తీసుకురాగలడు. దేవుని సృజనాత్మక శక్తి ఆయన మాటలో వసిస్తుంది. కాబట్టి దేవుని వాక్యం ఆయన చేసిన వాగ్దానం ప్రకారం, మన జీవితంలో ప్రస్తుతం ఉనికిలోలేని వాటిని సృష్టించగలదు (ఉనికి లోనికి తీసుకురాగలదు).

దేవుడు తన వాక్యాన్ని ఉపయోగించి ఈ విశ్వాన్ని రూపించాడు, నిర్మించాడు, తీర్చిదిద్దాడు. దేవుడు తన వాక్కుద్వారా మన ప్రస్తుతాన్ని, భవిష్యత్తును రూపించి, నిర్మించి, తీర్చిదిద్దలేడా? మన ప్రస్తుతాన్ని మార్చి, భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి దేవుని వాక్యంలో ఉంది.

ఈ సమస్త విశ్వం దేవుని వాక్యం చేత నడిపించబడి, సంరక్షించబడి, క్రమంగా నిర్వహించబడుతూ ఉంది. మన జీవితాలను కూడ ఆ వాక్యం నడిపించి, సంరక్షించి, క్రమంగా నిర్వహించదా? భూమిమీద మన జీవితాలకు సంబంధించిన విషయాలను సంరక్షించి, నిర్వహించి, తీర్చిదిద్దడానికి తగినంత, అంతకన్నా ఎక్కువ శక్తి దేవుని వాక్యంలో ఉంది.

వాగ్దానాలపై నిలబడడం

రోమీయులకు 4:18

నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను.

వాక్యంలో ఉన్న పవిత్రత, శక్తిని అర్థం చేసుకోవడం దానిమీద ఆధారపడడానికి బలమైన నమ్మకాన్ని ఇస్తుంది. దేవుని వాక్యం సత్యం కాబట్టి మనకు వాక్యంలో వాగ్దానం చేయబడింది పొందగలమని ఆశించవచ్చు. దేవుని వాక్యం శక్తితో నిండివుంది కనుక ఆయన వాక్యం మనలో ఫలిస్తుందని మనం నమ్మవచ్చు. అబ్రాహాములా అది నిరీక్షణకు ఆస్పదం లేనట్లుగా కనిపించినా, దేవుడు మనమేమౌతామని చెబుతున్నాడో అలా కాగలమని విశ్వాసంతో మనమింకా నిరీక్షించవచ్చు. మనం దేవుని వాక్యంలోని శక్తి, పవిత్రతను మనం అర్థం చేసుకున్నాం కాబట్టి మనం ఇలా చేయగలం. ఆయన వాక్యం శాశ్వతమైనదని మనకు తెలుసు.

మనలో కొందరు ఆర్థికంగా కష్ట సమయాలను ఎదుర్కొంటూ ఉండవచ్చు. మన అనుదిన అవసరాలదగ్గరకు వచ్చేటప్పటికి, అసలు పరిస్థితులు ఎప్పటికైనా మారతాయా అని మనం సందేహించవచ్చు. మన భౌతిక అవసరాలన్నీ తీర్చబడతాయని దేవుడు వాగ్దానం చేశాడు. ఆయన *"కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును."* (ఫిలిప్పీయులకు 4:19) అని వాగ్దానం చేశాడని మనకు తెలుసు. మనం *"మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి"* తుండగా (మత్తయి 6:33), భూమిమీద మన అవసరాలన్నీ తీరతాయని

మనకు తెలుసు. మనకు ఉన్నదానితో మనం దేవుని ఘనపరస్తే, ఆయన మనలను వర్ధిల్లజేస్తాడని మనం ఎరుగుదుము (సామెతలు 3:9,10; మలాకీ 3:9-11). ఈ వాగ్దానాలన్నీ పవిత్రమైనవి, దైవిక శక్తితో నిండివున్నవని ఎరిగినప్పుడు, మనం వాటిని విశ్వాసంతో హత్తుకుంటాం. మన జీవితాల్లో మన పరిస్థితులను మార్చివేసే ఆర్థిక ఆశీర్వాదాలు విడుదలచేసే సృజనాత్మక అద్భుతాలు చేసే శక్తి ఈ మాటల్లో (వాగ్దానాల్లో) తగినంత ఉన్నదని మనకు తెలుసు. మనం ఆయన వాగ్దానాలపై నిలబడడంలో కొనసాగుతాం.

కొందరు తమ భవిష్యత్తుకోసం దేవునివైపు చూస్తుండవచ్చు. పరిస్థితులు అస్పష్టంగా, అనిశ్చితితో, బహుశా నిరాశగాను అంధకారంగాను కనిపించినప్పటికీ, దేవుని వాక్యం మన జీవితాలలోనికి ధైర్యాన్ని, నిశ్చయతను తెస్తుంది. *"దేవుని ప్రేమించు వారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము."* (రోమీయులకు 8:28) అని వాక్యం చెబుతూంది. మనకోసమైన ఆయన ఉద్దేశాలు దేవునికి తెలుసు. ఆ ఉద్దేశాలు గొప్ప అభివృద్ధిని ఇవ్వడానికి, మనం కోరుకుంటున్న భవిష్యత్తును నెరవేర్చడానికైనవని ఆయనకు తెలుసు (యిర్మీయా 29:11). మన మార్గం పట్టపగలగువరకు వేకువ వెలుగు తేజరిల్లునట్లు ఉంటుంది (సామెతలు 4:18). కాబట్టి ప్రతి విషయం స్పష్టం అవుతుందని మనం ఆశిస్తాం. మన అడుగులు దేవునిచే స్థిరపరచబడతాయని మనం ఎరుగుదుము (కీర్తనలు 37:23,24). ఇవి, ఇంకా అనేకమైన లేఖనాలు మనలో బెరకులేని ధైర్యాన్ని, నమ్మకాన్ని నింపుతాయి. మనమాయన వాగ్దానాలపై నిలిచివుండడం కొనసాగిస్తాం.

అదేవిధంగా, మన జీవితంలో వేర్వేరు విభాగాల విషయమై, మనం ప్రభువు వాగ్దానాలను, ఆజ్ఞలను మనం గుర్తిస్తాం. మన జీవితాలలోని అన్ని విభాగాలలో ఆయన వాక్యం పవిత్రమైనది, శక్తితో నిండినది అని మనం గుర్తిస్తాం.

వాక్యంలో ఉన్న అపరిమితమైన శక్తిని అర్థం చేసుకున్నవారమై, ఆ శక్తి మనలో విడుదలయ్యే అవకాశాలను ఎరిగినవారమై మన జీవితాలలో దేవుని వాక్యపు శక్తిని అనుభవించడానికి మనం ఏమి చేయాలి? ఒక విశ్వాసి జీవితంలో దేవుని వాక్య శక్తిని స్వాస్థ్యంగా విడుదల చేసేది ఏమిటి? తరువాతి అధ్యాయాలలో ఈ విషయాలను మనం పరిగణలోనికి తీసుకుందాం.

3
దేవుని వాక్యం: ఆశ్చర్యకార్యాల విత్తనం

ప్రభువైన యేసు తరచూ ఉపమానాలను వాడి బోధించాడు. దేవుని రాజ్యానికి సంబంధించిన సత్యాన్ని అర్థం చేసుకోవడానికి మనలోకంలోని ఉదాహరణలు లేక కథలను ఉపమానాలు అంటారు. దేవుని రాజ్యం ఎలా పనిచేస్తుంది అని ఉపమానాలు మనకు బోధిస్తాయి.

మనలో అనేకులకు సుపరిచితమైన వాటిలో ఒక ఉపమానం— మూడు సువార్తలలో ఉన్న విత్తువాని ఉపమానం (మత్తయి 13:1-9,18-23; మార్కు 4:1-10,13-20; లూకా 8:4-15). ఈ ఉపమానాన్ని మార్కు సువార్తలోనుండి చదివి, మూడు సువార్తలలోనుండి అంశాలను కూర్చుదాం.

విత్తువాని ఉపమానం

మార్కు 4:1-10,13-20

1 ఆయన సముద్రతీరమున మరల బోధింప నారం భింపగా, బహు జనులాయనయొద్దకు కూడివచ్చి యున్నం దున ఆయన సముద్రములో ఒక దోనెయెక్కి కూర్చుం డెను. జనులందరు సముద్రతీరమున నేలమీద నుండిరి.

2 ఆయన ఉపమానరీతిగా చాల సంగతులు వారికి బోధిం చుచు తన బోధలో వారితో ఇట్లనెను

3 వినుడి; ఇదిగో విత్తువాడు విత్తుటకు బయలువెళ్లెను.

4 వాడు విత్తు చుండగా కొన్ని విత్తనములు త్రోవప్రక్కను పడెను. పక్షులువచ్చి వాటిని మింగివేసెను.

5 కొన్ని చాల మన్ను లేని రాతినేలను పడెను; అక్కడ మన్ను లోతుగా ఉండ నందున అవి వెంటనే మొలిచెను గాని

6 సూర్యుడు ఉద యింపగానే అవి మాడి, వేరులేనందున ఎండిపోయెను.

7 కొన్ని ముండ్లపొదలలో పడెను; ముండ్లపొదలు ఎదిగి వాటిని అణచివేసెను గనుక అవి ఫలింపలేదు.

8 కొన్ని మంచినేలను పడెను; అవి మొలిచి పెరిగి పైరై ముప్పదం తలుగాను

అరువదంతలుగాను నూరంతలుగాను ఫలించెను.
9 వినుటకు చెవులుగలవాడు వినునుగాక అని చెప్పెను.
10 ఆయన ఒంటరిగా ఉన్నప్పుడు పండ్రెండుమంది శిష్యు లతో కూడ ఆయనచుట్టు ఉండినవారు ఆ ఉపమానమును గూర్చి ఆయన నడిగిరి.
13 మరియు ఈ ఉపమానము మీకు తెలియలేదా? ఆలాగైతే ఉపమానములన్నియు మీకేలాగు తెలియుననెను.
14 విత్తువాడు వాక్యము విత్తు చున్నాడు.
15 త్రోవప్రక్క నుండువారెవరనగా, వాక్యము వారిలో విత్తబడును గాని వారు వినిన వెంటనే సాతాను వచ్చి వారిలో విత్తబడిన వాక్య మెత్తికొనిపోవును.
16 అటువలె రాతినేలను విత్తబడినవారెవరనగా, వాక్యము విని సంతోషముగా అంగీకరించువారు;
17 అయితే వారిలో వేరు లేనందున, కొంతకాలము వారు నిలుతురు గాని వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను కలుగ గానే వారు అభ్యంతరపడుదురు.
18 ఇతరులు ముండ్లపొదలలో విత్తబడినవారు;
19 వీరు వాక్యము విందురు గాని ఐహిక విచారములును, ధనమోసమును మరి ఇతరమైన అపేక్ష లును లోపల చొచ్చి, వాక్యమును అణచివేయుటవలన అది నిష్ఫలమగును.
20 మంచి నేలను విత్తబడినవారెవరనగా, వాక్యము విని, దానిని అంగీకరించి ముప్పదంతలు గాను అరువదంతలుగాను నూరంతలుగాను ఫలించువారని చెప్పెను.

విత్తువాని ఉపమానం సాధారణమైనది, సులువుగా అర్థం చేసుకోగలిగేది. మరిముఖ్యంగా దాన్ని చదవడం ద్వారాగాని లేదా అనుభవించడం ద్వారాగాని విత్తనాలు విత్తడం, మొక్కలను లేదా పంటలను పెంచడం తెలిసినవారికి మరింత సులువుగా అర్థమౌతుంది. దేవుని వాక్యం మన జీవితాలలో ఎలా పనిచేస్తుందో అనే శక్తివంతమైన, లోతైన సత్యాలను తెలియజేయడానికి ఈ సాధారణమైన ఉపమానాన్ని ప్రభువు వాడాడు. దేవుని వాక్యం సజీవమైనది, చురుకైనది, దైవ శక్తితో నిండినది అని మనకు తెలుసు (హెబ్రీయులకు 4:12). దేవుని వాక్యంలోని జీవం, శక్తి మన జీవితాలలోనికి ఎలా విడుదల కాగలదో ఈ ఉపమానం మనకు బయల్పరుస్తుంది. దేవుని వాక్యం ఫలించకుండా అడ్డుకునేవాటిని కూడా అది బయల్పరుస్తుంది.

మిగిలిన అన్ని ఉపమానాలను అర్థం చేసుకోవడానికి ఈ

ఉపమానం కీలకమైనది. *"ఈ ఉపమానము మీకు తెలియలేదా? అలాగైతే ఉపమానములన్నియు మీకేలాగు తెలియుననెను."* (మార్కు 4:13). ఇది రెండు ప్రాముఖ్యమైన విషయాలను చెబుతుంది:

- మొదటిది, ఈ ఉపమానం నుండి మనం ఆధ్యాత్మిక సత్యాలను, దృక్కోణాలను గ్రహించడం ఎలాగో నేర్చుకుంటే, మిగిలిన ఉపమానాలన్నిటినుండి అలా చేయగలుగుతాం అని.

- రెండవది, ఈ ఉపమానములో బయల్పరచిన సత్యాలు, యేసు చెప్పిన మిగిలిన ఉపమానాలన్నిటిలోని సత్యాలను బయల్పరచడానికి, వాటి ప్రకారం నడుచుకోవడానికి తాళపుచెవులవలె మనకు ఉపయోగపడతాయి అని.

విత్తువాని ఉపమానములో మనకు ఇచ్చిన ముఖ్యమైన ఆలోచనలను చూద్దాం. ఈ సారాంశాన్ని సిద్ధపరచడానికి, మూడు సువార్తలలోను ఉన్న ఈ ఉపమానాన్ని సమాంతరంగా ఉంచి చూద్దాం.

1) దేవుని వాక్యం విత్తనం వంటిది (మార్కు 4:14)

2) దేవుని వాక్యం విత్తబడాల్సిన నేల మన హృదయం (మార్కు 4:15)

3) విత్తనం ఫలించాలంటే, దాన్ని సంరక్షించి, పోషించాలి.

4) సాతాను వాక్యాన్ని ఎత్తుకొనిపోకుండా ఉండాలంటే, మనం వాక్యాన్ని అర్థం చేసుకోవాలి (దానిలోని ఆధ్యాత్మిక సత్యాన్ని అర్థం చేసుకోవాలి) (మత్తయి 13:19)

5) లోకం లేక అపవాదినుండి మనకు ఎంత కష్టం, హింస ఎదురైనా—మనం దేవుని వాక్యాన్ని గట్టిగా హత్తుకొని, అది మన హృదయాలలో లోతుగా వేరుపారునట్లుగా అనుమతిస్తే అది ఫలిస్తుంది (మార్కు 4:16,17)

6) వాక్యాన్ని అణచివేసే ఐహిక విచారాలు, ధనమోసాలు, ఇతరమైన ఆపేక్షలు మన హృదయాలలో లేకుండా దాన్ని కాచుకోవాలి. (మార్కు 4:19)

7) వాక్యాన్ని మన హృదయాల్లో గ్రహించి (మత్తయి 13:23),

స్వీకరించి (మార్కు 4:20), నిలిచి వుండనిచ్చినపుడు (లూకా 8:15), మన జీవితాలలో మనం ఫలించగలుగుతాం.

దేవుని వాక్యాన్ని ధ్యానించడం ద్వారా దేవుని వాక్య విత్తనాన్ని మన హృదయాలలో విత్తడంలో ఉన్న ప్రక్రియపై ప్రత్యేకమైన శ్రద్ధపెడుతూ, ఈ ముఖ్యమైన విషయాలను మనం వివరంగా చూద్దాం.

4
దేవుని వాక్యమే విత్తనం

లూకా 8:11
ఈ ఉపమాన భావమేమనగా, విత్తనము దేవుని వాక్యము.

1 పేతురు 1:23
...మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయ బీజమునుండి పుట్టింపబడినవారు గనుక...

ఈ ఉపమానంలో మనం చూసే మొదటి సత్యం, దేవుని వాక్యం విత్తనంవంటిది అని. మీ చేతిలో ఒక విత్తనాన్ని పట్టుకుంటే, అది జీవం లేనిదిగా, చాల అల్పమైనదిగా కనిపిస్తుంది. ఒక చిన్న విత్తనాన్ని నేలలోనికి విత్తినపుడు, అది మొలకెత్తి, వేరుపారి, చివరికి మొక్కగా లేక గొప్ప వృక్షంగా ఎదుగుతుందని మనం ఊహించలేము. ఒక పూర్తిస్థాయిలో ఒక కొత్త మొక్క లేక చెట్టుగా ఉదిగే శక్తి ఆ విత్తనంలోనే ఉంది. ఒకవిధంగా చెప్పాలంటే, అంతకు ముందెన్నడూ లేని ఒక రూపాన్ని ఇవ్వగల సృజనాత్మక శక్తి ఆ విత్తనానికి ఉంది. ఇంకా చూస్తే, ఆ విత్తనం విత్తనంగానే ఉండిపోతే, అంటే విత్తనాల సంచిలో లేక కొట్టాం లేదా గిడ్డంగిలోనే ఉండిపోతే, అది దాన్ని సామర్థ్యాన్ని విడుదల చేయలేదు. దాన్ని విత్తి, సరిగ్గా పోషిస్తేనే ఆ విత్తనంలో నివసిస్తున్న శక్తి విడుదలౌతుంది.

మనతో దేవుడు పలికిన ప్రతి మాట ఒక విత్తనం. బైబిల్‌విత్తనాల సంచి లేక కొట్టాం (విత్తనాలున్న గది). దేవుని ప్రతి మాట లేక వాగ్దానం ఒక అద్భుతమైన విత్తనం అని మనం సూచించవచ్చు. దేవుడు మనకిచ్చిన ఈ విత్తనాలలో సృజనాత్మక శక్తి ఉంది. ఈ దేవుని వాక్యాలు / మాటలు మన హృదయాలలో విత్తబడి, పోషించబడినపుడు, వాటిలో ఉన్న అసాధారణమైన శక్తిని అవి మన జీవితాలలోనికి విడుదల చేస్తాయి.

1 పేతురు 1:23లో దేవుని వాక్యాన్ని *"అక్షయ బీజం"* అని పేర్కొన్నాడు. దాని గ్రీకు పదం *"స్పో రా"*. దేవుని వాక్యం అద్భుతమైన 'స్పో రా' – అద్భుతమైన విత్తనం. దీనిలో అంతర్లీనంగా దాగివున్న సూత్రం – దేవుని వాక్యంలో ఫలింపజేసే సామర్థ్యం ఉంది అని. దీనిలో జీవమిచ్చే, సృజించే, అద్భుతకార్యం చేసే శక్తి ఉంది. దేవుడు పలికిన ప్రతి మాట సృష్టించగలిగే శక్తి కలిగిన అద్భుతమైన విత్తనం.

మనం దేవుని వాక్యంచేత తిరిగి జన్మించాం అని 1 పేతురు 1:23 చెబుతుంది. మనం *"సత్యవాక్యం"* చేత తిరిగి జన్మించామని యాకోబు 1:18లో ఇదేవిషయాన్ని పునరుద్ఘాటిస్తాడు. దేవుని వాక్యమనే విత్తనం (సువార్త) మన హృదయాలలోనికి విత్తబడినపుడు, దాన్ని మనం నమ్మినపుడు, ఆ వాక్యం దానిలోని జీవమిచ్చే శక్తిని మనలోనికి విడుదల చేస్తుంది. ఒక్క క్షణంలో, మనం తిరిగి జన్మించాం. మనం నూతనసృష్టిగా మారాం. *"కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను"* (2 కొరింథీయులకు 5:17). మన ఆత్మలలో ఒక సృజనాత్మక దైవ కార్యం జరిగింది (ఎఫెసీయులకు 2:10). మనలో జరిగిన (రక్షించబడుతున్న అనేకమంది హృదయాలలో జరుగుతూ ఉన్న) ఈ సృజనాత్మక క్రియ మనం అనుభవించిన అద్భుతాలన్నిటిలో గొప్పది. ఇది నూతన జన్మ అనే అద్భుతం – క్రీస్తులో నూతన సృష్టిగా మారడం. ఈ సృజనాత్మక అద్భుతం అక్షయమైన విత్తనపు శక్తి – అంటే దేవుని వాక్యం – ద్వారా జరిగింది.

క్రీస్తులో నూతన సృష్టిగా మనం మారడానికి ఎంతగొప్ప కార్యం జరుగుతున్నదో ఒక్కసారి ఆలోచించండి. మన జీవితాలపై ఉన్న సాతాను శక్తి వీగిపోతుంది. మనం సాతాను అధికారంలోనుండి దేవుని సొంత కుమారుని రాజ్యంలోనికి మారిపోతున్నాం (కొలొస్సయులకు 1:13). మనం దేవుని కుటుంబంలోనికి దత్తత తీసుకోబడుతున్నాం. మన దేవునిద్వారా పుట్టి, దైవిక స్వభావంలో పాలివారమౌతున్నాం. మనం క్రీస్తులోనికి తీసుకురాబడి, క్రీస్తులో ఉన్న అద్భుతమైన ఆశీర్వాదాలన్నిటినీ సొంతం చేసుకుంటున్నాం. దేవుని వాక్యం

అనే విత్తనం మన జీవితాలలో తన అద్భుత శక్తిని విడుదల చేసిన క్షణంలోనే ఇవన్నీ మన సొంతమయ్యాయి.

మనలో పనిచేసే శక్తి లేక సామర్థ్యాన్ని దేవుని వాక్యం ఏమాత్రమైనా కోల్పోయిందా? అద్భుత విత్తనాలైన దేవుని వాక్యం మన జీవితాలలో అద్భుతాలేమీ చేయలేని విధంగా ఉందా? ఎంతమాత్రం కాదు! ఎందుకంటే దేవుని వాక్యం అక్షయబీజం. దేవుని వాక్యం నిరంతర జీవం గలది, నిరంతరం నిలిచివుండేది, నిరంతరం కొనసాగుతుంది. మనతో దేవుడు చెప్పిన ప్రతి మాట, మన జీవితాలలో ఫలింపజేసే సామర్థ్యం గలది.

ఫలించడానికే దేవుని వాక్యం రూపించబడింది

యెషయా 55:10,11

10 వర్షమును హిమమును ఆకాశము నుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తనమును భుజించువానికి ఆహారమును కలుగుటకై అది చిగిర్చి వర్ధిల్లునట్లు చేయునో ఆలాగే నా నోట నుండి వచ్చు వచనమును ఉండును.

11 నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైన దాని నెరవేర్చును. నేను పంపిన కార్యమును సఫలము చేయును.

తన నోటినుండి వెలువడిన మాట నిష్ఫలముగా తనయొద్దకు తిరిగి రాదని దేవుడు చెప్పాడు. అంతేకాదు, అది ఆయనకు ఇష్టమైన, ఆయన ఉద్దేశించిన పనిని చేస్తుంది.

యెషయా 55:10,11 నుండి మనం నాలుగు సామాన్యమైన విషయాలను గమనించవచ్చు.

1) ఫలించడానికే (లేక సాధించడానికే) దేవుని వాక్యం రూపొందింది.

2) దేవునికి సంతోషాన్ని కలిగించేది, ఆయన ఉద్దేశించినది అది నెరవేర్చుతుంది.

3) తన ఉద్దేశాన్ని, చిత్తాన్ని నెరవేర్చాలని దేవుడు కోరుకున్నపుడు, ఆయన తన మాటను పలుకుతాడు.

4) దేవుని వాక్యం / మాట ఆయన ఉద్దేశాన్ని, చిత్తాన్ని బయల్పరుస్తుంది.

దేవుడు మాట్లాడే మాటలు (ఆయన ఇంతకుముందు మాట్లాడిన మాటలు) నిష్ఫలమైనవి కావు. అవి దేవుని సర్వశక్తితో నిండినవి. అవి ఫలించడానికే రూపించబడ్డాయి. విత్తనం వలెనే, దేవుడు పలికిన ప్రతిమాట, దాన్ని నెరవేర్చే అసాధారణమైన సామర్థంతో నిండి వస్తాయి.

తనకు అనుకూలమైనదానిని, భూమిమీద అవి చేయాలని ఉద్దేశించినవాటిని నెరవేర్చడానికి తన మాటను దేవుడు రూపించాడు. దేవుడు తన ప్రజలను ఆశీర్వదించడానికి ఉద్దేశించినందున (కీర్తనలు 3:8), ఆయన మాట కేవలం దాన్నే నెరవేర్చుతుంది. దేవుడు ప్రజలను స్వస్థపరచడానికి ఉద్దేశించాడు (నిర్గమకాండము 15:26; నిర్గమకాండము 23:25). కాబట్టి ఆయన వాక్కు రోగులను స్వస్థపరస్తుంది (కీర్తనలు 107:20). దేవుడు తన ప్రజలు జ్ఞానాన్ని, తెలివిని, తమ జీవితాలకు దిశానిర్దేశాన్ని పొందాలని ఉద్దేశించాడు (యెషయా 48:17; కీర్తనలు 32:8) కాబట్టి ఆయన వాక్కు ఆయన ఈ ఉద్దేశాలను నెరవేర్చుతుంది. ఆయన ఉద్దేశించి, ప్రణాళికచేసి, తలంచి, ఆశించి ప్రతిదాన్ని ఆయన మాట నెరవేర్చుతుంది.

దేవుడైన యెహోవా పరలోకమందున్నాడు. ఆయన తన ఇష్టాలను, తన ఉద్దేశాలను భూమిమీద నెరవేర్చాలని కోరినపుడు, ఆయన తన మాటను విడుదల చేశాడు. ఈ పలకబడిన మాట ఒక అద్భుతమైన విత్తనం. అది దేవుని ఉద్దేశాన్ని నెరవేర్చుతుంది. మనం భూమిమీద ఉన్న ఆయన ప్రజలం. తన అక్షయమైన వాక్కుద్వారా, తన ఆత్మకార్యంద్వారా, మన జీవితాలలో దేవుడు తనకు అనుకూలమైన, తాను ఉద్దేశించినవి నెరవేర్చుతాడు.

నమ్మిన మీయందు ఆయన వాక్యం ప్రభావవంతంగా పనిచేస్తుంది

1 థెస్సలొనీకయులకు 2:13

ఆ హేతువు చేతను, మీరు దేవుని గూర్చిన వర్తమాన వాక్యము మావలన అంగీకరించినప్పుడు, మనుష్యుల వాక్యమని యెంచక అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి గనుక మేమును మానక దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించు చున్నాము. ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి

కలుగజేయు చున్నది.

మానవుల జీవితాలలోనికి తన శక్తిని మోసుకుపోయేదిగా దేవుడు తన మాటను రూపొందించాడు. దేవుని వాక్యం దానిని నమ్మేవారి జీవితాలలో దైవిక శక్తిని విడుదల చేసి ప్రభావవంతంగా కార్యసిద్ధి కలుగజేస్తుందని అపొస్తలుడైన పౌలు థెస్సలోనీకయులకు రాస్తూ వివరించాడు. *"కార్యసిద్ధి"* కలుగజేయడం అనే మాట గ్రీకులో 'ఎనెర్గియో'—అంటే దైవిక శక్తి లేక మహాశక్తితో పనిచేసే అసాధారణమైన శక్తి లోపలినుండి విడుదల చేయబడడాన్ని సూచిస్తుంది. ఆంప్లిఫైడ్‌బైబిల్లో "విశ్వాసులైన వారిలో అసాధారణమైన, అంతర్లీనంగా ఉన్న శక్తిని బయల్పరస్తుంది" అని వివరిస్తుంది. దేవుని వాక్యాన్ని మనం స్వీకరించి, విశ్వసించినపుడు, అది అసాధారణమైన దేవుని శక్తిని మన జీవితాలలో విడుదల చేస్తుంది.

లేఖనాలలో ఉన్న ప్రతి దేవుని మాట, ప్రతి విశ్వాసి జీవితంలోను దేవుని కార్యాలను ఫలింపజేసే సామర్థ్యం గలది. ప్రతి విత్తనం దానిదాని జాతి ప్రకారం ఫలిస్తుంది (ఆదికాండము 1:11,12) కనుక, దేవునినుండి వచ్చే ప్రతి మాట అది ఏ ఫలం ఇవ్వడానికి రూపించబడిరదో దాన్ని ఫలింపజేస్తుంది. స్వస్థతను గూర్చిన దేవుని మాట స్వస్థతను ఇస్తుంది. ఆశీర్వాదం, అభివృద్ధినిగూర్చిన దేవుని వాక్కు ఆశీర్వాదాన్ని, అభివృద్ధిని ఇస్తుంది. జీవితంలోని ప్రతి విభాగానికి చెందిన దేవుని వాక్కు మన జీవితాలలోని ఆయా విభాగాల్లో ఫలితాన్ని ఇస్తుంది.

వాక్య విత్తనాన్నిగూర్చిన ఈ సత్యాన్ని చెప్పడంలో, దేవుని వాక్యం అంతటినీ (కొన్ని లేఖనభాగాలను మాత్రమే కాకుండా) విని, దానికి విధేయత చూపడం అనే సూత్రం కూడా ఉందని మీకు జ్ఞాపకం చేయాలి. జీవం, ఆరోగ్యం, ఆశీర్వాదం, పూర్తి ఆరోగ్యం అనేవి దేవుని ఆలోచన అంతటినీ విని, విధేయులైనవారికి వాగ్దానంగా ఇవ్వబడ్డాయి (సామెతలు 3:1,2,7,8; సామెతలు 4:20-22).

5
విత్తనం హృదయంలో నాటబడాలి

హృదయపు నేల

మార్కు 4:14,15

[14] విత్తువాడు వాక్యము విత్తుచున్నాడు.

[15] త్రోవ ప్రక్కనుండు వారెవరనగా, వాక్యము వారిలో విత్తబడును గాని వారు వినిన వెంటనే సాతాను వచ్చి వారిలో విత్తబడిన వాక్యమెత్తికొని పోవును.

విత్తువాని ఉపమానం ఉన్న మూడు సువార్తలలో, వాక్యమనే విత్తనం హృదయంలో విత్తబడిరదని అన్నీ స్పష్టంగా చెబుతున్నాయి (మత్తయి 13:19; మార్కు 4:15; లూకా 8:12). దేవుని వాక్యం అనే విత్తనం విత్తబడే నేల హృదయం.

వైన్స్‌కంప్లీట్‌ఎక్స్పాజిటరీ డిక్షనరీ ఆఫ్‌ఓల్డ్‌టెస్టమెంట్‌వర్డ్స్‌అనే పుస్తకం ప్రకారం, "హృదయం" అనేది నైతిక స్వభావం, ఆధ్యాత్మిక జీవితాన్ని సూచించేదిగా, దు:ఖం, కోరికలు, మమకారాలు, తలంపులు, ఆలోచనలు, అవగాహన, తార్కిక శక్తులు, ఊహ, ఉద్దేశాలు, లక్ష్యాలు, చిత్తం, విశ్వాసం ఉండే చోటుగా చెబుతుంది. ఒక వ్యక్తిలోని నైతికతకు సూచనగా పాత నిబంధనలో వాడిన హృదయం అనే దానిలో, భావోద్వేగాలు, తర్కం, చిత్తం ఉన్నాయి. కొత్త నిబంధనలో ఆత్మ ('న్యూమా') ప్రాణం ('సూకే') అనేవాటిని విభజిస్తూ, "హృదయం" అనే పదాన్ని తరచూ ప్రాణాత్మలను కలిపే భావంతో వాడారు (హెబ్రీయులకు 4:12). హృదయం అంతరంగ పురుషుని, అంతరంగ స్వభావాన్ని లేక నిజమైన మనుషుని సూచిస్తుంది (1 పేతురు 3:4). కాబట్టి, హృదయంలో వాక్యం విత్తబడడం అంటే వాక్యాన్ని అంతరంగ పురుషుడు, ఒకనిలోని ఆత్మ, ప్రాణం, ఒక వ్యక్తిలోని ఆంతర్యంలో స్వీకరించబడాలి. వాక్యం మన విశ్వాసస్థాయిలో, నమ్మిక, కోరికలు,

మమకారాలు, ఊహలు, ఆలోచనలు, అవగాహన, తర్కం, ఉద్దేశాలు, చిత్తంలో స్వీకరించబడాలి.

నాటబడిన వాక్యం

యాకోబు 1:21

అందుచేత సమస్త కల్మషమును, విజృంభించుచున్న దుష్టత్వమును మాని, లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి.

"నాటబడి" అనే పదంలో విత్తనం తనకు తానే వేరుపారి, అంతర్లీనంగా ఎదిగి, అంతర్లీనంగా జన్మించి, నేలలో వేరుపారడాన్ని గూర్చిన ఆలోచన ఉంది. నేలలోని విత్తనం వలె వాక్యం హృదయంలో పనిచేస్తుంది. అది హృదయపు నేలలోనికి వెళ్ళి, వేరుపారి, తరువాత ప్రాణాన్ని ప్రభావితం చేసేలా మొలకెత్తుతుంది. మరొకసారి ఈ విషయం వాక్యం అంతరంగ పురుషుని లోనికి స్వీకరించబడి, నాటబడి, లోతుగా వేరుపారాలి అనే సత్యాన్ని నొక్కి చెబుతూ ఉంది.

మీ హృదయంలో

సామెతలు 4:20-23

20 నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము. నా వాక్యములకు నీ చెవి యొగ్గుము.

21 నీ కన్నుల యెదుటనుండి వాటిని తొలగిపోనియ్యకుము. నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము.

22 దొరికిన వారికి అవి జీవమును వారి సర్వశరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును.

23 నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును. కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము.

దేవుని వాక్యాన్ని మన హృదయాలలోనికి స్వీకరించడం అనే సత్యం కేవలం కొత్త నిబంధన ప్రత్యక్షత కాదు. తన వాక్యాన్ని వారి హృదయాల్లో ఉంచుకోమని దేవుడు తన ప్రజలకు పాత నిబంధనలో సూచించిన సందర్భాలను మనం చూస్తాం. *"నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను"* (ద్వితీయోపదేశకాండము 6:6; ద్వితీయోపదేశకాండము 11:18

కూడా చూడండి). *"నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను"* అని కీర్తనాకారుడు కూడా చెప్పాడు (కీర్తనలు 119:11).

దేవుని వాక్యానికి మన హృదయాలలో దానికి తగిన స్థానమివ్వడానికి ఒక శక్తివంతమైన పిలుపును మనం సామెతలు 4:20-23లో చూస్తాం.

నా మాటలను ఆలకించుము – మన దృష్టిని త్రిప్పివేసే ప్రతి అలజడికంటే పైగా, దేవుని వాక్యాన్ని శ్రద్ధతో జాగ్రత్తగా వినడానికి మనం కావాలని ఎంచుకోవాలి. ప్రతి పరిస్థితిలో, దేవుని వాక్యం చెప్పే దానిని బట్టి ఏ పనినైనా ఆరంభించడానికి మనం ఎంచుకుంటాం. దేవుని వాక్యానికి మనం అన్నిటికంటే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తాం. ఆయన మాటలను ఆలకించడం అంటే అది.

నా వాక్యములకు నీ చెవియొగ్గుము – అనేకమైన ఇతర స్వరాలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నపుడు, మనం దేవునివైపుకు వంగి, ఆయన ఏమి చెబుతాడో వినాలి. దేవుని వాక్యానికి మనం శ్రుతి చేయబడి, దృష్టిని మళ్ళించే స్వరాలకు చెవిని మూసివేయాలి.

నీ కన్నుల యెదుటనుండి వాటిని *తొలగిపోనియ్యకుము* – మన దృష్టిని దేవుని వాక్యంపైనే నిలిపి ఉంచాలి. దేవుని వాక్యాన్ని గూర్చిన చిత్రాలను మన మనోఫలకంమీద చిత్రించుకోవాలి. మనం వాక్యాన్ని 'చూడాలి'. దేవుని వాక్యం మన ఊహలను నింపేటట్లు అనుమతించాలి.

నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము – దేవుని వాక్యాన్ని మన హృదయాలలో సమృద్ధిగా దాచుకొని, మన అంతరంగ పురుషుని నింపివేసేలా, మన ఆలోచనలు, ఉద్దేశాలు, ఆపేక్షలు, తర్కాలనన్నిటినీ ఆక్రమించుకొనేలా చేయడం మన లక్ష్యం. దాని ఫలితం వాక్యంద్వారా మనకు అందే జీవం, ఆరోగ్యం.

హృదయమే జీవధారలకు నిలయం, మన జీవితాలలో జరిగే దానికి ఊట వంటిది కనుక మన హృదయాలను ఆయన వాక్యంతో నింపడం అనేది చాలా ప్రాముఖ్యం. వాక్యం మన హృదయాలలో నిండిపోతే, అప్పుడు అది తన జీవాన్ని, శక్తిని మన జీవితాలలోనికి విడుదల చేస్తుంది. అలా దేవుని వాక్య శక్తిద్వారా మన జీవితాలు ప్రభావితమై, రూపుదిద్దుకొని, తీర్చిదిద్దబడతాయి.

వాక్యం నీకు సమీపంగా ఉంది

ద్వితీయోపదేశకాండము 30:11-14

11 నేడు నేను నీ కాజ్ఞాపించు ఈ ధర్మమును గ్రహించుట నీకు కఠినమైనది కాదు, దూరమైనది కాదు.

12 మనము దానిని విని గైకొనునట్లు, ఎవడు ఆకాశమునకు ఎక్కిపోయి మనయొద్దకు దాని తెచ్చును? అని నీవనుకొనుటకు అది ఆకాశమందు ఉండునది కాదు,

13 మనము దాని విని గైకొనునట్లు, ఎవడు సముద్రము దాటి మన యొద్దకు దాని తెచ్చును అని నీవనుకొననేల? అది సముద్రపు అద్దరి మించునది కాదు.

14 నీవు దాని ననుసరించుటకు ఆ మాట నీకు బహు సమీపముగా నున్నది, నీ హృదయమున నీ నోట నున్నది.

ఆయన వాక్యాన్ని మన హృదయాలలో పొగుచేసుకోవడానికి ప్రయత్నిస్తే, ఆ వాక్యం ఎల్లప్పుడూ మనకు "బహు సమీపంగా" ఉంది. హృదయం అనేది దేవుని వాక్యాన్ని దాచుకుని ఉంచే పెద్ద స్థలం. ఏది హృదయాన్ని నింపుతుందో అదే నోటినుండి బయటకు వస్తుంది. వాక్యం మన హృదయాన్ని, నోటిని నింపితే, మనం నిరాశ, కృంగుబాటులనుగూర్చి మాట్లాడము. దేవుడు, ఆయన వాక్యం చాలా దూరంగా, ఆకాశంలో లేక సముద్రాల అవతల ఉన్నట్లుగా నిరాశతో మనం మాట్లాడము. వాక్యం మన హృదయాలను, నోటిని నింపితే, మనం దాని ప్రకారం జీవిస్తాం, దాన్ని చేస్తాం. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, అపొస్తలుడైన పౌలు ద్వితీయోపదేశకాండము 30:11-14లోని ఈ వాక్యభాగాన్ని కొత్త నిబంధన విశ్వాసులమైన మనతో చెబుతూ రోమీయులకు 10:6-8లో పేర్కొంటాడు. కాబట్టి దేవుని వాక్యాన్ని మన హృదయాలలో, నోళ్ళలో ఉంచుకోవడం అనే

సత్యంలో అంతర్లీనంగా ఉన్నది – కొత్త నిబంధన విశ్వాసులమైన మనం కూడా దాన్ని పాటించాలి అనేదే.

ధ్యానించడం ద్వారా

అప్పుడు, దేవుని వాక్యం అనే విత్తనాలను సమృద్ధిగా మన హృదయాలలో ఎలా దాచుకోవాలి అనేదే పెద్ద ప్రశ్న. విత్తువాని ఉపమానంలో, విత్తువాడు విత్తనాలను విత్తడం అనేది వాక్యాన్ని వినడానికి సమాంతరంగా ఉంది. విత్తనాలు విత్తబడడంతోపాటు అది నేలలోపడి, మొలకెత్తాలి అనే విషయం మనకు తెలుసు. అలాగే, వాక్యం మన హృదయాలలో నాటబడాలి అని మనం చూస్తాం. ఇది మనం ఎలా జరిగించాలి?

విత్తువాని ఉపమానంలో చెప్పకపోయినప్పటికీ, లేఖనాల ఉపదేశంలో మనం నిలిచివుంటే, దేవుని వాక్యాన్ని ధ్యానించడం ఆచరించడంద్వారా ఇది సాధ్యం అని మనం కనుగొంటాం.

దేవుని వాక్యాన్ని ధ్యానించడం అనేది మన హృదయాలలో దేవుని వాక్యాన్ని సమృద్ధిగా దాచుకొనే ప్రక్రియ. మనం వాక్యాన్ని విని, దాన్ని స్వీకరిస్తే, వాక్యం మనలో నాటబడి, పోషణ పొంది, మన జీవితాలలో ఫలాలను ఇస్తుంది.

మనలను మనం క్రమశిక్షణలో ఉంచుకుని దేవుని వాక్యాన్ని ధ్యానించి, వాక్యాన్ని మన హృదయంలో దాచుకుంటే, అప్పుడు మనం ఎక్కడున్నా, ఏ సమయంలోనైనా ఆయన వాక్యం మనకు అందుబాటులో ఉంటుంది. మన నోటి మాటలతో, మన హృదయాలలో దాచుకున్న దేవుని వాక్య నిధిని మనం బయటికి తీసుకురావచ్చు. మనం అక్కడ ఏమి దాచామో దాన్నే మాట్లాడతాము. మన నోటిని, మన హృదయాలను దేవుని వాక్యం ఆక్రమించి వుంటే, అది మనకు బహు సమీపంగా ఉంటుంది. అప్పుడు ఒక గొలుసుకట్టులా, అది దేవుని వాక్యంపై ఎక్కడైనా, ఏ సమయంలోనైనా మన ధ్యానించేటట్లు చేస్తుంది. సాధారణంగా, ఎలాంటి అలజడిలేని, నిశ్శబ్ద ప్రదేశాన్ని

మనం కోరుకుని, కూర్చుని, బైబిల్‌తెరచి మనముందుంచుకుని ధ్యానించాలని కోరుకుంటాం. అయితే, మనం ఆయన వాక్యాన్ని మన హృదయాలలో నింపుకుంటే, అప్పుడు మనం ఎక్కడ బడితే అక్కడ, దారిలో నడుస్తూ ఉన్నపుడు లేదా కారు నడుపుతున్నపుడు సహితం ఆయన వాక్యాన్ని ధ్యానించగలం.

తరువాతి అధ్యాయంలో మనం దేవుని వాక్యాన్ని ధ్యానించే బైబిల్‌ప్రక్రియలో లోతుగా వెళదాం.

6
దేవుని వాక్యాన్ని ధ్యానించడం

దేవుని వాక్యం మన విశ్వాసానికి ఆధారం, పునాది అని ముందున్న అధ్యాయాలలో మనం నొక్కి చెప్పాం. దేవుని వాక్యంలోని పవిత్రత, శక్తిని పరిశీలించాం. దేవుని వాక్యం దేవుని శక్తితో నిండివుందనే సత్యాన్ని చెప్పి, ఈ శక్తి మన జీవితాల్లోనికి విడుదల కాగలదని గమనించాం. దేవుని వాక్యం విత్తనం వంటిదనే సత్యాన్ని కూడా మనం అర్థం చేసుకున్నాం. దాన్ని మన హృదయాల్లో విత్తి, పోషించినపుడు, మన జీవితాల్లోనికి రూపాంతర శక్తిని అది విడుదల చేయగలదని మనం గ్రహించాం. ఇప్పుడు మనం దేవుని వాక్యాన్ని ధ్యానించే క్రమశిక్షణనుగూర్చి అన్వేషిస్తూ మరొక అడుగు ముందుకు వేద్దాం. మన హృదయాల్లో దేవుని వాక్యాన్ని విత్తి, దాన్ని పోషించే ప్రక్రియనే ధ్యానం అంటాం.

సాధారణంగా, "ధ్యానం" అనే మాటను చెప్పగానే, ప్రజలు ఆధ్యాత్మికవేత్తలు చేసే మార్మికమైన అభ్యాసంగా తలస్తారు. బహుశా సంఘం సామాన్యంగా ఈ ధ్యానం అనే అభ్యాసాన్ని నొక్కి చెప్పకపోవడం దీనికి కారణం కావచ్చు. ప్రపంచంలోని అనేక సంస్కృతులలో, తమ సొంత ధ్యాన ప్రక్రియలు ఉండడం నిజమే అయినా, మన లక్ష్యం ఒక లేఖనాధారిత ధ్యానాన్ని గూర్చి చెప్పడం. విశ్వాసులముగా మనం దీని ప్రాముఖ్యతను అర్థం చేసుకుని, ఈ క్రమశిక్షణను మన విశ్వాసయాత్రలో పెంపొందించుకోవాలి.

ధ్యానం—ఒక లేఖనానుసారమైన క్రమశిక్షణ

ఆదికాండము 24:63
సాయంకాలమున ఇస్సాకు పొలములో ధ్యానింప బయలువెళ్లి ...

"ధ్యానం" అనే మాట బైబిల్లో మొదటిగా కనిపించింది ఆదికాండము

గ్రంథంలో, ఇస్సాకునుగూర్చి. అతడు ఎలా, దేనిగూర్చి ధ్యానిస్తున్నాడు అనే ఎక్కువ వివరాలు ఇవ్వకపోయినా, ఆరంభకాలాలనుండి ధ్యానం అనేది అభ్యసించారని లేఖనాలు తెలియజేయడం ఆసక్తికరంగా ఉంది. అంతేకాక, ఇస్సాకు ధ్యానించుటకు పొలములోనికి వెళ్ళాడు. అంటే ధ్యానంకోసం సరియైన వాతావరణాన్ని సృష్టించుకోవడానికి ఎలాంటి అవాంతరాలు, పరధ్యానం లేకుండా ఉండడానికి అన్నిటికీ దూరంగా వెళ్తాడు అని సామాన్యంగా గ్రహించవచ్చు.

యెహోషువ 1:8

ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు.

ధ్యానాన్నిగూర్చి సుపరిచితమైన వచనం యెహోషువ 1:8లో ఉంది. తన ప్రజలైన ఇశ్రాయేలీయులకు తన సేవకుడైన మోషేద్వారా దేవుడు ధర్మశాస్త్రాన్ని అనుగ్రహించాడు. తమకు దేవునియొద్దనుండి వచ్చిన ఆజ్ఞలనుబట్టి తామెంత భాగ్యవంతులో అనే విషయాన్ని మోషే ఇశ్రాయేలీయులపై ప్రభావవంతంగా చెప్పాడు. ఉదాహరణకు మోషే ఇశ్రాయేలీయులతో చెప్పిన ఈ మాటలు గమనించండి:

ద్వితీయోపదేశకాండము 4:5-8

5 నా దేవుడైన యెహోవా నా కాజ్ఞాపించినట్లు మీరు స్వాధీన పరచుకొనబోవు దేశమున మీరాచరింపవలసిన కట్టడలను విధులను మీకు నేర్పితిని.

6 ఈ కట్టడలన్నిటిని మీరు గైకొని అనుసరింపవలెను. వాటిని గూర్చి వినుజనముల దృష్టికి అదే మీకు జ్ఞానము, అదే మీకు వివేకము. వారు చూచి – నిశ్చయముగా ఈ గొప్ప జనము జ్ఞాన వివేచనలు గల జనమని చెప్పుకొందురు.

7 ఏలయనగా మనము ఆయనకు మొఱ పెట్టునప్పుడెల్ల మన దేవుడైన యెహోవా మనకు సమీపముగా నున్నట్టు మరి ఏ గొప్ప జనమునకు ఏ దేవుడు సమీపముగా నున్నాడు?

8 మరియు నేడు నేను మీకు అప్పగించుచున్న యీ ధర్మశాస్త్రమంతటిలో నున్న కట్టడలును నీతివిధులును గల గొప్ప జనమేది?

దీనితోపాటు, తన వాక్యాన్ని వారి హృదయాల్లో దాచుకొని, వాటికి ఎల్లప్పుడూ విధేయులుగా ఉండాలని దేవుడు తన ప్రజలనుండి

ఆశించాడని ఆయనే తన ప్రజలకు జ్ఞాపకం చేస్తూవచ్చాడు. మరలా, మరలా *"నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను"* (ద్వితీయోపదేశకాండము 6:6), *"కాబట్టి మీరు ఈ నా మాటలను మీ హృదయములోను మీ మనస్సులోను ఉంచుకొని వాటిని"* (ద్వితీయోపదేశకాండము 11:18) వంటి మాటలను మనం చూస్తాం. ఇదే సూచనను ఇప్పుడు ఇశ్రాయేలీయులకు నాయకుడైన యెహోషువకు మరలా చెబుతున్నాడు. నిబ్బరము కలిగి, బహు ధైర్యంగా ఉండి, మోషేద్వారా ఇచ్చిన ధర్మశాస్త్రమంతటినీ జాగ్రత్తగా పాటించాలని దేవుడు యెహోషువకు ఆజ్ఞాపిస్తున్నాడు (యెహోషువ 1:7). అప్పుడు తన వాక్యాన్ని యెహోషువ తన హృదయంలోనికి నింపుకుని, వాటిని జాగ్రత్తగా పాటించడానికి ఒక క్రమశిక్షణను దేవుడు అతనికి చెప్పాడు. *"ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు."* (యెహోషువ 1:8) అని దేవుడు యెహోషువకు చెప్పాడు.

దివారాత్రములు తన వాక్యాన్ని ధ్యానించమని దేవుడు యెహోషువకు సూచించడం ఆసక్తికరమైన విషయం అని గమనించండి. కాబట్టి వాక్యాన్ని ధ్యానించడం అనేది దేవుడు తానే సూచించి ప్రోత్సహించిన క్రమశిక్షణ. ఈ క్రమశిక్షణను మనం అభ్యసించాలని దేవుడు కోరుతున్నాడు.

ఈ ప్రక్రియను గమనించండి ...

1) ధర్మశాస్త్ర గ్రంథపు మాటలు అతడు మాట్లాడే మాటల్లో భాగమవ్వాలి. (*"ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు"*)

2) అతడు వాక్యాన్ని ధ్యానించడం కొనసాగించాలి. (*"దివారాత్రము దాని ధ్యానించాలి"*)

మన హృదయాల్లో (ఆత్మలో), మనసుల్లో (ప్రాణములో) దేవుని వాక్యాన్ని దాచుకోవడానికి సహాయపడే క్రమశిక్షణ ధ్యానం అని లేఖనాలు చెబుతున్నాయి. ధ్యానానికి సంబంధించి, ముఖ్యంగా కీర్తనల గ్రంథంలో, ఇంకా అనేక వచనాలు ఉన్నాయి. ఒక నీతిమంతుని క్రమశిక్షణలను గూర్చి మనకు ఉపదేశించే లేఖనభాగం, సుపరిచితమైన కీర్తనలు 1. అలాంటి వ్యక్తి దుష్టుల ఆలోచనచొప్పున నడవడని, పాపుల మార్గమును అనుసరించడని, అపహాసకుల క్రియలలో పాల్గొనడని అది మనకు చెబుతుంది. *"యెహోవా ధర్మ శాస్త్రము నందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు"* (కీర్తనలు 1:2). నీతినిగూర్చిన అతని క్రమశిక్షణ, లేఖనాలను ధ్యానిస్తూ ఉండడం అతడు చేయునదంతా ఫలభరితంగాను, చురుకుగాను, అభివృద్ధి చెందేవానిగాను చేస్తుంది (కీర్తనలు 1:3).

లేఖనాల ధ్యానం కేవలం దేవుని వాక్యాన్ని ధ్యానించడానికి పరిమితం కాదు. మనం ధ్యానించగల ఇతర అంశాలు, విషయాలు అనేకం ఉన్నాయి. ఉదాహరణకు, మనం ప్రభువును గూర్చియే ధ్యానించవచ్చు. యెహోవా, ఆయన వ్యక్తిత్వం, ఆయన గుణలక్షణాలు మన ధ్యానానికి కారణం కావచ్చు. *"నా మంచముమీద నిన్ను జ్ఞాపకము చేసికొని రాత్రి జాములయందు నిన్ను ధ్యానించునప్పుడు"* (కీర్తనలు 63:4) అని ఇశ్రాయేలు మధురగాయకుడైన దావీదు అన్నాడు. *"ఆయనను గూర్చిన నా ధ్యానము ఆయనకు ఇంపుగా నుండునుగాక. నేను యెహోవాయందు సంతోషించెదను"* (కీర్తనలు 104:34) అని మరొక కీర్తనాకారుడు రాశాడు.

మన జీవితాలలో దేవుడు చేసిన అద్భుతకార్యాలనుగూర్చి కూడా మనం ధ్యానించవచ్చు. *"పూర్వదినములు జ్ఞాపకము చేసికొనుచున్నాను. నీ క్రియలన్నియు ధ్యానించుచున్నాను. నేను నీ చేతుల పని యోచించుచున్నాను."* (కీర్తనలు 143:5) అన్నాడు దావీదు. *"నీ కార్యమంతయు నేను ధ్యానించుకొందును, నీ క్రియలను*

నేను ధ్యానించుకొందును." (కీర్తనలు 77:12) అని మరొక ఇశ్రాయేలీ కీర్తనాకారుడైన ఆసాపు రాశాడు. ఇంకా మనం జ్ఞానం, అవగాహనకు సంబంధించిన విషయాలపై తలపోయవచ్చు, ధ్యానించవచ్చు. *"సర్వజనులారా ఆలకించుడి. సామాన్యులేమి సామంతులేమి ధనికులేమి దరిద్రులేమి లోకనివాసులారా, మీరందరు ఏకముగా కూడి చెవియొగ్గుడి. నా నోరు విజ్ఞాన విషయములను పలుకును నా హృదయధ్యానము పూర్ణవివేకమును గూర్చినదై యుండును."* (కీర్తనలు 49:1-3) అని కీర్తనాకారుడు రాశాడు.

ధ్యానం—బైబిల్‌విధానం

ధ్యానం నిజంగా దేవుడే ప్రోత్సహించిన లేఖన అభ్యాసం అనే సత్యాన్ని అర్థం చేసుకుని, దేవుని వాక్యాన్ని మన హృదయాల్లో దాచుకోగలిగే విధానం ఇదే అని తెలుసుకున్నాక, ఎలా ధ్యానించాలి అనేది తెలుసుకోవడం మన తరువాతి పని.

పాత నిబంధనలో "ధ్యానం" అనే మాటకు ఉపయోగించిన ముఖ్యమైన హెబ్రీయులకు పదాలు రెండు ఉన్నాయి. *'హగా'* అనే హెబ్రీయులకు పదానికి అర్థం "తలపోయడం, ఊహించడం, యోచించడం, మూల్గడం, గురకాయించడం, గొణగడం, సణగడం, నిట్టూర్పువంటి శబ్దం చేయడం, మాటలను మరలా మరలా అంటూ ఒక విషయాన్నిగూర్చి తలపోయడం." మరొక హెబ్రీయులకు పదం *'సియాక్'*, ముఖ్యంగా కీర్తనలు 119లో దీన్ని ఉపయోగించారు. దీని అర్థం కూడా "యోచించుట, అంటే సంభాషించడం (తనలో తాను బిగ్గరగా మాట్లాడుకోవడం), పలకడం, సహవసించడం, ఫిర్యాదు చేయడం, ప్రకటించడం, పరాకుగా (ధ్యానంలో) ఉండడం, ప్రార్థించడం, మాట్లాడడం, చెప్పడం." స్పిరిట్-ఫిల్డ్ లైఫ్‌బైబిల్లో మొదటి మాటపై ఈ వ్యాఖ్యానం ఉంది: "*హగా అనే పదం కేవలం మనసుకు మాత్రమే అభ్యాసమైన "ధ్యానం" అనే మాటకంటే భిన్నమైన అర్థాన్నిస్తుంది. హెబ్రీయులకు తలంపులో, లేఖనాలను ధ్యానించడం అంటే, బయటి విషయాలు మన దృష్టిమళ్ళించకుండా పూర్తిగా ధ్యాసపెట్టడానికి,*

మెల్లని మంద్రమైన స్వరంతో వాటిని మరలా మరలా చెప్పడం. ఈ ఆచారంనుండి యూదులు మాత్రమే చేసే ఒక ప్రత్యేక ప్రార్థనా విధానం వస్తుంది – దాన్ని "డావెనింగ్" అంటారు. అంటే వాక్యభాగాలను అప్పగించడం, తీవ్రంగా ప్రార్థనలు చేయడం, లేదా వంగి లేక వెనక్కి ముందుకు ఊగుతూ దేవునితో సహవాసంలో తాద్యాత్మం చెందడం. ఇలాంటి విప్లవాత్మక ధ్యాన-ప్రార్థన రూపం దావీదు కాలానికి సంబంధించిందిగా స్పష్టమౌతుంది" (753-754 పేజీలు, థామస్‌నెల్సన్‌పబ్లిషర్స్, 1991).

ధ్యానం అనేది తప్పనిసరిగా మానవ ఆత్మలో జరిగే క్రియ, అది ప్రాణానికి (ఆలోచనాస్థానం, తెలివి, ఊహ, భావోద్వేగం, చిత్తం ఉండేచోటు) చేరి, భౌతిక శరీరంపై ప్రభావం చూపుతుంది. ఉపదేశంకోసం ఈ ధ్యాన ప్రక్రియను మూడు మాటలతో క్లుప్తీకరిస్తాం – **తలపోయడం / లోతుగా ఆలోచించడం, దర్శనం, ఒప్పుకొనుట.** ధ్యానం చేస్తున్నపుడు, నియమితమైన సమయంలో, ఈ మూడు ప్రక్రియలలో ఏదొకదానిలో నిమగ్నం అవుతాడు. ఒక అంశాన్ని గూర్చి ఒకడు లోతైన ఆలోచనలో ఉండవచ్చు, లేక ఒక నిర్దిష్టమైన వస్తువును దర్శనం చూస్తూ ఆలోచించవచ్చు, లేదా ఒప్పుకోలు చేస్తూ ఉండవచ్చు.

వీటిలో ఒక్కొక్కటి వివరంగా చూద్దాం.

తలపోయడం – నీలో నీవు ఆలోచించుకోవడం

కీర్తనలు 143:5

పూర్వదినములు జ్ఞాపకము చేసికొనుచున్నాను. నీ క్రియలన్నియు ధ్యానించుచున్నాను. నేను నీ చేతుల పని యోచించుచున్నాను.

ధ్యానంలోని ఈ స్థితి మన ఆలోచనలను, తెలివిని వాడుకుంటుంది. మనం ఒక నిర్దిష్టమైన విషయంగూర్చి లోతుగా ఆలోచిస్తూ, తలపోస్తూ పరధ్యానంగా ఉంటాం. ఉదాహరణకు, వాక్యంలోనుండి ఒక నిర్దిష్టమైన విషయాన్ని (ఉదాహరణకు దైవిక

స్వస్థతను తీసుకుందాం) మనం ఆలోచిస్తూ, యెషయా 53:4ను లేఖనంగా తీసుకుంటే, ఆ ఆలోచించే సమయంలో మనం ఈ వచనం భావాన్ని, దాన్ని ప్రత్యేకతను, అది ప్రభావం చూపే విషయాలను గమనించవచ్చు. మన రోగాలన్నీ యేసు భరించి, మన బాధలన్నిటినీ ఆయన వహించాడని మనం గుర్తిస్తాం. మనకు బదులుగా ఆయన వీటిని వహించాడు గనుక వాటిని మనం మోయాల్సిన అవసరం లేదు. మనలో మనం తర్కించి అర్థం చేసుకుంటాం. మన అనుదిన జీవితంలో దీన్ని అన్వయించడాన్నిగూర్చి ఆలోచిస్తాం. ఇంతకు ముందు మనకు ఉన్న తప్పు అభిప్రాయాలు, ఆలోచనలను పరీక్షించి, వాటిని నెట్టివేయడం ఆరంభిస్తాం.

వాక్యాన్ని లోతుగా ఆలోచించడానికి మనం సమయం గడిపితే దేవుని ఆత్మ మనయందు సంతోషిస్తాడని మనం నమ్ముతాం. బయటనుండి వచ్చే అవరోధాలన్నిటినుండి మనం వేరుగా ఉండి, వాక్యంపై మన మనుస్సును ఏకాగ్రతతో నిలిపిఉంచితే, ఈ ఆలోచనలో దేవుని ఆత్మ మన ఆలోచనా ప్రక్రియను మెల్లగా తాను తీసుకుంటాడు. కొత్త ఆలోచనలు, దృక్కోణాలను మన మనస్సుల్లో నాటుతూ, ఆయన మన ఆలోచనలను ప్రేరేపించి, నడిపిస్తాడు. లేఖనాలను అందించడానికి పూర్వకాలపు మనుషులు ఎలా ప్రేరేపణ పొందారో వివరిస్తూ, *"ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింప బడినవారై దేవుని మూలముగ పలికిరి"* (2 పేతురు 1:21) అని అపొస్తలుడైన పేతురు చెప్పాడు. *"ప్రేరేపింపబడిన"* అనే పదం 'ఫెరో' అనే గ్రీకు పదంనుండి వచ్చింది, దాని అర్థం "తోడుగా ఉండి భరించడం, మోయడం." ఈ పాత నిబంధన ప్రవక్తలనుగూర్చి వైన్స్‌డిక్షనరీలో కింది వ్యాఖ్యలను చూడండి: *"వారు పరిశుద్ధాత్మ శక్తితో 'కొనిపోబడ్డారు' లేక తోయబడ్డారు. తమ చిత్తాలను అనుసరించి ప్రవర్తించడం కాక లేక తమ సొంత ఆలోచనలను సాధకం చేయడం కాక, దేవుడు ఇచ్చిన మాటలను, ఆయనద్వారా పొందిన పదాలను వారు రాశారు"* (పేజి 420, థామస్‌నెల్సన్‌పబ్లిషర్స్, 1985).

ప్రవక్తలు తమ గ్రహింపుకు అందని విషయాలను పలికారు అందువల్లనే వారు *"తమయందున్న క్రీస్తు ఆత్మ క్రీస్తు విషయమైన శ్రమలను గూర్చియు, వాటి తరువాత కలుగబోవు మహిమలను గూర్చియు ముందుగా సాక్ష్యమిచ్చునపుడు, ఆ ఆత్మ, యే కాలమును ఎట్ట కాలమును సూచించుచు వచ్చెనో దానిని విచారించి పరిశోధించిరి"* (1 పేతురు 1:11). అదేవిధంగా మనం వాక్యాన్నిగూర్చి తలపోసే సమయంలో, పరిశుద్ధాత్మ మనలను మోసుకుని వెళ్తాడు. పరిశుద్ధాత్మ మన బోధకుడు. పరిశుద్ధాత్మ యేసు పలికిన మాటలను విని వాటినే మనకు చెబుతాడని యేసు చెప్పాడు (యోహాను 16:12-15). మనలను దృష్టిమళ్ళించే అన్ని విషయాలనుండి దూరంగా వెళ్ళి, దేవుని వాక్యాన్ని తలపోసినపుడు తరుచుగా ఇలా జరుగుతుంది. "దేవుని హస్తం" అయిన పరిశుద్ధాత్మ దేవుడు మెల్లగా మనమీదికి వచ్చి, మనం వాక్యాన్ని లోతుగా తలపోస్తుండగా, మన ఆలోచనలను మోస్తూ తీసుకువెళ్ళే అద్భుతమైన అనుభవం, ఆహా ఎంత గొప్పది! కొన్నిసార్లు దేవుని సన్నిధి ఎంత బలంగా ఉంటుందంటే, ఆయన బయల్పరచిన అద్భుతమైన ప్రత్యక్షతలనుబట్టి, ఆయన అనుగ్రహించే అవగాహననుబట్టి ఆనందభాష్పాలు, కృతజ్ఞత పొంగిపొర్లుతాయి.

తలపోయడం మన ఆలోచనపై ప్రభావం చూపుతుంది. అది దేవుని వాక్యం చేత నూతనపరచబడిన మనస్సును కలిగిస్తుంది. మన మనసులను నూతనపరచడాన్నిగూర్చి లేఖనాలు బోధిస్తాయి (రోమీయులకు 12:2). మనం చిత్తవృత్తియందు (ఆత్మ / వైఖరిలో) నూతనపరచబడాలని చెప్పాడు (ఎఫెసీయులకు 4:23). దేవుని ఆలోచన అంతటినిగూర్చి (దేవుని వాక్యం అంతటిని) నూతనపరచబడిన వ్యక్తి *"మీరు ఈలోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి"* (రోమీయులకు

12:2) పొందగలుగుతాడు. దేవుని వాక్యాన్ని ధ్యానం / తలపోసే అభ్యాసం అనే క్రమశిక్షణద్వారా మనకు *"వయస్సు వచ్చినవారు అభ్యాసము చేత మేలు కీడులను వివేచించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములు కలిగియున్నారు గనుక బలమైన ఆహారము వారికే తగును"* (హెబ్రీయులకు 5:14) ఉంది.

దర్శనం—మన ఊహతో చిత్రించుకోవడం

ఆదికాండము 15:1-6

[1] ఇవి జరిగిన తరువాత యెహోవా వాక్యము అబ్రామునకు దర్శనమందు వచ్చి -అబ్రామా, భయపడకుము; నేను నీకు కేడెము, నీ బహుమానము అత్యధిక మగునని చెప్పెను.

[2] అందుకు అబ్రాము – ప్రభువైన యెహోవా నాకేమి యిచ్చిన నేమి? నేను సంతానము లేనివాడనై పోవుచున్నానే; దమస్కు ఎలీయెజెరే నాయింటి ఆస్తి కర్తయగును గదా

[3] మరియు అబ్రాము – ఇదిగో నీవు నాకు సంతాన మియ్యలేదు గనుక నా పరివారములో ఒకడు నాకు వారసుడగునని చెప్పగా

[4] యెహోవా వాక్యము అతని యొద్దకు వచ్చి – ఇతడు నీకు వారసుడు కాడు; నీ గర్భవాసమున పుట్టబోవు చున్నవాడు నీకు వారసుడగునని చెప్పెను.

[5] మరియు ఆయన వెలుపలికి అతని తీసికొని వచ్చి -నీవు ఆకాశముపైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పి – నీ సంతానము ఆలాగవునని చెప్పెను.

[6] అతడు యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగా ఎంచెను.

అబ్రామును జనములకు తండ్రిగా చేస్తానని దేవుడు మొదటిగా వాగ్దానం చేసి చాలా సంవత్సరాలు గడచిపోయాయి. శారా, అబ్రాములు ఇంకా నిస్సంతుగానే ఉన్నారు. ఇది వారికి చాల పెద్ద బెంగ అనేది స్పష్టం. ఆ సమయంలో తన మొదటి వాగ్దానాన్ని గూర్చి నిర్ధారించడంకోసం ప్రభువు అబ్రాముతో మాట్లాడాడు. ప్రభువు ఏమి చేశాడో జాగ్రత్తగా గమనించండి. ఒక రాత్రి దేవుడు అబ్రామును ఇంట్లోనుండి బయటకు నడిపించి, నక్షత్రాలతో నిండిన ఆకాశాన్ని చూడమని, ఆ నక్షత్రాలు లెక్కించమని అడిగాడు. తరువాత ఆయన అబ్రాముతో, *"నీ సంతానము ఆలాగవును"* అని చెప్పాడు. అలా చేయడంద్వారా దేవుడు అబ్రాముకు తన వాగ్దానంగూర్చిన ఒక దర్శనం లేక చిత్రాన్ని ఇస్తున్నాడు. దేవుడు తనకు చేసిన వాగ్దానం

నెరవేరితే ఎలా ఉంటుంది అనేది అబ్రాము ఈ చిత్రంలో చూసి అనేకసార్లు తన ఊహల్లో చూడగలిగాడు. తరువాత దేవుడు అబ్రాహాముతో *"నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను సముద్ర తీరమందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింపజేసెదను"* అని కూడా చెప్పాడు (ఆదికాండము 22:17).

దార్శనికంగా చూపడం అనేది మనం ధ్యానం చేస్తున్నపుడు చేయాల్సిన ఒక ముఖ్యమైన ప్రక్రియ. మన ఊహాశక్తిద్వారా దేవుని వాక్యం మనకు ఏమి తెలియజేస్తుందో మనం చూస్తాం. ఉదాహరణకు, మనం అనారోగ్యంగా ఉంటే, మనం ఆరోగ్యంగా ఉన్నట్లు, తిరుగుతున్నట్లు చూడాలి. దేవుని వాక్యం మనకు చెప్పేదంతా మనమే అయినట్లు, దాన్ని చేస్తున్నట్లు చూస్తాం. దర్శనం, ధ్యాన ప్రక్రియలో, మన ఊహను వాస్తవంలోనికి తెస్తుంది.

సాధారణంగా ఊహాశక్తిని పెంపొందించుకోవడాన్ని సంఘం నిర్లక్ష్యం చేసింది. మరొకవైపు లోకం మీడియా లోని వ్యాపార ప్రకటనలు, ప్రింట్‌మాధ్యమం మొదలైనవాటిద్వారా మన ఊహలను చాలా ఎక్కువగా ప్రభావితం చేస్తూ వస్తూ ఉంది. ఊహ అనేది మనలో చాల ముఖ్యమైన భాగం. దేవుడు దాన్ని రూపించి, వాడుకోవడానికి మనకు ఇచ్చాడు. మన ఊహ మన ప్రవర్తనను, మనం తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది. అవి జీవితాన్ని గూర్చిన మన దృక్పథాన్ని ప్రభావితం చేసి, మన ఆత్మగౌరవాన్ని నిర్ణయిస్తుంది. అనేకులు స్వాభిమానలోపంతో (లేక స్వయం "ఊహ" లోపం) లేక ప్రజల భయంతో బంధింపబడిన స్వాభిమానంతో, తెలియని దానిగూర్చిన భయంతో, రిస్కు తీసుకునే భయంతో లేక ఆత్మన్యూన్యతా భావం మొదలైన వాటితో బాధపడుతున్నారు. అయితే మనం దేవుని వాక్యాన్ని ధ్యానించి, మనం ఎవరమని దేవుడు చెబుతున్నాడు అనేదాన్ని దర్శనంగా (లేక ఊహిస్తే) చూస్తే, మన ఆత్మగౌరవం మారిపోతుంది. నిజానికి మన స్వాభిమానం మాత్రమే కాక జీవితాన్ని గూర్చిన మన దృక్పథం, మన చుట్టూ ఉన్న పరిస్థితులనుగూర్చిన దృక్పథం మారిపోవడం ఆరంభిస్తుంది.

ఇక్కడ సంఖ్యాకాండము 13లోని ఒక సుపరిచిత పాత నిబంధన సంఘటన మంచి ఉదాహరణగా పనికొస్తుంది. కనాను దేశాన్ని వారికి స్వాస్థ్యముగా ఇవ్వడానికి దేవుడు తన ప్రజలను ఐగుప్తు బానిసత్వంలోనుండి విడిపించాడు. వాగ్దాన దేశంలో ప్రవేశించడానికి సిద్ధపాటుగా, దేవుడు 12మంది మనుషులను, 12 గోత్రాలనుండి ఒక్కొక్క నాయకుని ఎంచుకుని, ఆ దేశాన్ని వేగు చూడడానికి పంపించమని మోషేకు సూచించాడు. ఆ 12 మంది ఆ దేశాన్ని 40 రోజులపాటు వేగు చూచారు. వారు తిరిగివచ్చి తమ నివేదిక చెప్పారు. ఆ దేశం ఫలభరితమైనదని, అభివృద్ధి చెందినదని అందరూ చెప్పారు. అయితే వారిలో 10 మంది ఆ దేశంలో నివసించే దీర్ఘదేహులను చూచి భయపడ్డారు. *"అయితే అతనితో కూడ పోయిన ఆ మనుష్యులు – ఆ జనులు మనకంటె బలవంతులు, మనము వారి మీదికి పోజాలమనిరి. మరియు వారు తాము సంచరించి చూచిన దేశమును గూర్చి ఇశ్రాయేలీయులతో చెడ్డ సమాచారము చెప్పి – మేము సంచరించి చూసిన దేశము తన నివాసులను భక్షించు దేశము, దానిలో మాకు కనబడిన జనులందరు ఉన్నతదేహులు. అక్కడ నెఫీలీయుల సంబంధులైన అనాకు వంశపు నెఫీలీయులను చూచితిమి, మా దృష్టికి మేము మిడతలవలె ఉంటమి, వారి దృష్టికిని అట్లే ఉంటమినిరి."* (సంఖ్యాకాండము 13:31-33) అని వారు చెప్పారు. వారిలో ఇద్దరు మాత్రమే అనుకూలమైన నివేదిక తెచ్చి, *"కాలేబు మోషే యెదుట జనులను నిమ్మళపరచి – మనము నిశ్చయముగా వెళ్లుదుము, దాని స్వాధీనపరచుకొందుము, దాని జయించుటకు మన శక్తి చాలుననెను"* అని చెప్పారు (సంఖ్యాకాండము 13:30). ఆ 12మంది ఒకే దీర్ఘదేహులను చూచారు, కాని వారు స్పందించిన తీరు భిన్నంగా ఉంది. వారిలో ఇద్దరు, యెహోవా తమతో ఉన్నాడని జ్ఞాపకం చేసుకున్నందున ధైర్యంగా చెప్పారు (సంఖ్యాకాండము 14:6-9). కాని మిగిలిన 10మంది ప్రతికూల ఊహకు తావిచ్చారు. తమ మనో నేత్రాలతో వారు చూచింది వారిని బలహీనపరచింది. వారు తమనుతాము ఆ దీర్ఘదేహులముందు చిన్న మిడుతలుగా ఊహించుకున్నారు. ఆ ఊహ వారిని భయంతో నింపి, చివరికి వారికి

దేవునిపై ఉన్న విశ్వాసాన్ని కూడా పోగొట్టేసింది. అనేకమంది క్రైస్తవులు జీవన పరిస్థితులలో ఈ 10మంది వలె ఉండడం బాధాకరం. వారి మనో నేత్రాలతో వారు చూచేది—వారి ఊహ—వారిని విశ్వాస జీవితం జీవించకుండా, ప్రభువు ఇచ్చే గొప్ప ఆశీర్వాదాలు అనుభవించకుండా ఆటంకపరస్తుంది. కాని, ధ్యాన క్రమశిక్షణద్వారా, మన ఊహలలో తాజా చిత్రాలను చిత్రించవచ్చు.

లేఖనాలలో, ముఖ్యంగా పాత నిబంధనలోని అనేక ప్రదేశాల్లో, దేవుడు మనం చూసేదాన్నిబట్టి వ్యవహరించడం గమనిస్తే ఆసక్తి కలుగుతుంది. *"కాబట్టి మీరు ఈ నా మాటలను మీ హృదయములోను మీ మనస్సులోను ఉంచుకొని వాటిని మీ చేతులమీద సూచనలుగా కట్టుకొనవలెను. అవి మీ కన్నుల నడుమ బాసికములుగా ఉండ వలెను"* అని చెబుతూ (ద్వితీయోపదేశకాండము 11:18; అలాగే ద్వితీయోపదేశకాండము 6:8; నిర్గమకాండం 13:9,16 కూడా చూడండి) తన నిబంధనా జనులకు ఆయన పాత నిబంధనలో ఒక కట్టడను ఇచ్చాడు. ఒకానొకసారి అయితే, ప్రజలు లేఖనభాగాలను తమ ఎడమచేతిమీద, తమ నుదుటిమీద కట్టుకోవడం ఆచరించారు. "సూచన" అనే పదానికి ఉన్న ఒక అర్థం "కనిపించే ఉదాహరణ". తన వాక్కును తన ప్రజలకు ఒక "కంటికి కనిపించే జ్ఞాపకార్థ సూచన"గా ఉండి, ఆయన వారికి ఏమి చేశాడో జ్ఞాపకం చేసేదిగా ఉండాలని ఆశించాడు. తాము చూచేదాన్నిబట్టి వారు ప్రభావితమై, దేవుడు చేసిన కార్యాలు వారి మనసులకు జ్ఞాపకం వచ్చేటట్లు ఉండాలని ఆయన కోరాడు. కొత్త నిబంధనలో మనకు అలాంటి ఆచారం లేకపోయినా, మన ఊహా చిత్రాలలో దేవుని వాక్యం చిత్రించబడి, మనం ఎల్లప్పుడూ దేవుని ఘనమైన వాగ్దానాలను జ్ఞాపకం చేసుకునేలా వాటిని చూడాలని ఆయన కోరాడు. ఒక సువపరిచితమైన పాత నిబంధన వాక్యభాగంలో దేవుడు *"నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము. నా వాక్యములకు నీ చెవి యొగ్గుము. నీ కన్నుల యెదుటనుండి వాటిని తొలగిపోనియ్యకుము. నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము"* అని చెప్పాడు (సామెతలు 4:20,21). మరొకసారి

దేవుని వాక్యాన్ని ఎల్లప్పుడూ "చూడడం"లోని ప్రాధాన్యతను గూర్చిన ఒక సూచన మనకు కనిపిస్తుంది. ఇది మన ఊహను, మనం చూచేదాన్ని, మన మనసులోని చిత్రాన్ని ఒకవిధంగా ఇది సూచిస్తుందని మనం నమ్ముతాం.

ఒప్పుకోలు—దేవుడు చెప్పింది చెప్పడం

యెహోషువ 1:8

ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు.

ఇక్కడ దేవుడు యెహోషువకు *"దివారాత్రులు"* ధ్యానించమని చెబుతున్నాడు. *"ఈ ధర్మశాస్త్ర గ్రంథమును బోధింపక నీవు తప్పిపోకూడదు"* అనే మాటలతో ఆయన ఆరంభిస్తున్నాడని గమనించండి. మరొకలా చెప్పాలంటే, ధర్మశాస్త్ర గ్రంథంలో ఉన్న మాటలు, ఎల్లప్పుడూ అతని నోటనుండి వచ్చే మాటల్లో భాగంగా ఉండాలని దేవుడు యెహోషువతో చెబుతున్నాడు. కాబట్టి, ధ్యాన ప్రక్రియలో భాగంగా, మనం లేఖనాలలోని మాటలు మన నోటిలో ఉండేటట్లు, అంటే మనం లేఖనాలలోని మాటలను మాట్లాడాలి / తిరిగిచెప్పాలి / ఒప్పుకుంటూ ఉండాలి. ఇంతకుముందు వివరించినట్లుగా, హెబ్రీయులు ఇలానే చేసేవారు. ధ్యానసమయంలో, వారు మోకరించి లేక ముందుకు వెనక్కు ఊగుతూ, బయటి విషయాలు తమ దృష్టిని ఏమాత్రం మరల్చనీయకుండా చూచుకుంటూ, లేఖనభాగాలను మెల్లగా, మంద్రస్వరంతో చెప్పేవారు.

కొత్త నిబంధనలో, మనకు *"ఒప్పుకొను,"* "ఒప్పుకోలు" అనే మాటలు పరిచయం చేయబడ్డాయి. ఇవి క్రైస్తవ విశ్వాసంలో ముఖ్యమైన మాటలు. ప్రభువైన యేసును మన నోటితో ఒప్పుకొని, దేవుడు ఆయనను మృతులలోనుండి లేపెనని మన హృదయమందు విశ్వసించినపుడు, మనకు రక్షణ దొరకుతుంది (రోమీయులకు 10:9). ఇంకా చూస్తే, మన పాపములు ఒప్పుకోవడం గూర్చి (1 యోహాను

1:9), మన విశ్వాసాన్ని ఒప్పుకోవడంగూర్చి (హెబ్రీయులకు 3:1) కొత్త నిబంధన బోధిస్తుంది. "ఒప్పుకొను" లేక "ఒప్పుకోలు" అనే రెండు మాటలు గ్రీకులో 'హోమోలోగియో' అనే ఒకే పదంనుండి అనువదించారు. అక్షరార్థంగా దాని భావం, "ఒకే విషయాన్ని చెప్పడం, ఏకీభవించడం, సమ్మతించడం, అంగీకరించడం." ధ్యానంలోని ఈ మూడవ విషయానికి "ఒప్పుకోలు" అనే మాటను మనం ఎంచుకోవడానికి కారణం దేవుడు తన మాటను / వాక్యాన్ని మరలాచెప్పమని / అప్పగించమని / మాట్లాడమని చెప్పినపుడు, ఆయన మాటను మనం "ఒప్పుకొనా"అని సూచిస్తున్నాడు. తన వాక్యం ఏమి చెబుతుందో "దానినే చెప్పమని," మన మాటలు ఆయన వాక్యంతో "ఏకీభవించాలని" ఆయన మనకు చెబుతున్నాడు.

దీనికి ఉదాహరణగా, మనం వాక్యాన్ని, ముఖ్యంగా యెషయా 53:4; మత్తయి 8:17లోని వాక్యాలను ధ్యానిస్తున్నామనుకుందాం. ఈ వచనాలు మనకు బదులుగా సిలువపై క్రీస్తు మనకు స్వస్థతకోసం బాధింపబడడాన్ని సూచిస్తున్నాయి. ఆ వచనాలు ఏమి చెబుతున్నాయో, అవి మనకు ఎలా అన్వయిస్తాయో దాన్ని మనం తలపోయాలి. మనం ఈ లేఖనాలు మన జీవితంలో నిజమని చూడగలగాలి/దర్శించగలగాలి. మనం అనారోగ్యంనుండి విడుదల పొందామని ఊహించి, మనలను మనం అన్ని బాధలనుండి స్వస్థత పొంది, పరిపూర్ణంగా ఆరోగ్యవంతులంగా ఊహించాలి. ధ్యానంలో భాగంగా, ఈ వచనాలను మనం ఒప్పుకోవాలి. మెల్లగా అయినప్పటికీ వినబడే స్వరంతో, *"నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను వహించెను. యేసు తానే మన బలహీనతలను వమించుకొని మన రోగములను భరించెను"* అని పలకాలి. ఈ మాటలను మనం అనేకసార్లు చెప్పాలి. లేదా ఈ లేఖనాల భావం ఏమిటో మనకు మనం చెప్పుకోవాలని ఆశించవచ్చు. నా సొంత ధ్యాన సమయాలలో, కొన్నిసార్లు, నాకు నేనే వాక్యాన్ని బోధించుకోవచ్చు. ఇతర సమయాల్లో, లేఖనాలలోని మాటలను దేవునితో ప్రార్థనలో చెప్పుకొంటూ ఒప్పుకోవచ్చు. ఉదాహరణకు,

మనం ఈ వచనాలపై ధ్యానిస్తుండగా, *"తండ్రీ, నీ వాక్యాన్ని బట్టి నీకు వందనాలు. ఈ వచనాల ప్రకారం, యేసు నిశ్చయముగా నా బలహీనతలు వహించి, నా రోగములను భరించినందుకు నీకు స్తోత్రములు తండ్రి. నా వ్యాధులన్నీ ఆయన భరించాడు, నా రోగమును ఆయన సహించాడు. కాబట్టి, తండ్రీ నేను నా శరీరంలో ఏ రోగాన్ని, ఏ వ్యసనాన్ని భరించనవసరం లేనందుకు నీకు స్తోత్రములు"* అని ప్రార్థిస్తూ చెప్పవచ్చు.

వాక్యాన్ని ఈ విధంగా ఒప్పుకోవడం మన జీవితాలపై అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇ అది దేవుని వాక్యం మన అంతరంగ పురుషుని ధృఢపరస్తుంది. వినుటద్వారా విశ్వాసం కలుగుతుంది (రోమీయులకు 10:17) కనుక, మన విశ్వాసం వృద్ధి అవుతుంది. మనం ఈ వాక్యాన్ని ఈ విధంగా ఒప్పుకుంటే, దానివల్ల మనం వాక్యాన్ని విన్నట్లు అవుతుంది. వాక్యాన్ని ఒప్పుకోవడం కొనసాగిస్తే, వాక్యం మనం మాట్లాడే విధానాన్ని తప్పక మార్చివేస్తుంది. నిజానికి, ఆయన మాటలను ఎల్లప్పుడూ మననోటిలో ఉంచుకోవమని దేవుడు చెప్పినపుడు, ఆయన వాక్యానికి విరుద్ధంగా ఉన్న ఏ మాట మన నోట ఉండకూడదు అని అది సూచిస్తుంది.

దేవుని వాక్యాన్ని ధ్యానించుటద్వారా దేవుని ముఖాముఖిగా ఎదుర్కొనుట, ఆయనతో సహవాసం చేయుట

కీర్తనలు 63:1-6

1 దేవా, నా దేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదకుదును.

2 నీ బలమును నీ ప్రభావమును చూడవలెనని పరిశుద్ధాలయమందు నేనెంతో ఆశతో నీతట్టు కనిపెట్టి యున్నాను. నీళ్లు లేక యెండియున్న దేశమందు నా ప్రాణము నీ కొరకు తృష్ణగొని యున్నది. నీమీది ఆశచేత నిన్ను చూడవలెనని నా శరీరము కృశించుచున్నది.

3 నీ కృప జీవముకంటె ఉత్తమము. నా పెదవులు నిన్ను స్తుతించును.

4 నా మంచము మీద నిన్ను జ్ఞాపకము చేసికొని రాత్రిజాములయందు నిన్ను ధ్యానించు నప్పుడు.

5 క్రొవ్వు మెదడు నాకు దొరకినట్లుగా నా ప్రాణము తృప్తి పొందుచున్నది. ఉత్సహించు పెదవులతో నా నోరు నిన్ను గూర్చి గానము చేయుచున్నది.

6 కాగా నా జీవిత కాలమంతయు నేనీలాగున నిన్ను స్తుతించెదను. నీ

నామమునుబట్టి నా చేతులెత్తెదను.

లేఖనానుసారమైన ధ్యానం ప్రాథమికంగా ప్రభువుతో సన్నిహిత సహవాసంలో గడిపే సమయం. పైన పేర్కొన్న వాక్యభాగంలో కీర్తనాకారుడు దేవునికోసమైన తన తీవ్రమైన ఆపేక్షను వ్యక్తం చేస్తాడు. దేవునిపట్ల అతనికి ఉన్న తృష్ణ పరిశుద్ధ స్థలంలో ఆయనను వెదకడానికి అతని ప్రేరేపించి, చేతులు పైకెత్తి, ఉత్సహించు పెదవులతో ఆయనను స్తుతించడానికి అతని నడిపించింది. రాత్రి నిశ్శబ్దంలో ప్రభువుపై అతడు ధ్యానించడానికి అతని పురికొల్పింది. అలాగే దేవునితో సాన్నిహిత్యం కోసమైన తీవ్రమైన ఆపేక్ష మన హృదయాలలో ఉంటే, మన ఆలోచనలు, మాటలు పూర్తిగా ప్రభువుమీదనే కేంద్రీకరిస్తాం. వాక్యాన్ని లోతుగా ధ్యానించేకొద్దీ, వాక్యాన్ని మన తెలివితో విశ్లేషించడం మాని, దేవునితో ముఖాముఖిగా, ఆయనతో సన్నిహితంగా గడిపేసమయాన్ని ఆస్వాదిస్తాం. ఆ వాక్యం దేవుడు ప్రస్తుతం మనతో నేరుగా మాట్లాడుతున్న మాటగా మారుతుంది. ఆ నిశ్శబ్ద సమయంలో, ఆయన మెల్లని స్వరం మరింత బిగ్గరగా, స్పష్టంగా మారుతుంది. దేవుని సన్నిధి మనలను కప్పివేస్తుంది. అది దేవుడు మనలో లోతుగా పనిచేస్తూ, తన శక్తివంతమైన వాక్యంద్వారా మన అంతరంగాన్ని మార్చివేస్తున్న సమయంగా మారుతుంది. ఈ సమయంలో, ప్రభువు మనతో మాట్లాడుతున్న మాటలకు, మన హృదయంలో చేస్తున్న కార్యానికి మనం స్పందించవచ్చు. దేవుని వాక్యాన్ని ఆధారం చేసుకుని, మనం మారుమనస్సు, విశ్వాసం, సంతోషం, స్తుతి, కృతజ్ఞతలను వ్యక్తీకరించవచ్చు. లోతైన ఆంతర్య ప్రార్థనలద్వారా గాని, లేక గుసగుసలాడే మాటలద్వారాగాని లేక బలమైన ఒప్పుకోలు ద్వారా గాని, మన ఆలోచనలు, భావోద్వేగాలు, కోరికలు, నిశ్చయతలనుగాని ప్రభువుముందు మనం విడుదల చేయవచ్చు. సత్య ప్రత్యక్షత మనలోనుండి ఆరంభమౌతుంది. ఆయన రాజ్య మర్మాలను చూచునట్లు మన ఆధ్యాత్మిక నేత్రాలు తెరువబడతాయి. మన అంతరంగంలో సత్యం స్థిరపరచబడి, పూర్తిగా

స్థాపించబడుతుంది. అబద్ధాలు, మోసాలు, మన మనసుల్లో ఉన్న దుర్గాలు కూలిపోతాయి. మనం ఆయన పరిశుద్ధ వాక్యాన్ని ధ్యానిస్తుండగా, అది వ్యక్తిగతంగా సన్నిహితమైన ముఖాముఖి అనుభవంగా, మధురమైన సహవాసంగా ఉంటుంది.

ధ్యాన ప్రభావాలు

2 కొరింథీయులకు 10:3-5

[3] మేము శరీరధారులమై నడుచు కొనుచున్నను శరీరప్రకారము యుద్ధముచేయము.
[4] మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవై యున్నవి.
[5] మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపెట్టి

పైన ఇచ్చిన లేఖనంలో విశ్వాసులు ఎదుర్కొనే కొన్ని సవాళ్ళు ఇచ్చాడు. అవి *"దుర్గములు," "వితర్కములు," "దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకము," "ప్రతి ఆలోచన"* అనేవి. ఇవన్నీ విశ్వాసి మనసుకు సంబంధించినవి. మనసే యుద్ధరంగం. యుద్ధంలోని ఈ విభాగాలన్నిటిలో విజయాన్ని అనుభవించడానికి దేవుడు మనకు ఆయుధాలను అనుగ్రహించాడు. అయితే సమస్య ఏమిటంటే, విశ్వాసులైన అనేకులు (దేవుని వాక్యములో చెప్పినట్లు) దేవుని జ్ఞానానికి విరుద్ధమైన దుర్గములతో, ఊహలతో, వితర్కములతో, ఆలోచనలతో కొనసాగుతారు. అందువల్లే అనేకులు ఓడిపోయి, వారి జీవితాలలో అనేకమైన విభాగాలలో బంధకాల్లోనే ఉండిపోతారు.

అన్నిటికీ మందు ఇదే అని చెప్పలేకపోయినా, వాక్యధ్యానం అనేది మనసులోని ఈ సవాళ్ళను అధిగమించడానికి సహాయపడే ఒక ముఖ్యమైన క్రమశిక్షణ. వాక్య ధ్యానాన్ని క్రమంగా అభ్యసించడంద్వారా దుర్గములను కూల్చవచ్చు. దేవుని వాక్యం ధ్యానం చేసే వ్యక్తి, ఊహలను, వితర్కములను, ఆలోచనలను దేవుని జ్ఞానానికి (దేవుని వాక్యానికి) లోబడునట్లు చెరపట్టడం సులువని గ్రహిస్తాడు.

ఎల్లప్పుడూ వాక్యం ధ్యానించడం ద్వారా నూతనపరచబడిన మనసు, నూతన పరచబడిన మాటలు, నూతనపరచబడిన విశ్వాసం కలుగుతాయి. మన ఆలోచనా విధానాలు, మన ఆత్మగౌరవం, ఇంకా మన మన:స్థితిపై ఆధారపడివున్న మన వ్యక్తిత్వాన్ని గూర్చిన ఇతర విషయాలు మారడం ఆరంభమౌతుంది. జీవితాన్నిగూర్చి, మన భవిష్యత్తునుగూర్చి మనం అనుకూలంగా, ధైర్యంగా నిరీక్షణతో నింపబడతాము. దర్శనం లేని వారుగా ఉన్న మనం ఇప్పుడు ధైర్యంగా, చురుకైన దర్శనం గలవారుగా మారిపోతాము. నూతనపరచబడిన పదాలతో మనం మాట్లాడడం ఆరంభిస్తాం. పేదరికం, ఓటమి, మనపై మనం జాలిపడే మాటలకు బదులు, దేవునియందు మనకున్న బలమైన విశ్వాసంనుండి మాట్లాడుతాం. ధ్యానంద్వారా మన హృదయాలలో దేవుని వాక్యాన్ని విత్తుతూ, దానికి నీరుపోస్తూ ఉంటే, అది దేవునియందు మనకు చురుకైన విశ్వాసాన్ని ఇస్తుంది.

ధ్యాన ఫలాలు

కీర్తనలు 1:1-3

[1] దుష్టుల ఆలోచన చొప్పున నడువక, పాపుల మార్గమున నిలువక, అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక

[2] యెహోవా ధర్మశాస్త్రము నందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు.

[3] అతడు నీటికాలువల యొరను నాటబడినవై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును. అతడు చేయునదంతయు సఫలమగును.

దేవుని వాక్యం అద్భుతమైన విత్తనం. దానికి ఉత్పత్తిచేసే సామర్థ్యం ఉంది. మన హృదయాలలో దేవుని వాక్యం అనే విత్తనం విత్తబడినపుడు, అది మన జీవితాలలో దేవునికి అనుకూలమైన ఫలితాలను తెస్తుంది. ధ్యానం అనే ప్రక్రియద్వారా దేవుని వాక్యాన్ని విత్తి, నీరు కడతాం. ఆ విత్తనం మొలకెత్తి, తగిన కాలమందు ఫలాన్నిస్తుంది. కాబట్టి, ధ్యానం అనే అభ్యాసంలో కొనసాగడం దేవుని వాగ్దానాలు వాస్తవంలో బయల్పరచబడడానికి ఉన్న ముఖ్యమైన సంబంధం.

దేవుని వాక్యం మన జీవితాలలో తెచ్చే కొన్ని ఫలాలను గమనించండి:

- దేవుని వాక్యం అనే అక్షయబీజం, ఆత్మకార్యంద్వారా కలసి మన జీవితాలలో కొత్త జన్మను కలిగిస్తుంది (1 పేతురు 1:23).
- దేవుని వాక్యం మెడిసిన్‌వలె, మన సర్వ శరీరమునకు స్వస్థత తీసుకురాగలదు (సామెతలు 4:20-22; కీర్తనలు 107:20).
- దేవుని వాక్యము వెల్లడియగుట తోడనే వెలుగును, అవగాహనను, జ్ఞానాన్ని తెస్తుంది (కీర్తనలు 119:98-100,130).
- దేవుని వాక్యం అభివృద్ధిని కలిగిస్తుంది, విజయాన్నిస్తుంది (యెహోషువ 1:8; కీర్తనలు 1:3).
- దేవుని వాక్యం ఆధ్యాత్మిక ఎదుగుదలను, పరిపక్వతను కలిగిస్తుంది (అపొస్తలుల కార్యములు 20:32).
- అంతేకాక, దేవుడు తన వాక్యంలో అనేక ఆశీర్వాదాలను మనకు ఇచ్చాడు.

వాక్యాన్ని ధ్యానించడంద్వారా ఈ విత్తనాలను విత్తి, వాటిని పోషిస్తే, ఇవన్నీ మన జీవితాలలో ఫలిస్తాయి.

భక్తిగల జీవితాన్ని జీవిస్తూ, దేవుని వాక్యాన్ని ధ్యానించే వ్యక్తి, నీటికాలువ యొరను నాటబడినవాడుగా ఉంటాడు. అతని వేర్లు తాజా పోషణను అందుకుంటూ ఉంటాయి. మనం వాక్యాన్ని ఎల్లప్పుడూ ధ్యానిస్తూ ఉంటే ఇదే జరుగుతుంది. అంతరంగ పురుషుడు నిరంతర పోషణతో తాజాగా ఉండి దీవించబడతాడు. మన జీవితాలు ఫలభరితమై, ఉత్పత్తినిస్తాయి.

ధ్యానం అనే క్రమశిక్షణను పెంపొందించుకోవడం

అనుదిన క్రమశిక్షణ

కీర్తనలు 119:97

నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగా నున్నది దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను.

దేవుని వాక్యాన్ని ధ్యానించడం అనే క్రమశిక్షణను అనుదిన చర్యగా పెంపొందించుకోవాలని మేము మిమ్మల్ని ప్రోత్సహించాలని కోరుకుంటున్నాము. ఇది ఒక అలవాటుగా, చెప్పాలంటే ఒక దైవిక వ్యసనంగా మార్చుకోండి. వాక్యాన్ని ధ్యానించే ఈ క్రమశిక్షణను మనకు చేయాలని లేకున్నా లేదా మనకు తీరిక లేకున్నా సరే చేసే అలవాటుగా మార్చుకోవాలని సూచిస్తుంది. మరొకవైపు, దేవుని వాక్యమందు మనకున్న సంతోషాన్నిబట్టి దీన్ని తప్పక చేయాలి. మనం ప్రభువును ప్రేమిస్తున్నాం కాబట్టి మనమాయన వాక్యాన్ని ఇష్టపడుతున్నాం. అది మనలను ధ్యానంద్వారా దేవుని వాక్యంపై ఏకాగ్రతతో దృష్టిపెట్టే సమయాలకు నడిపిస్తుంది.

ప్రత్యేకమైన అవసరతలు ఉన్న సమయాలలో

కీర్తనలు 119:23,24,78

23 అధికారులు నాకు విరోధముగా సభతీర్చి మాటలాడు కొందురు నీ సేవకుడు నీ కట్టడలను ధ్యానించుచుండును.

24 నీ శాసనములు నాకు సంతోషకరములు. అవి నాకు ఆలోచనకర్తలైయున్నవి.

78 నేను నీ ఉపదేశములను ధ్యానించుచున్నాను. గర్విష్ఠులు నా మీద అబద్ధములాడినందుకు వారు సిగ్గుపడుదురుగాక.

క్లిష్టమైన పోరాటాలు, సవాళ్ళు, ప్రశ్నలు, అవసరాలను ఎదుర్కొన్న అనేక సమయాలు నాకు వచ్చాయి, ఇకపై వస్తాయి కూడా. అలాంటి సమయాల్లో, ఆత్మలో ప్రార్థించడంతోపాటు నాకు ఎదురైన సవాలును గూర్చిన లేఖనాలను ధ్యానించడానికి నేను ప్రయత్నిస్తాను. నా మనస్సు గందరగోళం అవ్వచ్చు, ప్రశ్నలతో నిండిపోవచ్చు, నాకు అనిశ్చితి ఉండవచ్చు కాని నేను ఆ అంశంమీద దేవుని ఆలోచనలను బయల్పరచే వాక్యాలవద్దకు వెళతాను. వాటిపై ధ్యానిస్తాను. ఇవి నా హృదయంలోనికి సమాధానాన్ని, నెమ్మది, నిశ్చయతను తెస్తాయి. ఇతర సమయాల్లో, ప్రభువునుండి మరింత శక్తి, ప్రోత్సాహం పొందాల్సిన అవసరం ఉందని నేను ఎరిగిన సవాలును ఎదుర్కొనవచ్చు. అలాంటి సమయాల్లో, నేను మరలా నా పరిస్థితికి సంబంధించిన లేఖనాలను తెరచి, వాటిపై ధ్యానిస్తాను. లేఖనాలు

నాకు కావలసిన బలాన్ని, ధైర్యాన్ని ఇచ్చేవిగా ఉంటాయి. అలాంటి ఆశీర్వాదాలను అందరమూ పొందవచ్చు.

ఒక ఉద్దేశపూర్వకమైన అభ్యాసం

కీర్తనలు 119:148

నీవిచ్చిన వాక్యమును నేను ధ్యానించుటకై నా కన్నులు రాత్రిజాములు కాక మునుపే తెరచుకొందును.

దేవుని వాక్యాన్ని ధ్యానించడం అర్థంలేని అభ్యాసం కాదు, లేక అది కేవలం లోతైన ఆత్మీయానుభవం గలవారికి మాత్రమే కాదు. మనందరమూ దాన్ని అభ్యసించాలి. వేగంగా బాగవ్వాలి, అప్పటికప్పుడు అద్భుతాలు జరగాలి అనే లోకంలో (క్రైస్తవ లోకంలో కూడా), ఆధ్యాత్మిక క్రమశిక్షణ పెంపొందించుకోవడం అనేది అంత ప్రసిద్ధమైన అంశం కాదు. అయితే మనం, ఆధ్యాత్మిక విషయాలలో మనలను మనం సాధకం చేసుకోవడానికి ప్రోత్సహించబడినవారం (1 తిమోతికి 4:7). అభ్యాసం అనేది ఒక క్రమశిక్షణ. కొన్ని సమయాలలో క్రమశిక్షణ (స్వీయ క్రమశిక్షణ) సులువైనది కాకపోవచ్చు. దానికి కొంత త్యాగం అవసరం కావచ్చు. అయితే క్రమశిక్షణకు వచ్చే బహుమతులు గొప్పవి, నిలిచివుండేవి. వాక్యాన్ని ధ్యానించడం ఆస్వాదిస్తూ, అలా చేయడంవల్ల వచ్చిన గొప్ప బహుమానాలను పొందేవారిలో మీరు కూడా ఉందురు గాక!

ఆచరణాత్మక సూచనలు

దేవుని వాక్యాన్ని ధ్యానంచేసే క్రమశిక్షణను పెంపొందించడానికి సహాయపడగలిగే కొన్ని ఆచరణాత్మక విషయాలను నేను ఇప్పుడు మీతో పంచుకుంటాను. ఇవి నియమాలు, ఆజ్ఞలు కావు, మనం ఏదైనా ఒక విధానానికి, ప్రక్రియకు, వ్యవస్థకు మనలను మనం బానిసలను చేసుకోకూడదు. నా జీవితంలో ఉపయోగపడ్డాయని నేను కనుగొన్న విషయాలను నేను మీతో పంచుకుంటున్నాను. వీటిని నేను నా టీనేజీ సంవత్సరాల ఆరంభంలో చేయడం ఆరంభించాను. ఈ సలహాలు మీకు ఉపయోగపడేవిగాను, మీ సొంత ఆధ్యాత్మిక జీవితంలో అనుసరింప

దగినవిగాను వీటిని కనుగొనవచ్చు. మీకు మరింత అనుకూలంగా ఉండేటట్లు ఆయన వాక్యాన్ని ధ్యానించే అభ్యాసాలకు సంబంధించిన తలంపులను ప్రభువు మీకు ఇవ్వవచ్చు.

ఇక్కడ నేను మూడు ఆచరణాత్మక సూచనలు / తలంపులు ఇస్తున్నాను:

1) వాక్య విత్తనాలు

2) అనుదిన వాక్యధ్యాన విధానం

3) ధ్యానపూర్వకంగా బైబిల్ చదవడం

వాక్య విత్తనాలు

నా ఆధ్యాత్మిక యాత్ర ఆరంభంలో, నా యౌవన కాల ఆరంభంలో, లేఖనాల్లోని వచనాలను అంశాలుగా విభజించడం నేర్చుకున్నాను. ఇది ఒక గ్రంథాలయంలో ఒకే అంశానికి సంబంధించిన పుస్తకాలు వర్గీకరించి పెట్టినట్లుగా అన్నమాట. అలాంటి అంశాలకు సంబంధించిన ఒక మాదిరి ఈ పుస్తకంలోని చివరి అధ్యాయంలో ఉంది. ఒక నిర్దిష్టమైన అంశం లేదా సిద్ధాంతంగూర్చి దేవుని వాక్యాన్ని నేను ధ్యానించాలనుకున్నపుడు, నేను సులువుగా దానికి సంబంధించిన వచనాలను గుర్తు చేసుకుని చదవగలను. కాబట్టి నేను విశ్వాసం అనే అంశాన్నిగూర్చి ధ్యానించాల్సివస్తే, విశ్వాసం అనే అంశంమీద నేను కూర్చుకున్న లేఖనాలను నేను చదువుతాను. ఇది ఒక విత్తనం విత్తినట్లు. ఇది ప్రాకృతికంగా మనం చేసినట్లే ఉంటుంది -మనం ఏ పంట కోయాలనుకుంటే ఆ విత్తనం విత్తినట్లు. ఎందుకంటే ప్రతి విత్తనం దానిదాని ప్రకారం ఫలిస్తుందని మనకు తెలుసు. అలాగే నిర్దిష్టమైన అంశాలు లేక సిద్ధాంతాలకు సంబంధించిన లేఖనాలను ధ్యానించడంద్వారా, మన అవసరాలనుబట్టి మనం విత్తనాలు విత్తుతున్నట్లు. ఇది కంఠస్థం చేసే ప్రక్రియకు కూడా సహాయపడుతుంది. ఎలా అంటే మీరు ఈ లేఖనాలను మరలా మరలా ధ్యానిస్తూ ఉంటే, అవి మీ మనస్సులో హత్తుకుపోతాయి.

ఒక నిర్దిష్టమైన పనిని చేయడానికి సంబంధించిన ఆరాధనలో పరిచర్య చేయడానికి సిద్ధపడినపుడు కూడా నేను ఈ విధానాన్ని అనుసరిస్తాను. మనం ప్రసంగించే ప్రతిసారి సూచక క్రియలు, అద్భుతాలు, ఆశ్చర్యకార్యాలు, స్వస్థతల ద్వారా పరిశుద్ధాత్మ ప్రత్యక్షతలకు మనం అవకాశం ఇవ్వాలని కోరుకున్నప్పటికీ, కొన్ని అసాధారణమైన ప్రత్యక్షతలను ఆశించి చేసే నిర్దిష్టమైన ఆరాధనలు కూడా ఉంటాయి. సువార్త ప్రకటన చేసే బహిరంగ సభలు కావచ్చు, ప్రత్యేక స్వస్థత, అద్భుతాల కూడికలు కావచ్చు, ఇలాంటి వాటిలో ముఖ్యమైన లక్ష్యం ప్రజలు అద్భుతాలు, స్వస్థతలు పొందునట్లు పరిచర్య చేయడం. అలాంటి ఆరాధనలలో పరిచర్య చేయడానికి సిద్ధపాటులో భాగంగా, అన్యభాషలలో ప్రార్థన చేయడంతోపాటు, ఆత్మ అభిషేకం, విశ్వాసి అధికారం, ఆత్మ వరములు, స్వస్థత, యేసు చేసిన అద్భుతాలు, విశ్వాసం, ప్రవచనం మొదలైన అంశాలకు సంబంధించిన లేఖనాలను కూడా ధ్యానించడానికి సమయం తీసుకుంటాను. ఇది నా ఆత్మను పదునుచేసి, పరిస్థితికి అన్వయింపజేసి, పరిచర్య చేయడానికి సిద్ధపరస్తుంది.

అనుదిన వాక్యధ్యాన విధానం

ఒక నిర్దిష్టమైన క్రీడకోసం తర్ఫీదు పొందే క్రీడాకారులకు సాధారణంగా వారపు దినచర్య ఉంటుంది. వారు ఒకే రకమైన విధానంలో సాధన చేస్తూ, ప్రతి రోజు దాన్ని మరికొంచెం పెంచుకుంటూ ఉంటారు. నా ఆధ్యాత్మిక యాత్ర ఆరంభ సంవత్సరాలలో, నేను ఒక అనుదిన వాక్యధ్యాన విధానాన్ని తయారు చేసుకున్నాను. నేను నిర్దిష్టమైన అంశాలపై ప్రతిరోజు ధ్యానించడానికి నిర్ణయించుకున్నాను. నేను సిద్ధపరచుకున్న వాక్య విత్తనాలనుండి వచనాలను ఉపయోగించి, వాటిని చదివి, ఒక్కొక్క వచనంపై ధ్యానించాను—ఆ వచనం చదవడం, దాన్ని ఒప్పుకోవడం, దానితో దేవుని ఆరాధించడం. తరువాత నేను మరింత స్వేచ్ఛగా—అవసరమైన అంశాలపై ధ్యానించేవాడిని. నీ ప్రస్తుత అవసరాలు / పరిస్థితులనుబట్టి మీరు కూడా ఇలాంటి విధానాన్ని తయారు చేసుకోవచ్చు.

నేను కొంతకాలం ఉపయోగించిన అనుదిన వాక్యధ్యానానికి సంబంధించిన ఉదాహరణ ఇక్కడ ఇచ్చాను.

ఆదివారం	సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం
ప్రార్థన దాతృత్వం	విశ్వాసం	దైవిక ఆరోగ్యం	కుటుంబం	జ్ఞానం అవగాహన	విజయం అభివృద్ధి	పరిచర్య అద్భుతాలు

ధ్యానపూర్వకంగా బైబిల్‌చదవడం

నా ఆధ్యాత్మిక యాత్ర అంతటిలో అత్యధికంగా నాకు సహాయపడిన అభ్యాసాలలో ధ్యానపూర్వకంగా బైబిల్‌చదవడం ఒకటి. అనేక బైబిల్‌పఠనప్రణాళికలలో ఇన్ని పుస్తకాలు ఇంతకాలంలో పూర్తిచేయాలి అనే విధానమే ఉంది. ఇది మంచిదే, దీనిమూలంగా కూడా అనేక లాభాలున్నా, నేను చదివేదాన్ని చదువుతూ ధ్యానించడానికి సమయం తీసుకొనేందుకే ఇష్టపడతాను. కాబట్టి నేను క్రమంగా బైబిల్‌చదివేది కొన్ని అధ్యాయాలు పూర్తిచేయడానికి కాదుగాని వాక్యంమీద దృష్టిపెట్టి, దానిలోనుండి నేర్చుకోవడానికి. కాబట్టి నేను ఒక అధ్యాయంలో కొన్ని వచనాలను చదివి, ఆ వచనాలను ధ్యానించడానికి, దేవుని ఎదుర్కొనడానికి, ప్రత్యక్షత పొందుకోవడానికి, దాన్ని అన్వయించుకోవడానికి సమయం గడిపి, ముందుకు సాగాలి అనిపించినపుడు మరిన్ని వచనాలు చదువుతాను. తరచుగా కొన్ని వచనాలపై నేను కొన్ని రోజులు గడపవచ్చు, 30 నిమిషాలు లేక అంతకన్నా ఎక్కువ సమయం చదవడానికి, తలపోయడానికి, ధ్యానించడానికి, ఆ వచనాలద్వారా దేవుని ముఖాముఖిగా చూడడానికి గడుపుతాను. చాలా తరచుగా దేవుని సన్నిధిని నన్ను కప్పుకుంటుది, ప్రత్యక్షత నాలోని పొంగివస్తుంది. అప్పుడు నేను చూస్తున్న, అర్థం చేసుకుంటున్న విషయాలను రాసుకుంటాను. నా జీవితం రూపాంతరం చెందుతుంది. అలాంటి సమయాల్లోనుండే అనేక సందేశాలు పుట్టుకొచ్చాయి అని నేను మీకు చెప్పనక్కరలేదు.

ఉదాహరణకు, సుమారుగా సెప్టెంబరు 2019లో, నేను మార్కు సువార్త మరలా చదవడం ఆరంభించాను. *"దేవుని కుమారుడైన యేసుక్రీస్తు సువార్త ప్రారంభము"* అని మార్కు 1:1లో చదవిన మాటలను దాటిపోలేకపోయాను. ప్రతిరోజు సుమారు 30 నిమిషాలు లేక ఇంకా ఎక్కువ నాలుగు రోజులు మార్కు 1:1లో నిమగ్నమై, అందులోనే మునిగితేలాను. ఈ వచనాన్ని చదివిన ప్రతిసారి దేవుని సన్నిధి నన్ను ముంచెత్తింది. *"దేవుని కుమారుడు"* అనే మాట ఆ పేజిలో ప్రత్యేకంగా కనిపించింది. మార్కు 1:1లోని ఆ భాగంపై నేను ధ్యానించినపుడు, నా ఊహలో నేను కాలం ఆరంభం కాకముందు ఉన్న నిత్యత్వభూతకాలంలోనికి ప్రయాణించి, నిత్యవాక్యం తండ్రితో, ఆత్మతో ఏకమై, వారు ఏకముగా కాలంలో ప్రయాణించడాన్ని చూచాను. మనం ఎరిగినట్లు ఆ నిత్య వాక్యు అయినవాడు తనను తాను బయల్పరచుకొని, తన మరణ, సమాధి, పునరుత్థాన, ఆరోహణ, హెచ్చింపులందు చేసింది చూచాను. దానికి సంబంధించిన వచనాలు బైబిల్లోని పేజీల్లోనుండి పైకి వచ్చినట్లుగా కనిపించాయి. మనం ప్రకటించే సువార్త ఈ దేవుని కుమారునిదే అనే సత్యాన్ని అర్థం చేసుకోవడం అద్భుతంగా ఉంది. మార్కు 1:1పై గడిపిన ఆ నాలుగు రోజులు దేవుని కుమారుని ముఖాముఖిగా కలుసుకున్న అద్భుతమైన అనుభవంగా నిలిచిపోయాయి. నేను రాయగలిగింది రాసుకున్నాను. ఆ మాటను గట్టిగా హత్తుకుని, దాన్ని నా ఆత్మలోనికి లోతుగా ఇంకిపోనిచ్చాను. చివరిగా నేను దాన్నిగూర్చి 2019 క్రిస్మస్‌రోజున ప్రసంగించాను. అది వచ్చినవారందరికీ ఆశీర్వాదకరంగా ఉంది. (ప్రసంగం **apcwo.org/sermons** లో అందుబాటులో ఉంది)

మీరు కూడా ఈ అభ్యాసాన్ని పెంపొందించుకొని, దేవుని వాక్యాన్ని ధ్యానించడాన్ని ఆస్వాదించుదురు గాక!

7
విత్తనాన్ని సంరక్షించి, దానిని పోషించాలి

సాతాను వాక్యాన్ని వెంటాడుతూ ఉన్నాడు

మత్తయి 13:19

ఎవడైనను రాజ్యమును గూర్చిన వాక్యము వినియు గ్రహింపక యుండగా, దుష్టుడు వచ్చి వాని హృదయములో విత్తబడిన దానిని యెత్తికొని పోవును. త్రోవప్రక్కను విత్తబడినవాడు వీడే.

మార్కు 4:14,15

14 విత్తువాడు వాక్యము విత్తుచున్నాడు.

15 త్రోవ ప్రక్కనుండు వారెవరనగా, వాక్యము వారిలో విత్తబడును గాని వారు వినిన వెంటనే సాతాను వచ్చి వారిలో విత్తబడిన వాక్యమెత్తికొని పోవును.

లూకా 8:11,12

11 ఈ ఉపమాన భావమేమనగా, పిత్తనము దేమసి వాక్యము.

12 త్రోవ వేరక్కనుండువారు, వారు వినువారు గాని నమ్మి రక్షణ పొందకుండునట్లు అపవాది వచ్చి వారి హృదయములో నుండి వాక్యమెత్తికొని పోవును.

విత్తువాని ఉపమానం మనకు ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక దృశ్యాన్ని చూపుతుంది—సాతాను వాక్యాన్ని వెంటాడుతూ ఉన్నాడు. అందువల్ల వాక్యాన్ని వినడం, పొందడం, మన హృదయాల్లో దాన్ని పోషించడం ఎంత ప్రాముఖ్యం! 1 యోహాను 2:14లో *"యౌవనస్థులారా, మీరు బలవంతులు, దేవుని వాక్యము మీయందు నిలుచుచున్నది, మీరు దుష్టుని జయించి యున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను"* అని అపొస్తలుడైన యోహాను రాసినట్లు. మనం వాక్యాన్ని స్వీకరిస్తే, అది తప్పక ఫలిస్తుందని, మనలను విజయంలో, అధికారంతో, పాలించునట్లు నడిపిస్తుందని సాతానుకు తెలుసు.

కాబట్టి దేవుని వాక్యానికి మనలను దూరంగా ఉంచడానికి సాతాను తన శక్తినంతటినీ సమకూర్చుకుని,

- అనాసక్తితో, సోమరితనంతో, ముందస్తు ఆలోచనలతో, తీరికలేకుండా, అనేక దృష్టిమళ్ళించే విషయాలతో వాక్యం వినకుండా ఉండేటట్లు ప్రయత్నం చేస్తాడు...
- అబద్దాలు, మోసాలు, గందరగోళాలు వంటి వాటితో చదివిన వాక్యాన్ని మనం అర్థం చేసుకోకుండా చేయడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాడు.
- అనుమానాలు, అవిశ్వాసం, భయం మొదలైనవాటితో మనం వాక్యాన్ని నమ్మకుండా చేయడానికి ప్రయత్నిస్తాడు.

ఏదేమైనా, ప్రభువైన యేసు సాతాను తంత్రాలను మనకోసం బయల్పరచాడు కనుక, మనం వాటిని తిప్పికొట్టడానికి సిద్ధపడి, దేవుని వాక్యాన్ని సమృద్ధిగా మన హృదయంలో దాచుకోవడానికి మనవంతు మనం చేయాలి. క్రీస్తువాక్యము మీలో సమృద్ధిగా నివసింపనీయుడి!

విత్తనాన్ని పోషించు, సంరక్షించు

విత్తువాని ఉపమానంనుండి మనం గమనించే మరొక ప్రాముఖ్యమైన విషయం విత్తనం ఫలాలను ఫలించాలంటే మనం దాన్ని సంరక్షించాలి, పోషించాలి అనేది. దీనిని మనం తోటపని, లేక వ్యవసాయంనుండి ముందుగానే అర్థం చేసుకుంటాం.

విత్తనం ఫలభరితం కాకుండా చేయగలిగేవి లేదా మనకు పంట కోతకు రాకుండా మనకు సవాలుగా ఉండే రెండు ప్రాముఖ్యమైన విషయాలను ప్రభువైన యేసు ఎత్తిచూపాడు.

- వాక్యానికి విరుద్ధమైన శ్రమలు, హింసలు
- ఐహికవిచారములు, ధనమోసము, ఇతర విషయాలకోసం కోరికలు, లోకభోగాలు.

ఈ పంటకోతకు ఆటంకాలైన రెండు విషయాలను మనం వేర్వేరు అధ్యాయాలలో చూస్తాం.

మరొక ముఖ్యమైన విషయం విత్తనాన్ని పోషించడం. ప్రాకృతికంగా చూస్తే, విత్తనానికి తగినంత సూర్యకాంతి, నీళ్ళు, పోషకాలు అందేటట్లు చూస్తాం. అలా చూస్తేనే అది మొలకెత్తి, ఎదిగి ఫలమిస్తుంది. అలాగే దేవుని వాక్యం అనే విత్తనం పోషించబడే మన హృదయాలలో కూడా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటుచేయాల్సి ఉంది. దేవుని వాక్యం నీళ్ళతో (ఎఫెసీయులకు 5:26), వెలుగు (కీర్తనలు 119:105) తో కూడా సూచించబడిరది. కాబట్టి మనం ఎల్లప్పుడూ ధ్యానించడం ద్వారా (అంటే నీళ్ళను, వెలుగును అందించడం ద్వారా), ప్రత్యక్షతలను పొందుకుంటూ (పోషకాలవలె) ఆత్మతో నింపబడిన అనుభవంలో నడుచుకుంటూ (కొలొస్సయులకు 3:15; ఎఫెసీయులకు 5:18,19) వాక్య విత్తనాన్ని పోషిస్తాం.

దేవుని రాజ్యపు విత్తన-సూత్రం

మార్కు 4:26-29

26-27 మరియు ఆయన -ఒక మనుష్యుడు భూమిలో విత్తనము చల్లి, రాత్రింబగళ్లు నిద్రపోవుచు, మేల్కొనుచు నుండగా, వానికి తెలియని రీతిగా ఆ విత్తనము మొలిచి పెరిగినట్లే దేవుని రాజ్యమున్నది.

28 భూమి మొదట మొలకను తరువాత వెన్నును అటు తరువాత వెన్నులో ముదురు గింజలను తనంతట తానే పుట్టరిచును.

29 పంట పండినప్పుడు కోతకాలము వచ్చినదని సేద్యగాడు వెంటనే కొడవలి పెట్టి కోయునని చెప్పెను.

విత్తనం మొలకెత్తడం అనేది సాధారణంగా మట్టికింద జరుగుతుంది. అది మనం చూడలేకపోయినా, అది జరుగుతుందని మనం ఎరుగుదుము. దానికి సమయం పడుతుంది. కొద్దికాలం తర్వాత మొలకలు కనిపించి, ఎదుగుదల గుర్తులు మనం చూడగలం. మొక్క లేదా చెట్టు ఎదిగి ఫలాలు ఇవ్వడానికి మరింత సమయం పడుతుంది.

విత్తువాని ఉపమానం చెప్పిన వెంటనే, ప్రభువైన యేసు మరొక ఉపమానం బోధించారు. ఆయన మరొకసారి దేవుని రాజ్యాన్ని గూర్చి మనకు బోధిస్తూ విత్తనానే మరలా ఉపయోగించాడు (మార్కు

4:26-29). ఈ ఉపమానంలో, దేవుని రాజ్యంలో పనిచేసే ఒక సాధారణ విత్తన-సూత్రాన్ని ప్రభువైన యేసు బయల్పరచాడు. దేవుని రాజ్యంలోని మన జీవితంలో ఈ విత్తన-సూత్రం అనేకవిధాలుగా అన్వయించబడుతుంది. ఈ విత్తన-సూత్రం దేవుని వాక్యం అనే అద్భుతమైన విత్తనం మన జీవితాలలో ఫలించే ప్రక్రియకు కూడా అన్వయించబడతుంది.

దేవుని రాజ్యపు విత్తన-సూత్రానికి సంబంధించిన ముఖ్యమైన విషయాలు ఇలా ఉన్నాయి:

1) విత్తనాన్ని విత్తాలి.

2) ఎదుగుదలకు సంబంధించిన ఎలాంటి గుర్తులైనా కనిపించడానికి సమయం పడుతుంది.

3) ఎలా ఫలిస్తుందో మనకు తెలియకపోయినా, విత్తనం తప్పక ఫలిస్తుంది.

4) పంట కోతకు వచ్చినపుడు, మనం కొడవలి తీసుకుని పంటను సమకూర్చాలి (మరొకలా చెప్పాలంటే పంటను సమకూర్చడంలో మనవంతు భాగం ఉంది).

ముఖ్యమైన సత్యం ఏమిటంటే, విత్తనం ఫలించడానికి ముందు కొంత సమయం గడవాలనేది అర్థం చేసుకోవడం. మన హృదయాల్లో విత్తబడుతున్న ఈ దేవుని వాక్య విత్తనాలు రాత్రికి రాత్రే గొప్ప పంటను ఇవ్వకపోవచ్చు. సాధారణంగా, మన హృదయాల్లో మనం నాటిన విత్తనాల ప్రభావం, ఫలితాలు మనం చూడడానికి ముందు కొంత సమయం గడుస్తుంది.

మొదటిగా, మనం కేవలం ముప్పదంతల ఫలితాన్నే అనుభవిస్తాం. కాని విత్తనం మొలకెత్తి, ఎదగడానికి కొంత సమయం గడవాలి అని మనకు తెలుసు. కోతకోసే సమయం త్వరలోనే వస్తుందని ఎరిగి, మన హృదయాలలో వాక్యాన్ని విత్తడం కొనసాగిస్తాం. అప్పుడు మనం వాక్య విత్తనాలను విత్తుతుండగా, వాక్యం కలిగించే మరిన్ని

గొప్ప, సమృద్ధి పంటకోతలను మనం పొందగలం.

మన హృదయాలలో దేవుని వాక్యం అనే విత్తనాన్ని విత్తుతున్నపుడు, అది ఎలా మన జీవితాలలో పనిచేస్తుందో మనం పూర్తిగా వివరించలేకపోవచ్చు. ఉదాహరణకు, ఒక వ్యక్తి అభివృద్ధి, విజయంకోసం దేవుని వాక్య విత్తనాలు విత్తుతున్నపుడు, అతడు / ఆమె చేస్తున్న వాటిలో ఎంత అభివృద్ధి, విజయం అనుభవిస్తాడో మనం పూర్తిగా వివరించలేము. అలాగే స్వస్థత, ఆరోగ్యంకోసం దేవుని వాక్య విత్తనాలు విత్తుతున్నవ్యక్తి, వాని అనారోగ్యం లేక వ్యాధిపోయి, మంచి ఆరోగ్యంలో ఉండునట్లు దేవుని శక్తిని ఎలా అనుభవిస్తాడో మనం పూర్తిగా వివరించలేకపోవచ్చు. వాక్యం ఒక విత్తనం, ఆ విత్తనం ఎలా ఫలిస్తుందో మనకు తెలియకపోయినా అది తప్పక ఫలిస్తుంది అని మాత్రమే చెప్పగలం. మంచినేలలో విత్తనం విత్తి, దాన్ని పోషించినపుడు, అది ఏమి ఫలించడానికి రూపొందించబడిరదో దానిని ఫలిస్తుంది.

8
ప్రత్యక్షత: ఆధ్యాత్మిక అవగాహనను పొందడం

మనకు వాక్యం అర్థంకానపుడు

మత్తయి 13:19

మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. విత్తువాని గూర్చిన ఉపమాన భావము వినుడి. ఎవడైనను రాజ్యమును గూర్చిన వాక్యము వినియు గ్రహింపక యుండగా, దుష్టుడు వచ్చి వాని హృదయములో విత్తబడిన దానిని యెత్తికొని పోవును. త్రోవప్రక్కను విత్తబడినవాడు వీడే.

మనం వాక్యాన్ని గ్రహించనపుడు, సాతాను ఆ విత్తనాన్ని ఎత్తుకుపోతాడని, అలా ఆ విత్తనం మన జీవితంలో వేరుపారి ఫలించకుండా అవుతుందని ప్రభువైన యేసు చెప్పాడు. వాక్యాన్ని సాతాను దొంగిలించకుండా ఉండాలంటే మనం వాక్యాన్ని గ్రహించాలి (దానిలోని ఆధ్యాత్మిక సత్యాన్ని అర్థం చేసుకోవాలి). వాదనలు, గందరగోళాలు, అబద్దాలు, మోసాలు మొదలైన వాటిద్వారా, మనం వాక్యాన్ని అర్థం చేసుకోకుండా చేయడానికి సాతాను తన శాయశక్తులా ప్రయత్నిస్తాడు.

"గ్రహించడం" అనే పదానికి ఉపయోగించిన గ్రీకు పదానికి అర్థం "కూర్చడం, తెలుసుకోవడం, అర్థం చేసుకోవడం." మనం వాక్యాన్ని తెలివిగా, జ్ఞానయుక్తంగా అర్థం చేసుకోవాలి గాని "ప్రత్యక్షత" అని మనం పిలిచే ఆధ్యాత్మిక సత్యాన్ని అర్థం చేసుకోవడం కూడా ఇందులో ముఖ్యమైన విషయం.

లూకా 8:12

త్రోవ ప్రక్కనుండువారు, వారు వినువారు గాని నమ్మి రక్షణ పొందకుండునట్లు అపవాది వచ్చి వారి హృదయములో నుండి వాక్యమెత్తికొని పోవును.

వాక్యాన్ని నమ్మేస్థాయికి మనం రావాలని సాతాను కోరుకోడు. అందువల్ల వాడు వాక్యాన్ని గూర్చిన ప్రత్యక్షతను పొంది, దాన్ని నమ్మేలోపు ఆ వాక్యాన్ని మననుండి దూరం చేయాలని ప్రయత్నిస్తాడు. అయితే, ఒకసారి మనం వాక్య ప్రత్యక్షతను పొంది అర్థం చేసుకుంటే, అప్పుడు మనం వాక్యాన్ని నమ్మి, మన జీవితాల్లో ఆ వాక్యం పనిచేసే శక్తిని అనుభవించవచ్చు.

లేఖనాలు, మానవుని తెలివి

1 కొరింథీయులకు 2:14

ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు, అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి, అవి ఆత్మానుభవము చేతనే విచేచింప దగును గనుక అతడు వాటని గ్రహింపజాలడు.

లేఖనాలలోని మాటలను మనం చదివి అర్థం చేసుకునేది మనకున్న తెలివితోనే. హెబ్రీయులకు, గ్రీకు భాషలు అధ్యయనం చేయడం, లేఖనాలు రాయబడిన చారిత్రక నేపథ్యం, సందర్భం అధ్యయనం చేయడానికి మన తెలివిని మనం ఉపయోగిస్తాం. దేవుడు మనకు తెలివితేటలు ఇచ్చాడు, వాటిని మనం బాగా ఉపయోగించుకోవాలి.

అయితే, ప్రాకృతికమైన మానవుడు, తన ప్రాకృతిక మనస్సుతో తన వాక్యం ద్వారా దేవుని ఆత్మ అందించే దైవిక సత్యాలను గుర్తించలేడు. ఆత్మ సంగతులు గ్రహించడానికి ఆధ్యాత్మిక వివేచన (లేక ఆధ్యాత్మిక దృక్కోణం) అవసరం. ఇక్కడ మానవుని తెలివి ముగిసి, పరిశుద్ధాత్మ కార్యమీద ఆధారపడడం ఆరంభమౌతుంది.

1 కొరింథీయులకు 2:9-12

9 ఇందును గూర్చి దేవుడు తన్ను ప్రేమించు వారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు అని వ్రాయబడి యున్నది.

10 మనకైతే దేవుడు వాటని తన ఆత్మవలన బయలుపరచి యున్నాడు; ఆ ఆత్మ అన్నిటిని, దేవుని మర్మములను కూడ పరిశోధించుచున్నాడు.

11 ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి

ఎవనికిని తెలియవు.
12 దేవుని వలన మనకు దయచేయ బడినవాటని తెలిసి కొనుటకై మనము లోకికాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము.

దేవుడు తన పరిశుద్ధాత్మ ద్వారా మనకు ఆధ్యాత్మిక సత్యాలను, ఆధ్యాత్మిక వాస్తవాలను బయల్పరుస్తాడు (వాటిమీదున్న ముసుగు తీసివేస్తాడు). అది దేవుడు మనకు ఉచితంగా ఇచ్చిన విషయాలను ఎరిగేందుకు (అర్థం చేసుకోవడానికి, నిశ్చయం చేసుకోవడానికి, చూడడానికి, గ్రహించడానికి) ఉపకరిస్తుంది.

పరిశుద్ధాత్మ ప్రత్యక్షతనిచ్చే ఆత్మ. లేఖనాలలో ఉన్న దైవిక సత్యాలను చూడడానికి ఆయన మనకు శక్తినిస్తాడు. ఆయన మనలను పితరులు రాసిన మాటల అర్థాలకు అతీతంగా, దేవుడు వ్యక్తపరచిన అసలైన తలంపులను మనకు తెలియజేస్తాడు. మానవ ఆలోచనలకు, దేవుని ఆలోచనలకు చాలా వ్యత్యాసం ఉంది. *"ఆకాశములు భూమికి పైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గముల కంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి"* (యెషయా 55:9) అని దేవుడైన యెహోవా అన్నాడు.

ప్రత్యక్షత అంటే తెలివితో అర్థం చేసుకోవడంనుండి ఆత్మీయంగా అర్థం చేసుకోవడానికి ఎదగడం. ప్రత్యక్షత ద్వారా మనం దేవుని ఆలోచనలను పొందుతాం. మనం ఆధ్యాత్మిక సత్యాలను అర్థం చేసుకోగలం. ఒక వ్యక్తి ఆధ్యాత్మిక సత్యం ప్రత్యక్షతను పొందనపుడు (అంటే వాక్యానికి ఉన్న ఆధ్యాత్మిక అర్థాన్ని గ్రహించలేకపోయినపుడు), *"దుష్టుడు వచ్చి వాని హృదయములో విత్తబడిన దానిని యెత్తికొని పోవును"* (మత్తయి 13:18,19) అని యేసు అన్నాడు.

ప్రత్యక్షత కోసం ప్రార్థించడం

ఎఫెసీయులకు 1:17-19

17-19 మరియు మీ మనోనేత్రములు వెలిగింప బడినందున ఆయన మిమ్మును పిలిచిన పిలుపు వల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమును

బట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహత్మ్యమెట్టిదో, మీరు తెలిసికొన వలెనని, మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుట యందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయును గల మనస్సు అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్థనల యందు మిమ్మును గూర్చి విజ్ఞాపన చేయుచున్నాను.

ఎఫెసులో ఉన్న విశ్వాసుల కోసం పౌలు చేసిన ప్రార్థనలో, అతడు నిర్దిష్టంగా జ్ఞానమును, ప్రత్యక్షతయు గల ఆత్మకోసం, వారు దేవుని ఎరుగగలుగునట్లు, ఆయన పిలుపువలననైన నిరీక్షణ ఎట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యముయొక్క మహిమైశ్వర్యమెట్టితో ఎరుగునట్లు వారి మనోనేత్రములు వెలిగింపబడడం కోసం ప్రార్థించాడు. కాబట్టి అలాంటి ఆధ్యాత్మిక సత్యాన్నిగూర్చిన జ్ఞానం, అవగాహన పరిశుద్ధాత్మ ప్రత్యక్షత, ఆయన వెలిగించడం వల్లనే వస్తాయి. పరిశుద్ధాత్మ మన మనోనేత్రములను వెలిగించి, మనం ఆధ్యాత్మికసత్యాన్ని ఎరిగేటట్లు చేస్తాడు.

ప్రత్యక్షత అనే ప్రక్రియద్వారా మనం ఆధ్యాత్మిక అవగాహన పొందినపుడు, మనం ప్రాకృతికమైన తెలివినుండి ఆత్మలో ఎరుగునట్లు ఎదుగుతాం. ఇదే ప్రాకృతిక జ్ఞానానికి ఆధ్యాత్మిక జ్ఞానానికి లేక బుర్రలో ఎరగడానికి హృదయంతో ఎరగడానికి ఉన్న తేడా. ఏదైనా ఒక విషయాన్ని మన హృదయంలో (ఆత్మలో) ఎరగడం అంటే మనకు అర్థం కావడానికి మన మనో నేత్రాలు వెలిగింపబడ్డాయని అర్థం. కాబట్టి అది మనం ఆంతర్యంలోనుండి ఎరిగి, దాన్ని నమ్ముతాం. మనం ఆధ్యాత్మిక సత్యాన్ని హత్తుకొని, నమ్మి, దానిలో నడుస్తాం, దాన్ని అనుభవిస్తాం.

కాబట్టి మనం వాక్యం విన్నపుడు లేదా చదివినపుడు, మనం ప్రత్యక్షతకోసం, ఆధ్యాత్మికసత్యాన్ని అర్థం చేసుకోవడంకోసం ప్రార్థించాలి. వాక్యాన్నిగూర్చి ఒక ప్రత్యక్షతను మనం పొంది, దాన్ని నమ్మినపుడు, ఆ వాక్యాన్ని సాతాను మననుండి దొంగిలించలేడు లేదా తీసుకునిపోలేడు. మనం దాన్ని చూస్తాం, దాన్ని నమ్ముతాం, అది ఇప్పుడు మనది!

9
పంట నిరోధకాలు: దేవుని వాక్యానికి విరోధులు

మత్తయి 13:20,21
[20] రాతినేలను విత్తబడినవాడు వాక్యము విని వెంటనే సంతోషముతో దాని నంగీకరించువాడు.
[21] అయితే అతనిలో వేరులేనందున అతడు కొంతకాలము నిలుచును గాని, వాక్యము నిమిత్తము శ్రమయైనను హింస యైనను కలుగగానే అభ్యంతరపడును.

మార్కు 4:16,17
[16] అటువలె రాతినేలను విత్తబడిన వారెవరనగా, వాక్యము విని సంతోషముగా అంగీకరించువారు.
[17] అయితే వారిలో వేరు లేనందున, కొంతకాలము వారు నిలుతురు గాని వాక్యము నిమిత్తము శ్రమయైనను హింస యైనను, కలుగగానే వారు అభ్యంతరపడుదురు.

లూకా 8:13
రాతినేల నుండు వారెవరనగా, వినునప్పుడు వాక్యమును సంతోషముగా అంగీకరించువారు గాని వారికి వేరు లేనందున కొంచెము కాలము నమ్మి శోధనకాలమున తొలగిపోవుదురు.

విత్తనం ఫలించకుండా చేసే అంశాలను యేసు ఎత్తిచూపాడని మనం ఇప్పుడు పరిశీలిస్తాం. విత్తనంలో లోపం లేదు. విత్తనం దేవుని వాక్యం కనుక అది పరిపూర్ణమైనది. కాని వాక్య విత్తనం ఫలించకుండా ఆపేవి బయటి విషయాలు.

పంటను ఆపివేసే మొదటి బయటి విషయాలు వాక్యాన్ని బట్టి వచ్చే శ్రమ, హింస, శోధనా సమయం అని యేసు చెప్పాడు.

వాక్యానికి వచ్చే వ్యతిరేకతను తట్టుకొని నిలబడండి

మనం దేవుని వాక్యాన్ని విని, దాన్ని స్వీకరించినపుడు, వాక్యాన్ని బట్టి శ్రమ (వత్తిడి, కష్టం), హింస (మానవ వ్యతిరేకత), శోధన (కష్టాలు,

పాపం చేయడానిక ప్రలోభాలు) వస్తాయి. ఈ వ్యతిరేకతలు తరచూ మనం వాక్యాన్ని వినడం, స్వీకరించడం అనే విభాగంలోనుండే వస్తాయి. కొన్నిసార్లు, సాతాను శోధనలు సందేహించడానికి ప్రలోభపరచేవిగా, వాక్యంలోని సత్యాన్ని ప్రశ్నించి, తార్కికంగా అది సాధ్యంకాదని త్రోసివేసి, భయం లేదా అవిశ్వాసపు స్థానంలోనికి మనలను చేరుస్తాయి. వ్యతిరేకత ఎక్కడనుండి వచ్చినా, అది శ్రమ, హింస లేక శోధనలాంటి ఎలాంటి స్వభావంగలదైనా, మనం పొందిన వాక్యం నమ్మి మనం స్థిరంగా నిలబడాలి. మనం వాక్యాన్ని గట్టిగా హత్తుకొని, అది మన హృదయాలలో ఫలించునట్లు దాన్ని మన హృదయాలలో వేరుపారనివ్వాలి.

ఉదాహరణకు, దైవిక స్వస్థతనుగూర్చి మనం వాక్యం విన్నామనుకోండి. దైవిక స్వస్థతనుగూర్చి ప్రత్యక్షత మనలను సంతోషంతోను, గొప్ప ఉత్సుకతతోను నింపుతుంది. దాని వెంటనే, మనకేదో అనారోగ్యం వస్తుంది. మనం ఏమి చేస్తాం? దైవిక స్వస్థతనుగూర్చి వాక్యాన్ని వదిలేసి, "అంతే, అది అందరికోసం కాదు," లేదా "దైవిక స్వస్థత అనేది కేవలం ఆది సంఘానికి మాత్రమే అయ్యుంటుంది, మనకోసం అయ్యుండదు" లేదా ఇలాంటి మరొక వాదన చేస్తామా? లేక మనం కావాలని వాక్యం వద్దకు వెళ్ళి, మరలా దాన్ని చదివి, మరలా దాన్ని విని, దైవిక సస్థతనుగూర్చిన వాక్యాన్ని గూర్చి మరింతగా మన ఆత్మలను పోషించునట్లు ధ్యానిస్తామా? మనం విన్న దైవిక స్వస్థతను గూర్చిన వాక్యం మనలో లోతుగా నాటునట్లు మనం రెండవదే చేయడం ప్రాముఖ్యం.

వాక్యం నీలో లోతుగా వేరుపారునట్లు చూచుకో

గొప్ప ఆసక్తి, ఆనందం, ఉత్సాహంతో మనం వాక్యాన్ని స్వీకరించి వుండవచ్చు. అయితే కాలం గడుస్తుండగా మనం వాక్యంతో నిలిచి, ఆ వాక్యం వాస్తవంగా మనలో "వేరుపారు" నట్లుగా అంటే మన హృదయాలలో లోతుగా వెళ్ళి బలంగా లోపల వసిస్తుందా అనేది అసలు పరీక్ష. వాక్యం మనలో బలంగా పాతుకొని ఉండకపోతే,

అప్పుడు మనం తొట్రిల్లి (అభ్యంతర పడి, చిక్కుబడి), వాక్యానికి దూరమౌతాం.

వాక్యం మనలో లోతుగా నాటుకోవడానికి, మనం వాక్యాన్ని ఇంకా ధ్యానిస్తూ, వాక్యాన్నిగూర్చిన మన ప్రత్యక్షతను బలపరచుకుంటాం. మంచి సమయాలలో, వాక్యానికి నిజమైన వ్యతిరేకత లేని సమయాలలో మనం ఇలా చేయాలి. సాధారణంగా అదే సందేశాన్ని మనం విన్నపుడు—అదే వాక్యం మనవద్దకు తేబడినపుడు—మనం వినం—అదే మన స్వభావం. కాని మనం వినాలి, వాక్యం లోతుగా పాతుకొనిపోయేవరకు, వాక్యాన్ని బట్టి వ్యతిరేకతను మనం ఎదుర్కొననపుడు నిలబడగలిగేవరకు వింటూనే ఉండాలి. హెబ్రీయులకు 2:1లో చెప్పినట్లు *"కావున మనము వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొని పోకుండునట్లు వాటియందు మరి విశేష జాగ్రత్త కలిగి యుండవలెను."*

సత్యం, నీవు పొందుకున్న ప్రత్యక్షత నీలో లోతుగా నాటుకొనువరకు మీ ఆత్మను వాటితో బలపరచుకోవాలి. కష్టసమయాల్లో మీరు తూలిపోకుండా / పడిపోకుండా ఉండునట్లు ఇది మిమ్మల్ని స్థాపిస్తుంది.

10
పంట నిరోధకాలు: వాక్యాన్ని అణచివేసే ముళ్ళు

మత్తయి 13:22
ముండ్లపొదలలో విత్తబడినవాడు వాక్యము వినువాడే గాని ఐహిక విచారమును ధనమోసమును ఆ వాక్యమును అణచి వేయును గనుక వాడు నిష్ఫలుడవును.

మార్కు 4:18,19
18,19 ఇతరులు ముండ్ల పొదలలో విత్తబడినవారు. వీరు వాక్యము విందురు గాని ఐహిక విచారములును, ధన మోసమును మరి ఇతరమైన అపేక్షలును లోపల చొచ్చి, వాక్యమును అణచివేయుట వలన అది నిష్ఫలమగును.

లూకా 8:14
ముండ్ల పొదలలో పడిన (విత్తనమును పోలిన) వారెవరనగా, విని కాలము గడిచిన కొలది యీ జీవన సంబంధమైన విచారముల చేతను ధనభోగముల చేతను అణచివేయబడి పరిపక్వముగా ఫలింపనివారు.

వాక్యాన్ని అణచివేసే ముండ్లను తరువాత కోతకు ఆటంకపరచేవిగా యేసు చెప్పాడు. ఈ ముండ్లు ఐహిక విచారములు, ధనమోసము, ఇతర విషయాలకోసమైన కోరిక, జీవిత సౌఖ్యాలు. వీటివల్ల వచ్చే ఒకే ప్రభావం దృష్టిమళ్ళడం. అవి మన దృష్టిని వాక్యం మీద నుండి మళ్ళింపజేసి ఇతర విషయాలవైపు తిప్పుతాయి. కాబట్టి ఇవి ముళ్ళవలె తగినంత వెలుగు, నీరు పోషకాలు లేత మొక్కకు అందకుండా చేసి, చివరికి దాన్ని నాశనం చేస్తాయి. మనకు జరిగేది ఇదే. మనం ఇతర విషయాలవైపుకు దృష్టిమళ్ళించి, వాటితో నిండిపోయి, మన హృదయాలలో ఉన్న వాక్యాన్ని సంరక్షించడం, పోషించడం నిర్లక్ష్యం చేస్తాం. చివరికి మన జీవితాల్లో వాక్యం నిష్ఫలమౌతుంది.

వాక్యాన్ని అణచివేసే ముండ్లకు విరోధంగా కాచుకోండి

ఈలోక సంబంధమైన విచారాలు, ధనమోసం, ఇతర విషయాలకోసమైన కోరికలు, జీవిత సౌఖ్యాలనుండి మన హృదయాలను మనం కాచుకోవాలి. మనందరికీ ఐహిక విచారాలు (మనం నెరవేర్చాల్సిన బాధ్యతలు) ఉంటాయి. మనం డబ్బులు వాడాలి (ధనం, ఆర్థిక విషయాలు, ఆస్తులు). సరియైన (మంచి విషయాలలో) సంతోషాలను అనుభవించే ఇతర ఆసక్తులు ఉంటాయి. అయితే ఇవి దేవునియొద్దనుండి మన హృదయాలను దూరంగా తీసుకొనిపోకుండా చూచుకోవాలి.

ముండ్లనుండి కాపాడుకోవడానికి కొన్ని ఆచరణాత్మక విధానాలు ఇవి:

1) దేవునిపట్ల, ఆయన వాక్యం పట్ల మీ ప్రేమను నిర్ధారించడం.

2) మీ సొంత హృదయాన్ని కాచుకోవడం.

దేవునిపట్ల, ఆయన వాక్యం పట్ల మీ ప్రేమను నిర్ధారించడం

119వ కీర్తనలో కీర్తనాకారుడు చేసినట్లు, తరచూ దేవునికోసం, ఆయన వాక్యం కోసం మన ప్రేమ, ఆసక్తిని నిర్ధారించడం నిజంగానే అద్భుతమైన విషయం.

దేవుని వాక్యం కోసం మన ప్రేమను ఎలా నిర్ధారించాలో మనకు నేర్పించే కొన్ని వచనాలు

కీర్తనలు 119:16,36,37,47,72,97,127,162
16 నీ కట్టడలనుబట్టి నేను హర్షించెదను.
నీ వాక్యమును నేను మరువకయుందును.
36 లోభముతట్టు కాక నీ శాసనములతట్టు నా హృదయము త్రిప్పుము.
37 వ్యర్థమైనవాటిని చూడకుండ నా కన్నులు త్రిప్పివేయుము
నీ మార్గములలో నడుచుకొనుటకు నన్ను బ్రదికింపుము.
47 నీ ఆజ్ఞలనుబట్టి నేను హర్షించెదను
అవి నాకు ప్రియములు.
72 వేలకొలది వెండి బంగారు నాణెములకంటె

నీ విచ్చిన ధర్మశాస్త్రము నాకు మేలు.
97 నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగానున్నది
దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను.
127 బంగారుకంటెను అపరంజికంటెను నీ ఆజ్ఞలు నాకు ప్రియముగానున్నవి.
162 విస్తారమైన దోపుసొమ్ము సంపాదించినవానివలె
నీవిచ్చిన మాటనుబట్టి నేను సంతోషించుచున్నాను.

మీ హృదయాన్ని కాచుకోవడం

మన హృదయాలలో వేటిని ఇష్టపడుతున్నామో, వేటిపట్ల వ్యామోహితుల మౌతున్నామో మనం తరచూ చూచుకొని కాచుకుంటూ ఉండాలి. మన ఆసక్తులు ఏమిటి, అవి వేటిమీద ఉన్నాయి అనేది పరీక్షించుకోవాలి. మన మొదటి ప్రేమనుండి మనం తొలగిపోయి, దృష్టిమళ్ళివున్నామని మనం భావించినపుడు, దాన్ని మనం ఒప్పుకొని, ప్రభువు మన హృదయాలను తిరిగి మళ్ళించి ఆయన యొద్దకు నడిపించునట్లు ప్రార్థించాలి. మనం ఉద్దేశపూర్వకంగా, ఆచరణాత్మకంగా దేవుని వెదకుతూ ఆయనను మన ముందు పెట్టుకొనునట్లు నిర్ధారించుకోవాలి (మత్తయి 6:33). దేవునితో, ఆయన సన్నిధిలో ఆరాధిస్తూ, ప్రార్థిస్తూ, ఆయన వాక్యంతో తగినంత సమయం గడపడానికి వీలు చేసుకోవాలి. *"బలాత్కారమందు నమ్మికయుంచకుడి దోచుకొనుటచేత గర్వపడకుడి ధనము హెచ్చినను దానిని లక్ష్యపెట్టకుడి."* (కీర్తనలు 62:10)

11
మూడు కీలకవిషయాలు: గ్రహించుట, స్వీకరించుట, అవలంబించుట

వాక్యవిత్తనం మన జీవితాల్లో చివరికి ఎలా ఫలిస్తుందో ప్రభువైన యేసు మనకు బయల్పరచాడు. మూడు సువార్తలు వాటిని నివేదించిన విధానాన్ని చూస్తే, మనం వాక్యాన్ని మన హృదయాలలోనికి గ్రహించి (మత్తయి 13:23), స్వీకరించి (మార్కు 4:20), దాచివుంచుకోవడం (లూకా 8:15) నేర్చుకుంటే మన జీవితాలలో ఫలిస్తాం.

గ్రహించుట

మత్తయి 13:23
మంచినేలను విత్తబడినవాడు వాక్యము విని గ్రహించువాడు. అట్టవారు సఫలులై యొకడు నూరంతలుగాను ఒకడు అరువదంతలు గాను ఒకడు ముప్పదంతలు గాను ఫలించు ననెను.

ముందున్న అధ్యాయాలలో మనం ఆధ్యాత్మిక సత్యాన్ని గ్రహించడం, ప్రత్యక్షతను పొందడం గూర్చిన ప్రాముఖ్యతను పరిశీలించాం. ఆధ్యాత్మిక సత్యం మన హృదయాలకు బయల్పరచబడడం అనేది కొనసాగుతూ ఉండేది. పరిశుద్ధాత్మ ద్వారా మన హృదయాలలోనికి మరింత వెలుగు ప్రసరించే కొలది, ఆధ్యాత్మిక సత్యాన్ని మనం మరింతగా చూడగలం. ఆయన వాక్యంలో మనకు అనుగ్రహించబడినట్లు మనం వేర్వేరు విభాగాల్లో ఆ సత్యాన్ని గూర్చిన ప్రత్యక్షతలు పొందడం కొనసాగిస్తాం. మన ప్రభువును ఎరుగుటలో మనం స్థిరంగా ఎదుగుతూ (కొలొస్సయులకు 1:10), కృపలో, జ్ఞానంలో వర్ధిల్లడం కొనసాగించాలి (2 పేతురు 3:18). మన జ్ఞానంలో నూతనపరచబడి (కొలొస్సయులకు 3:10), క్రీస్తు ప్రేమను ఎరిగి, గ్రహించి (ఎఫెసీయులకు 3:18,19), దేవుని కుమారుని ఎరిగే స్థాయికి రావాల (ఎఫెసీయులకు 4:13). మన ఆధ్యాత్మిక యాత్ర

మన దేవుని, ఆయన ఉద్దేశాలను, మనకోసం ఆయన ఏర్పరచిన సంపద, మనకు ఆయనవద్ద దొరికే శక్తిగూర్చిన ప్రత్యక్షతలో అభివృద్ధిచెందుతూ ఉండడమే.

కాబట్టి వాక్యాన్ని వింటూ ఉండండి. వాక్యాన్ని ధ్యానిస్తూ ఉండండి. లేఖనాలను అధ్యయనం చేస్తూ ఉండండి. క్రైస్తవ విశ్వాసం, యాత్ర, ఇంకా అన్ని విషయాలలో ప్రత్యక్షతలు, నూతన తలంపులు పొందడం కొనసాగించండి. కీర్తనాకారునివలె యెడతెగక ప్రార్థించండి, *"నేను నీ ధర్మశాస్త్రమునందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము."* (కీర్తనలు 119:18)

స్వీకరించుట

మార్కు 4:20

మంచి నేలను పిత్తబడిన వారెవరనగా, వాక్యము విని, దానిని అంగీకరించి ముప్పదంతలు గాను ఆరువదంతలు గాను నూరంతలు గాను ఫలించువారని చెప్పెను.

మనం స్వీకరించి, అంగీకరించి, హత్తుకోవాలి. అంటే మన హృదయంతో వాక్యాన్ని నమ్మాలి. మన హృదయాల్లో, జీవితాల్లో వాక్యం తన పని జరిగించునట్లు మనం హృదయపూర్వకంగా వాక్యాన్ని నమ్మాలి. హెబ్రీయులకు 4:2 చెప్పే విషయాన్ని గమనించడం చాల ఆసక్తిగా ఉంటుంది: *"వారికి ప్రకటింపబడినట్లు మనకును సువార్త ప్రకటింపబడెను, గాని వారు వినినవారితో విశ్వాసము గలవారై కలిసి యుండలేదు గనుక విన్న వాక్యము వారికి నిష్ప్రయోజనమైనదాయెను."* విశ్వాసాన్ని వాక్యంతో కలపడం (వాక్యాన్ని నమ్మడం)లో మనం విఫలమైతే, వాక్యంవల్ల మనకు లాభం లేదా మేలు ఉండదు. మరొకవైపు, మనం వాక్యాన్ని నమ్మితే, అది ఫలించడం, మన జీవితాలలో నెరవేరడం మనం చూడవచ్చు. *"ప్రభువు ఆమెకు తెలియజేయించిన మాటలు సిద్ధించును గనుక నమ్మిన ఆమె ధన్యురాలనెను"* (లూకా 1:45).

ముందు పేర్కొన్నట్లుగా, అనుమానాలు, అవిశ్వాసం, భయం

మొదలైన వాటిద్వారా సాతాను, వాని దయ్యములు మనం వాక్యాన్ని నమ్మకుండా ఉండడానికి ఆటంకపరస్తాయి. కాని మనం విశ్వాసంలో బలంగా నిలవాలి. వాక్యాన్ని నమ్ముతూనే ఉండాలి. ఆయన వాక్యమే సత్యం (యోహాను 17:17).

అవలంబించుట

లూకా 8:15

మంచి నేల నుండు (విత్తనమును పోలిన) వారెవరనగా యోగ్యమైన మంచి మనస్సుతో వాక్యము విని దానిని అవలంబించి ఓపికతో ఫలించువారు.

పైన ఉన్న వచనంలో "అవలంబించుట" అనే పదం గ్రీకులో "గట్టిగా హత్తుకోవడం, దాచి వుంచుకోవడం, నిలిచివుండడం, గట్టిగా పట్టుకొనడం" అనే ఆలోచనను సూచిస్తుంది. కాబట్టి మన మార్గంలో ఏమి వచ్చినా, అన్నివేళలా ఓపికతో మనం వాక్యాన్ని గట్టిగా పట్టుకొని ఉండాలి. ఈ వాక్యం మన జీవితాలలో ఫలిస్తుంది.

ఈ మూడు కీలకమైన విషయాలు—వాక్యాన్ని గ్రహించుట, స్వీకరించుట, అవలంబించుట—అనేవి మన జీవితాలలో వాక్యం ఫలించడానికి ముఖ్యమైనవి. ఆరంభంలో మనం వాక్యాన్ని ధ్యానించి, స్వీకరించినపుడు, అది కొంచెం ఫలం తీసుకురావడాన్ని చూడవచ్చు (ముప్పదంతలు). మనం దీనిలో కొనసాగి, వాక్యంతో నిలవాలి. ప్రత్యక్షతను పొందడం కొనసాగించి, వాక్యాన్ని నమ్మి, వాక్యాన్ని మన జీవితాల్లో నిలిపివుంచుకోవాలి. వెంటనే అధికంగా ఫలాలు రావడం, అరువదంతలు, తరువాత నూరంతలు ఫలాలు రావడం చూడగలం.

వాక్యం ద్వారా జీవించడం

యాకోబు 1:22,25

22 మీరు వినువారు మాత్రమై యుండి మిమ్మును మీరు మోసపుచ్చు కొనకుండ, వాక్య ప్రకారము ప్రవర్తించు వారునై యుండుడి.

25 అయితే స్వాతంత్యమునిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి నిలుకడగా ఉండు వాడెవడో వాడు విని మరచువాడు కాక, క్రియను చేయువాడై యుండి తన క్రియలో ధన్యుడగును.

చివరికి, వాక్య ప్రత్యక్షతను పొందడంలోని ఉద్దేశం మన మనసులు నూతనపరచబడడం, మన జీవిత విధానం రూపాంతరం పొందడమే (రోమీయులకు 12:2). మనకు బయల్పరచబడిన ఆధ్యాత్మిక సత్యాలు మన ఆలోచనావిధానంపై ప్రభావం చూపాలి. మన ఆలోచనా విధానాలు, మన తర్కం, మన బోధ మనం పొందిన ఆధ్యాత్మిక గ్రహింపుచేత ప్రభావితమై క్రమపరచబడాలి. ఈ ప్రక్రియనే "మనసు నూతనపరచబడుట" అని పిలుస్తారు. ఇది జరిగినపుడు, దేవుని వాక్యంనుండి మనం పొందిన ప్రత్యక్షతకు అనుగుణంగా మనం స్థిరంగా జీవించగలుగుతాం. మనం వాక్యప్రకారం ప్రవర్తించువారమై, మనం పొందిన సత్యాన్ని అనుసరించి జీవించాలి. మనం వాక్యం ప్రకారం జీవిస్తే, వాక్యంలో ఇవ్వబడిన ఆశీర్వాదాలలో మనం నడుచుకుంటాం.

లేఖనాలు ఇవ్వడంలో దేవుని ఉద్దేశం మన వాటిద్వారా అనుదినం జీవించాలని. తన వాక్యాన్ని అర్థం చేసుకోవడానికి ఆయన తన ఆత్మను మనకోసం అందుబాటులో ఉంచాడు. అయితే వాక్య ప్రత్యక్షతను పొందుకోవడం ఒక్కటే ఉంటే, ఆయన వాగ్దానాలలోని పూర్తి ఆశీర్వాదాలను అనుభవించడానికి అది సరిపోదు. ప్రత్యక్షతను ఆచరనలోనికి మార్చుకుంటూ ఉన్న వ్యక్తి దేవుడు వాగ్దానం చేసిన ఐశ్వర్యంలో జీవిస్తాడు.

మీరు లేఖనాల్లోనుండి ప్రత్యక్షతలు పొందడానికి పరిశుద్ధాత్మపై ఆధారపడాలి అనేది మీకు మా సవాలు. అప్పుడు, మీరు పొందిన ప్రత్యక్షతద్వారా మీ మనస్సు రూపాంతరం పొందునట్లు అనుమతించండి. తరువాత ఆ ప్రత్యక్షతను క్రమశిక్షణాయుత క్రియగా మీ అనుదిన జీవితంలో జీవించండి. అప్పుడు లేఖనం చెప్పినట్లు, మీరు చేయునదంతయు సఫలమయ్యే వ్యక్తిగా ఉంటారు.

నిలిచివుండే వాక్యం

మనలో వాక్యం, మనం ఆయన వాక్యంలో నిలిచి వుండడంలోని ప్రాధాన్యతను అపొస్తలుడైన యోహాను మనకోసం రాశాడు.

నిలిచివుండడం అంటే నివసించడం, ఆచరించడం, అందులో కొనసాగడం అని అర్థమిస్తుంది. ఆయన వాక్యాన్ని గట్టిగా పట్టుకోవడం, కాలగమనంలో ఆ వాక్యంతో స్థిరంగా జీవించడం. మనమాయన వాక్యమందు నిలిచివుంటే అది మనం ఆయన శిష్యులము అని చూపే వ్యక్తీకరణ అని యేసు బోధించాడుడ. అలా చేయడం మనలను సత్యంలోనికి నడిపిస్తుంది. అది మనలను విడిపించి, మనలను రూపాంతరపరస్తుంది (యోహాను 8:31,32). ఆయన వాక్యమందు నిలిచి వుండడం అనేది, ఆయనకోసం మన ప్రేమను వ్యక్తపరచమే. తన వాక్యాన్ని అనుసరించేవానికి ఆయన తనను తాను మరింతగా బయల్పరచుకుంటాడు. మనమాయన వాక్యంలో కొనసాగితే, ఆయన సన్నిధిని మనం అనుభవిస్తాం (యోహాను 14:21,23). ఆయనయందు మనం నిలిచివుండడం, ఆయన వాక్యం మనలో నిలిచివుండడం అనేవి ప్రార్థనలకు జవాబులకు కీలకం. *"నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచి యుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును"* (యోహాను 15:7) అని యేసు అన్నాడు. అలాగే, ఇంతకుముందు ప్రస్తావించినట్లు, మనయందు నిలిచివుండే ఆయన వాక్యంద్వారానే మనం అపవాదిపై విజయాన్ని సాధిస్తూ జీవించగలం. *"యౌవనస్థులారా, మీరు బలవంతులు, దేవుని వాక్యము మీయందు నిలుచుచున్నది, మీరు దుష్టుని జయించి యున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను"* (1 యోహాను 2:14).

మీరే దేవుని తోట

ముగింపులో, మనలో ప్రతి ఒక్కరము, మనలను మనం దేవుని తోటగా ఊహించుకోవచ్చు. దేవుడు మనకు తన అద్భుత విత్తనాలు – తన వాక్యం ఇచ్చి, వాటిని మన హృదయాల్లో, జీవితాల్లో విత్తుకోవాలని కోరుతున్నాడు. ఆశీర్వాద విత్తనాలు, విజయం విత్తనాలు, స్వస్థత విత్తనాలు, అభివృద్ధి విత్తనాలు, సమాధాన విత్తనాలు, ప్రేమ విత్తనాలు, పరిశుద్ధత విత్తనాలు, పవిత్రత విత్తనాలు, శక్తి విత్తనాలు, ఇవన్నీ మన జీవితాల్లో ఫలించేటట్లు ఇంకా అనేక విత్తనాలు

ఇచ్చాడు. మన హృదయాలలో, మన జీవితాలలో ఈ విత్తనాలు విత్తుకునే క్రమశిక్షణను మనం పెంపొందించుకొందుము గాక! ఆయన వాక్యశక్తిద్వారా మన జీవితాలలో దేవుడు తన ఉద్దేశాలను, ఇష్టాలను నెరవేర్చుకొనుటకు మనం అనుమతించుదుము గాక!

12
వాక్యపు విత్తనాలు

వివిధ అంశాలపై లేఖనాల్లోని వాక్యాలు ఈ కింద ఇవ్వబడ్డాయి. మీరు వీటికి మరికొన్నిటిని కలిపి మీకు ప్రాముఖ్యమని తోచిన అంశాలకు చేర్చవచ్చు. అవసరమైనప్పుడు త్వరితంగా తీసి వాడుకోవచ్చు. దేవుని వాక్యాన్ని సాధ్యమైనంత తరచుగా ధ్యానం చెయ్యండి.

దేవదూతల కాపుదల

• కీర్తనలు 34:7; కీర్తనలు 91:11,12; కీర్తనలు 103:20 • దానియేలు 6:22 • మత్తయి 18:10 • లూకా 22:41-43 • అపొస్తలుల కార్యములు. 5:19,20; అపొస్తలుల కార్యములు. 8:26; అపొస్తలుల కార్యములు. 12:7-11; అపొస్తలుల కార్యములు. 27:23,24 • హెబ్రీయులకు 1:14

అభిషేకం

• నిర్గమకాండము 30:25-33 • 1 సమూయేలు 24:6 • 1 దినవృత్తాంతములు 16:21,22 • కీర్తనలు 28:8; కీర్తనలు 45:7; కీర్తనలు 92:10; • యెషయా 10:27; యెషయా 61:1-3 • మీకా 3:8 • జెకర్యా 4:6,7 • మత్తయి 12:28 • లూకా 1:35; లూకా 4: 14,18,19; లూకా 5:17; లూకా 6:19; లూకా 8:43-48; లూకా 24:49 • యోహాను 7:37-39 • అపొస్తలుల కార్యములు. 1:8; అపొస్తలుల కార్యములు. 4:33; అపొస్తలుల కార్యములు. 5:12-16; అపొస్తలుల కార్యములు. 6:8; అపొస్తలుల కార్యములు. 10:38 • రోమీయులకు 1:3,4; రోమీయులకు 15:13,18,19 • 1 కొరింథీయులకు 2:4,5; 1 కొరింథీయులకు 5:4 • 2 కొరింథీయులకు 1:21,22; ఎఫెసీయులకు 1:19,20; ఎఫెసీయులకు 3:16,20,21 • 1 థెస్సలొనీకయులకు 1:5 • 2 తిమోతికి 1:7 • హెబ్రీయులకు 2:3,4 • 1 యోహాను 2:20,27

ప్రార్థనకు జవాబులు

• కీర్తనలు 37:4; కీర్తనలు 65:2; కీర్తనలు 84:11 • సామెతలు 10:24; సామెతలు15:29 • మత్తయి 7:7-11; మత్తయి 18:18-20; మత్తయి 21:22 • మార్కు 11:22-24 • లూకా 18:1 • యోహాను 14:13,14; యోహాను 15:7; యోహాను 16:23,24 • ఫిలిప్పీయులకు 4:6,7 • యాకోబు 1:5-7; యాకోబు 5:14-16 • 1 పేతురు 3:12 • 1 యోహాను 3:21,22; 1 యోహాను 5:14,15

దేవుని సర్వాంగ కవచం

• రోమీయులకు 13:12-14 • 2 కొరింథీయులకు 6:3-7; 2 కొరింథీయులకు 10:3-5 • ఎఫెసీయులకు 6:10-18 • 1 తిమోతికి 1:18

గర్భంలోని శిశువు

• ఆదికాండము 20:17,18 • నిర్గమకాండము 23:25,26 • ద్వితీయోపదేశకాండము 7:12-15; ద్వితీయోపదేశకాండము 28:4 • యోబు 31:15 • కీర్తనలు 8:2; కీర్తనలు 71:5-7; కీర్తనలు 113:9; కీర్తనలు 119:73; కీర్తనలు 138:8; కీర్తనలు 139:13-17 • యెషయా 66:9 యిర్మీయా 1:5 • గలతీయులకు 1:15,16

విశ్వాసి అధికారం

• మత్తయి 10:1,7,8; మత్తయి 28:18-20; మత్తయి 16:18,19 • మార్కు 3:14,15; మార్కు 9:38-40; మార్కు 16:17,18 • లూకా 10:17-20 • అపొస్తలుల కార్యములు. 3:6-9,16; అపొస్తలుల కార్యములు. 4:9,10; అపొస్తలుల కార్యములు. 16:16-18 • ఎఫెసీయులకు 2:4-6 • ఫిలిప్పీయులకు 2:9-11

దీవెన మరియు దీవెనకరంగా ఉండడం

• ఆదికాండము 12:1-3; ఆదికాండము 17:7; ఆదికాండము 22:17,18; ఆదికాండము 24:1,35; ఆదికాండము 26:12-14 • సంఖ్యాకాండము 6:23-27 • ద్వితీయోపదేశకాండము 28:1-14 • కీర్తనలు 103:1-6; కీర్తనలు 112:1-10; కీర్తనలు

128:1-6 • సామెతలు 10:22; • గలతీయులకు 3:9,13,14,29 • ఎఫెసీయులకు 1:3 • హెబ్రీయులకు 8:6

యేసు రక్తం

• నిర్గమకాండము 12:13,23; నిర్గమకాండము 24:8 • లేవీయకాండము 17:11 • జెకర్యా 9:11 • మత్తయి 26:28 • అపొస్తలుల కార్యములు. 20:28 • రోమీయులకు 3:24-26; రోమీయులకు 5:9 • 1 కొరింథీయులకు 5:7; 1 కొరింథీయులకు 10:16 • ఎఫెసీయులకు 1:7; ఎఫెసీయులకు 2:13• కొలొస్సయులకు 1:14,20-22; కొలొస్సయులకు 2:14,15 • హెబ్రీయులకు 2:14,15; హెబ్రీయులకు 9:12-14; హెబ్రీయులకు 10:19-22,28,29; హెబ్రీయులకు 12:22-24; హెబ్రీయులకు 13:12,20,21 • 1 పేతురు 1:1,2,18,19 • 1 యోహాను 1:7 • ప్రకటన 1:5,6; ప్రకటన 5:9,10; ప్రకటన 7:14,15; ప్రకటన 12:10,11

నిస్సంకోచం

• కీర్తనలు 138:3 • సామెతలు 28:1 • అపొస్తలుల కార్యములు. 4:13,29-31; అపొస్తలుల కార్యములు. 14:3; 2 కొరింథీయులకు 3:11,12 • ఫిలిప్పీయులకు 1:20 • 2 తిమోతికి 1:7 • 1 యోహాను 4:17,18

(ధైర్యము, నమ్మకం కూడా చూడండి)

ఎముకలు

• కీర్తనలు 34:20 • సామెతలు 3:5-8; సామెతలు 14:30; సామెతలు 17:22 • యెషయా 58:11

దయ్యాలను వెళ్ళగొట్టడం

• మత్తయి 4:23,24; మత్తయి 8:16,17; మత్తయి 9:32,33; మత్తయి 10:1,7,8; మత్తయి 12:28,29; మత్తయి 17:18-21 • మార్కు 3:14,15; మార్కు 6:7,12,13; మార్కు 9:38-40; మార్కు 16:17,18 • లూకా 9:1,2; లూకా 10:17-20; లూకా 13:10-13

• యోహాను 14:12 • అపొస్తలుల కార్యములు. 16:16-18; అపొస్తలుల కార్యములు. 19:11,12

సంతానం

• ద్వితీయోపదేశకాండము 4:9; ద్వితీయోపదేశకాండము 6:4-7; ద్వితీయోపదేశకాండము 28:4; ద్వితీయోపదేశకాండము 30:6 • కీర్తనలు 25:12,13; కీర్తనలు 37:25,26; కీర్తనలు 78:4-6; కీర్తనలు 90:16; కీర్తనలు 103:17; కీర్తనలు 112:1,2; కీర్తనలు 113:9; కీర్తనలు 127:1-5 • సామెతలు 13:22; సామెతలు 14:26; సామెతలు 20:7; సామెతలు 22:6; సామెతలు 31:28 • యెషయా 8:18; యెషయా 44:3,4; యెషయా 49:25; యెషయా 54:13; యెషయా 59:21 • మలాకీ 4:5,6 • లూకా 1:17 • ఎఫెసీయులకు 6:4 • కొలొస్సయులకు 3:21 • 1 తిమోతికి 3:4,5,12 • 2 తిమోతికి 1:5; 2 తిమోతికి 3:15 • 3 యోహాను 1:4

నమ్మకం

• కీర్తనలు 65:5; కీర్తనలు 118:8,9 • సామెతలు 3:26; సామెతలు 14:26

(నిస్సంకోచం, నమ్మకం కూడా చూడండి)

సాహసం

• ద్వితీయోపదేశకాండము 31:6 • యెహోషువ 1:7,9 • 2 దినవృత్తాంతములు 32:7 • కీర్తనలు 27:14

(నిస్సంకోచం, నమ్మకం కూడా చూడండి)

రుణ రద్దు

• ద్వితీయోపదేశకాండము 15:6; ద్వితీయోపదేశకాండము 28:8,11,12 • 2 రాజులు 4:1-7 • కీర్తనలు 128:1,2 • సామెతలు 3:9,10; సామెతలు 22:7 • యెషయా 65:22 • మలాకీ 3:10,11 • మత్తయి 17:24-27 • మార్కు 11:22,23 • లూకా 5:4-7 • రోమీయులకు 2:11; రోమీయులకు 13:8

విడుదల

• కీర్తనలు 18:1,2,17,19,43,48,50; కీర్తనలు 32:7; కీర్తనలు 34:4,7,17,19; కీర్తనలు 91:3,14,15; కీర్తనలు 107:20; కీర్తనలు 116:8 • మత్తయి 6:13 • కొలొస్సయులకు 1:12,13 • గలతీయులకు 1:4 • 2 తిమోతికి 4:18 • 2 పేతురు 2:9

శూరకార్యాలు

• యెహోషువ 1:5 • కీర్తనలు 60:12 • యెషయా 45:1-3 • దానియేలు 11:32b • 1 కొరింథీయులకు 2:9,10 • ఎఫెసీయులకు 2:10; ఎఫెసీయులకు 3:20,21 • ఫిలిప్పీయులకు 1:6; ఫిలిప్పీయులకు 2:13 • హెబ్రీయులకు 11:33,34

విశ్వాసం

• మత్తయి 9:28,29; మత్తయి 17:20; మత్తయి 21:21 • మార్కు 9:23; మార్కు 11:22,23 • లూకా 1:45; లూకా 17:5,6 • యోహాను 11:40 • అపొస్తలుల కార్యములు. 3:16; అపొస్తలుల కార్యములు. 6:8; అపొస్తలుల కార్యములు. 27:25 • రోమీయులకు 4:12,17-21; రోమీయులకు 10:8-10; రోమీయులకు 12:3 • 2 కొరింథీయులకు 4:13; 2 కొరింథీయులకు 5:7 • గలతీయులకు 5:6 • ఎఫెసీయులకు 6:16 • 2 థెస్సలొనీకయులకు 1:3,11; 1 తిమోతికి 6:12; ఫిలేమోనుకు 1:6; హెబ్రీయులకు 3:1; హెబ్రీయులకు 4:2,14; హెబ్రీయులకు 6:12; హెబ్రీయులకు 10:22,23,35,36; యాకోబు 1:5-7; యాకోబు 2:17,18,21,22,26

దయ, మంచి సంబంధాలు

• ఆదికాండము 39:2-4,21 • నిర్గమకాండము 12:36 • 1 దినవృత్తాంతములు 29:12 • కీర్తనలు 5:12; కీర్తనలు 30:5; కీర్తనలు 119:74 • సామెతలు 3:3,4; సామెతలు 4:7,8; సామెతలు 12:2; సామెతలు 16:7; సామెతలు 22:4; సామెతలు 29:23 • యెషయా 61:7 • 1 తిమోతికి 4:1

భవిష్యత్తు

•కీర్తనలు 31:15; కీర్తనలు 71:6,7,17,18; కీర్తనలు 138:8 • సామెతలు 3:5,6; సామెతలు 4:18 • యెషయా 46:3,4; యెషయా 64:8 • యిర్మీయా 29:11 • మత్తయి 6:25-34 • రోమీయులకు 8:28 • 1 కొరింథీయులకు 2:9,10 • ఎఫెసీయులకు 2:10 • ఫిలిప్పీయులకు 3:12-14; ఫిలిప్పీయులకు 4:6,7

ఆత్మవరాలు

• అపొస్తలుల కార్యములు. 2:22,43; అపొస్తలుల కార్యములు. 4:29,30; అపొస్తలుల కార్యములు. 5:12-16; అపొస్తలుల కార్యములు. 6:8; అపొస్తలుల కార్యములు. 7:36; అపొస్తలుల కార్యములు. 14:3 • రోమీయులకు 12:6; రోమీయులకు 15:18,19 • 1 కొరింథీయులకు 2:4,5; 1 కొరింథీయులకు 4:20; 1 కొరింథీయులకు 12:1-11,31; 1 కొరింథీయులకు 14:1,3,12,26,31,39; • 2 కొరింథీయులకు 12:12 • 1 థెస్సలొనీకయులకు 1:5 • హెబ్రీయులకు 2:3,4

దేవుని మహిమ

• నిర్గమకాండము 24:16,17; నిర్గమకాండము 29:43; నిర్గమకాండము 33:18,19; నిర్గమకాండము 40:33-35 • సంఖ్యాకాండము 9:15-23; సంఖ్యాకాండము 14:21 • ద్వితీయోపదేశకాండము 5:24 • 1 సమూయేలు 4:21,22 • 1రాజులు 8:10,11 • 2 దినవృత్తాంతములు 5:13,14 • కీర్తనలు 24:7-10; కీర్తనలు 26:8; కీర్తనలు 63:1,2; కీర్తనలు 85:9; కీర్తనలు 90:16,17 • యెషయా 4:5,6; యెషయా 11:10; యెషయా 35:1,2; యెషయా 40:5; యెషయా 42:8; యెషయా 48:11; యెషయా 58:8; యెషయా 60:1-7 • యెహెజ్కేలు 1:28; యెహెజ్కేలు 3:12; యెహెజ్కేలు 10:4,18 • హబక్కూకు 2:14; హబక్కూకు 3:3,4 • హగ్గయి 2:7-9 • యోహాను 1:14; యోహాను 2:11; యోహాను 11:4,40; యోహాను 14:21-23; యోహాను 17:5,22,24 అపొస్తలుల కార్యములు. 7:55 • రోమీయులకు

8:15-25 • 1 కొరింథీయులకు 3:16; 1 కొరింథీయులకు 10:31 • 2 కొరింథీయులకు 3:7-18; 2 కొరింథీయులకు 4:6,7,16-18 • ఎఫెసీయులకు 2:21,22 • కొలొస్సయులకు 1:26,27• హెబ్రీయులకు 1:3 • 1 పేతురు 4:14 • 2 పేతురు 1:16-18

దైవికమైన కోరికలు

• కీర్తనలు 27:4; కీర్తనలు 37:4; కీర్తనలు 42:1,2; కీర్తనలు 84:1-3,10; కీర్తనలు 63:1-8; కీర్తనలు 145:19 • సామెతలు 10:24; • యెషయా 26:9 • మత్తయి 6:33 • మార్కు 12:29-31 • రోమీయులకు 8:13 • 2 కొరింథీయులకు 5:14,15 • గలతీయులకు 2:20; గలతీయులకు 5:24; గలతీయులకు 6:7,8,14 • ఫిలిప్పీయులకు 3:7-11; ఫిలిప్పీయులకు 4:8 • కొలొస్సయులకు 3:1-3 • 2 తిమోతికి 2:19-21 • యాకోబు 4:4 • 1 యోహాను 2:15-17

మన దేవుని గొప్పతనం

• కీర్తనలు 86:8-12; కీర్తనలు 121:2; కీర్తనలు 145:1-21; కీర్తనలు 147:4,5 • యెషయా 37:16; యెషయా 40:21-31; యెషయా 45:12,18 • యిర్మీయా 32:17,27; యిర్మీయా 51:15 • రోమీయులకు 11:33-36 • 1 తిమోతికి 6:14-16 • ప్రకటన 5:11-14; ప్రకటన 7:9-12; ప్రకటన 19:4-6

నడిపింపు

• కీర్తనలు 25:12; కీర్తనలు 32:8,9; కీర్తనలు 37:23,24; కీర్తనలు 119:103-105,130,133 • సామెతలు 3:5,6; సామెతలు 4:18,26 • యెషయా 58:11 • రోమీయులకు 8:14 • కొలొస్సయులకు 3:15

స్వస్థత, ఆరోగ్యం

• ఆదికాండము 20:17 • నిర్గమకాండము 15:26; నిర్గమకాండము 23:25,26 • ద్వితీయోపదేశకాండము 7:15 • యోబు 33:19-28

• కీర్తనలు 30:2; కీర్తనలు 41:1-3; కీర్తనలు 91:5- 10; కీర్తనలు 103:1-5; కీర్తనలు 107:20 • సామెతలు 3:7,8; సామెతలు 4:20-22; సామెతలు 12:18; సామెతలు 18:21,22 • యెషయా 6:10; యెషయా 53:4,5; యెషయా 58:8 • యిర్మీయా 17:14 • యెహెజ్కేలు 34:4; యెహెజ్కేలు 47:8,9 • మత్తయి 4:24; మత్తయి 8:16,17; మత్తయి 12:15; మత్తయి 15:25-28 • మార్కు 5:34 • లూకా 4:40; లూకా 13:11-13,16 • అపొస్తలుల కార్యములు. 10:38• రోమీయులకు 8:11 • 1 కొరింథీయులకు 6:19,20 • హెబ్రీయులకు 11:11 • యాకోబు 5:14,15 • 1 పేతురు 2:24 • ప్రకటన 22:1,2

రోగులను స్వస్తపరచడం

• మత్తయి 4:23,24; మత్తయి 10:1,7,8; మత్తయి 15:29-31 • మార్కు 6:7,12,13; మార్కు 16:17,18 • లూకా 5:17; లూకా 6:17-19; లూకా 9:1,2,11; లూకా 10:1,9 • యోహాను 14:12 • అపొస్తలుల కార్యములు. 10:38 • 1 కొరింథీయులకు 12:7-11 • యాకోబు 5:14-16 • 1 యోహాను 3:8

పరిశుద్ధత (పాపాన్ని జయించడం, పవిత్రత)

• నిర్గమకాండము 15:11; నిర్గమకాండము 19:6 • ద్వితీయోపదేశకాండము 7:6; ద్వితీయోపదేశకాండము 23:14 • యోబు 31:1 • కీర్తనలు 29:2; కీర్తనలు 1:1-3; కీర్తనలు 4:3; కీర్తనలు 15:1- 5; కీర్తనలు 19:12-14; కీర్తనలు 24:3-5; కీర్తనలు 29:2; కీర్తనలు 96:9; కీర్తనలు 119:9-11• సామెతలు 5:15-23; సామెతలు 6:23-25 • ప్రసంగి 7:26 •యెషయా 52:11 • ఓబద్యా 1:17• మలాకీ 3:1-3 • మత్తయి 5:29,30 • రోమీయులకు 1:4; రోమీయులకు 6:6,7,12-14; రోమీయులకు 8:5-8,12-13; రోమీయులకు 12:1,2; రోమీయులకు 13:11-14 • 1 కొరింథీయులకు 3:16,17;1 కొరింథీయులకు 6:12,13,17-20 • 2 కొరింథీయులకు 6:14-18; 2 కొరింథీయులకు 7:1;2 కొరింథీయులకు 10:3-5 • ఎఫెసీయులకు 4:20-32; ఎఫెసీయులకు 5:1-5 • ఫిలిప్పీయులకు

2:14,15; ఫిలిప్పీయులకు 4:4-8 • 1 థెస్సలొనీకయులకు 4:3-7 • 2 తిమోతికి 2:19-22 • తీతుకు 2:11-14 • హెబ్రీయులకు 10:26,27; హెబ్రీయులకు 12:1-4,14-16 • యాకోబు 3:8-10; యాకోబు 4:4-8 • 1 పేతురు 1:13-17; 1 పేతురు 2:9-12; 1 పేతురు 4:1,2 • 2 పేతురు 3:14,17,18 • 1 యోహాను 2:15-17 • యూదా 1:17-25

గృహము, కుటుంబము

• ఆదికాండము 18:19; ఆదికాండము 22:16-18; ఆదికాండము 39:2-5 • ద్వితీయోపదేశకాండము 28:1-12 • యెహోషువ 24:14,15 • 2 సమూయేలు 6:12 • యోబు 5:24 • కీర్తనలు 68:5; కీర్తనలు 91:10; కీర్తనలు 101:1,2,7; కీర్తనలు 112:1-3; కీర్తనలు 118:15; కీర్తనలు127:1-5; కీర్తనలు 128:1-4; కీర్తనలు 144:12-15 • సామెతలు 3:33; సామెతలు 12:7; సామెతలు 14:11; సామెతలు 15:6 • యెషయా 32:17-19; యెషయా 65:21- 23 • యోహాను 14:23

భర్త

• ఆదికాండము 2:22-24 • కీర్తనలు 128:1-4 • సామెతలు 19:14; సామెతలు 31:10,11,23,28 • మలాకీ 2:14-16 • మత్తయి 19:4-6 • 1 కొరింథీయులకు 7:3-5,10,11; 1 కొరింథీయులకు 11:3 • ఎఫెసీయులకు 5:23-33 • కొలొస్సయులకు 3:19 • 1 తిమోతికి 5:4 • 1 పేతురు 3:7

ఆనందం (దుఃఖాన్ని, బాధను అధిగమించడం)

• నెహెమ్యా 8:10 • కీర్తనలు 5:11; కీర్తనలు 16:11; కీర్తనలు 30:5; కీర్తనలు 32:11; కీర్తనలు 33:1,3,21; కీర్తనలు 35:9; కీర్తనలు 43:4; కీర్తనలు 126:5,6 • యెషయా 12:3; యెషయా 29:19; యెషయా 51:11; యెషయా 61:3,7 • హబక్కూకు 3:17,18 • మత్తయి 5:12 • యోహాను 16:22-24; యోహాను 17:13• అపొస్తలుల కార్యములు. 13:52 • రోమీయులకు 14:17; రోమీయులకు 15:13

• గలతీయులకు 5:22,23 • ఫిలిప్పీయులకు 4:4 • కొలొస్సయులకు 1:11 • 1 థెస్సలొనీకయులకు 1:6;1 థెస్సలొనీకయులకు 5:16-18 • హెబ్రీయులకు 1:9 • యాకోబు 1:2,3 • 1 పేతురు 1:8,9; 1 పేతురు 4:12-14 • 1 యోహాను 1:4

భూమి, ఆస్తి వ్యవహారాలు

• ద్వితీయోపదేశకాండము 28:8,11,12 • కీర్తనలు 16:5; కీర్తనలు 37:29; కీర్తనలు 125:3 • మార్కు 10:29,30

న్యాయపరమైన సమస్యలు

• ద్వితీయోపదేశకాండము 10:18; ద్వితీయోపదేశకాండము 28:7 • కీర్తనలు 3; కీర్తనలు 12:5; కీర్తనలు 37:6,28; కీర్తనలు 72:14; కీర్తనలు 89:14; కీర్తనలు 103:6; కీర్తనలు 119:121; కీర్తనలు 140:12; కీర్తనలు 146:7 • యెషయా 28:5,6; యెషయా 54:14,17

దీర్ఘాయువు

• ఆదికాండము 6:3 • నిర్గమకాండము 23:25,26 • ద్వితీయోపదేశకాండము 34:7 • యోబు 5:26 • కీర్తనలు 34:12-14; కీర్తనలు 71:5-9,17,18; కీర్తనలు 90:10-12; కీర్తనలు 91:14-16; కీర్తనలు 92:12-15; కీర్తనలు 103:15-17; కీర్తనలు 128:1,6 • సామెతలు 3:1,2; సామెతలు 17:6 • యెషయా 46:4 • 2 కొరింథీయులకు 4:16-18; 2 కొరింథీయులకు 5:1-9 • ఫిలిప్పీయులకు 1:21 • 2 తిమోతికి 4:7,8

ప్రేమ

• మార్కు 12:29-31 • యోహాను 13:34,35 • రోమీయులకు 5:5; రోమీయులకు 12:9-21; రోమీయులకు 13:8 • 1 కొరింథీయులకు 13:1-13 • గలతీయులకు 5:22,23 • ఎఫెసీయులకు 4:31,32; ఎఫెసీయులకు 5:1,2 • కొలొస్సయులకు 3:12-14 • 1 థెస్సలొనీకయులకు 4:9,10 • 1 తిమోతికి 1:5 • హెబ్రీయులకు 6:10 • 1 యోహాను 2:9-11; 1 యోహాను 3:14-18; 1 యోహాను

4:7-12,16-21 • యూదా 1:20,21

మనసు

• 1 దినవృత్తాంతములు 28:9 • యోబు 38:36 • కీర్తనలు 26:2; కీర్తనలు 19:7,14; కీర్తనలు 23:3; కీర్తనలు 35:9; కీర్తనలు 42:5,6,11; కీర్తనలు 62:1,5; కీర్తనలు 94:19; కీర్తనలు 103:1,2; కీర్తనలు 131:2; కీర్తనలు 138:3; కీర్తనలు 139:2 • యెషయా 26:3,9; యెషయా 55:7-9 • విలాపవాక్యములు 3:21-23 • మత్తయి 5:28; మత్తయి 15:18,19 • మార్కు 12:30 • రోమీయులకు 8:5-8; రోమీయులకు 12:1,2,16; రోమీయులకు 14:5 • 1 కొరింథీయులకు 2:16 • 2 కొరింథీయులకు 10:3-5 • ఎఫెసీయులకు 4:23,24 • ఫిలిప్పీయులకు 2:3,5-8,15; ఫిలిప్పీయులకు 3:12-15; ఫిలిప్పీయులకు 4:8 • కొలొస్సయులకు 3:2,3 • 1 థెస్సలొనీకయులకు 5:23 • 2 తిమోతికి 1:7 • హెబ్రీయులకు 4:12; హెబ్రీయులకు 8:10 • 1 పేతురు 2:11; 1 పేతురు 4:1 • యాకోబు 1:21 • 3 యోహాను 2

సమాధానం (భయాన్ని, చింతను జయించడం)

• న్యాయాధిపతులు 6:23,24 • కీర్తనలు 4:8; కీర్తనలు 37:11,37; కీర్తనలు 119:165 • యెషయా 9:6,7; యెషయా 26:3,12; యెషయా 32:17,18; యెషయా 48:17,18; యెషయా 53:5; యెషయా 54:10,13; యెషయా 55:12 • మత్తయి 5:9 • యోహాను 14:27; యోహాను 16:33 • రోమీయులకు 5:1; రోమీయులకు 8:6; రోమీయులకు 12:18; రోమీయులకు 14:17-19; రోమీయులకు 15:13,33; రోమీయులకు 16:20 • 1 కొరింథీయులకు 1:3; 1 కొరింథీయులకు 14:33 • 2 కొరింథీయులకు 13:11 • గలతీయులకు 5:22,23 • ఫిలిప్పీయులకు 4:6-9 • 2 థెస్సలొనీకయులకు 3:16 • హెబ్రీయులకు 12:14

పదోన్నతి

• ద్వితీయోపదేశకాండము 28:13 • యోబు 8:6,7 • కీర్తనలు

37:4,5; కీర్తనలు 75:6,7 • సామెతలు 16:3; సామెతలు 22:4,29 • యెషయా 1:19; యెషయా 48:17; యెషయా 54:1-3; యెషయా 60:22 • యోహాను 15:5 • 1 తిమోతికి 6:17

ఐశ్వర్యం, విజయం

• ఆదికాండము 26:12; ఆదికాండము 39:2,3,23 • ద్వితీయోపదేశకాండము 29:9; ద్వితీయోపదేశకాండము 30:5 • యెహోషువ 1:7,8 • 1 రాజులు 2:3 • 2 దినవృత్తాంతములు 20:20; 2 దినవృత్తాం తములు 26:5; 2 దినవృత్తాంతములు 31:21 • నెహెమ్యా 2:20 • యోబు 8:6,7; యోబు 36:10,11 • కీర్తనలు 1:1-3; కీర్తనలు 25:12,13; కీర్తనలు 35:27; కీర్తనలు 118:25 • సామెతలు 28:25 • జెకర్యా 8:12 • 3యోహాను 1:2

(దీవెన, దీవెనకరంగా ఉండడం కూడా చూడండి)

కాపుదల

• కీర్తనలు 3:3-6; కీర్తనలు 27:1-5; కీర్తనలు 32:7; కీర్తనలు 34:4,7,17,19; కీర్తనలు 50:15; కీర్తనలు 91:10-12; కీర్తనలు 121:1-8 • సామెతలు 19:23; సామెతలు 21:31 • యెషయా 54:14,15,17; యెషయా 59:19

సమకూర్పు

• ఆదికాండము 22:13,14 • కీర్తనలు 23:1-6; కీర్తనలు 34:9,10; కీర్తనలు 37:25; కీర్తనలు 84:11 • మత్తయి 6:31-33 • 2 కొరింథీయులకు 9:6-8 • ఫిలిప్పీయులకు 4:19

నెమ్మది

కీర్తనలు 131:2 • యెషయా 30:15; యెషయా 32:17,18 • విలాపవాక్యములు 3:26 • జెఫన్యా 3:17 • 1 థెస్సలొనీకయులకు 4:11 • 2 థెస్సలొనీకయులకు 3:11,12 • 1 పేతురు 3:3,4

మృతులను లేపడం

• 1 రాజులు 17:17-24 • 2 రాజులు 4:32-37; 2 రాజులు 13:20,21 • మత్తయి 10:7,8; మత్తయి 11:4,5 • మార్కు 5:35-43 • లూకా 7:11-17 • యోహాను 11:38-45 • అపొస్తలుల కార్యములు. 9:36-42; అపొస్తలుల కార్యములు. 14:19,20; అపొస్తలుల కార్యములు. 20:9,10; అపొస్తలుల కార్యములు. 26:8 • రోమీయులకు 4:17 • హెబ్రీయులకు 11:35

నిద్ర

• కీర్తనలు 4:8; కీర్తనలు 16:7; కీర్తనలు 127:2 • సామెతలు 3:24; సామెతలు 6:22,23

ఆత్మ నింపుదల, ఆత్మ నడిపింపు

• మత్తయి 4:1 • యోహాను 16:13-15 • అపొస్తలుల కార్యములు. 5:32; అపొస్తలుల కార్యములు. 8:29; అపొస్తలుల కార్యములు. 10:19,20; అపొస్తలుల కార్యములు. 13:2,3; అపొస్తలుల కార్యములు. 15:28,29; అపొస్తలుల కార్యములు. 16:6-10; అపొస్తలుల కార్యములు. 18:5; అపొస్తలుల కార్యములు. 19:21; అపొస్తలుల కార్యములు. 20:22,23; అపొస్తలుల కార్యములు. 21:4,10,11 • రోమీయులకు 8:1,2,13-17 • 2 కొరింథీయులకు 13:14 • గలతీయులకు 5:16-26 • ఎఫెసీయులకు 4:30; ఎఫెసీయులకు 5:17-21 • 1 థెస్సలొనీకయులకు 5:19

బలం

• నిర్గమకాండము 15:2 • ద్వితీయోపదేశకాండము 33:25 • 1 సమూయేలు 30:6 • 2 సమూయేలు 22:33 • కీర్తనలు 27:1,14; కీర్తనలు 31:24; కీర్తనలు 46:1-3; కీర్తనలు 73:26 • యెషయా 11:2; యెషయా 28:5,6; యెషయా 40:28-31; యెషయా 41:10 • 2 కొరింథీయులకు 12:9 • ఎఫెసీయులకు 3:16; ఎఫెసీయులకు 6:10 • ఫిలిప్పీయులకు 4:13 • కొలొస్సయులకు 1:11

భార్య

• సామెతలు 12:4; సామెతలు 14:1; సామెతలు 31:10-31 •1 కొరింథీ 7:2-4,10,11 • ఎఫెసీయులకు 5:22-24,33; కొలొస్సయులకు 3:18 • తీతుకు 2:1-5; 1 పేతురు 3:1-6

బుద్ధి, గ్రహింపు

• ఆదికాండము 41:38,39 • నిర్గమకాండము 31:1-5; నిర్గమకాండము 35:30-35; నిర్గమకాండము 36:1 • 1 దినవృత్తాంతములు 28:11,12,19 • 1 రాజులు 4:29 • యోబు 12:13; యోబు 28:20,28; యోబు 32:8 • కీర్తనలు 18:28; కీర్తనలు 25:14; కీర్తనలు 51:6; కీర్తనలు 111:10; కీర్తనలు 112:5; కీర్తనలు 119:97-99,130 • సామెతలు 2:6; సామెతలు 3:32; సామెతలు 4:5-9; సామెతలు 8:11-21; సామెతలు 20:27 • యెషయా 11:1,2; యెషయా 28:23-29; యెషయా 29:24; యెషయా 40:28 • యిర్మీయా 51:15 • దానియేలు 1:17; దానియేలు 2:20-22,28; దానియేలు 5:12-14 • లూకా 24:45 • 1 కొరింథీ 2:9-12 • యాకోబు 1:5

ఆస్లైస్‌లో మాతో చేరండి

ఇంగ్లీష్
https://youtube.com/allpeopleschurchbangalore
https://instagram.com/allpeopleschurchbangalore
https://facebook.com/apcwo

https://youtube.com/apcbiblecollege
https://instagram.com/apcbiblecollege

https://youtube.com/APCMusicindia

https://www.youtube.com/@apc-free-christian-books

https://youtube.com/@ChrysalisLifeCounseling
https://instagram.com/ChrysalisLifeCounseling

హిందీ
https://youtube.com/APCHindi
https://www.instagram.com/apc_bangalore_hindi

నిన్ను ప్రేమించే దేవుడు నీకు తెలుసా?

దాదాపు 2000 సంవత్సరాల క్రితం, దేవుడు మనిషిగా ఈ ప్రపంచంలోకి వచ్చాడు. అతని పేరు యేసు. అతను సంపూర్ణ పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరరూపము దాల్చిన దేవుడు అయినందున, ఆయన చెప్పిన మరియు చేసిన ప్రతిదీ మనకు దేవుణ్ణి వెల్లడి చేసింది. ఆయన పలికిన మాటలు దేవుని మాటలు. ఆయన చేసిన పన ఎన్నో అద్భుతాలు చేశాడు. అతను రోగులను మరియు బాధపడుతున్నవారిని స్వస్థపరిచాడు. అతను గుడ్డివారికి చూపును దయచేసాడు, చెవిటివారికి వినికిడిని ఇచ్చాడు, కుంటివారిని లేవనెత్తి నడిపించాడు మరియు అన్ని రకాల రోగాలను మరియు వ్యాధులను నయం చేశాడు. అతను కొన్ని రొట్టెలను అద్భుతంగా విస్తరింపజేసి ఆకలితో ఉన్నవారికి ఆహారంగా ఇచ్చాడు, తుఫానును శాంతింపజేసాడు మరియు అనేక ఇతర అద్భుతకార్యాలు చేశాడు.

ఈ కార్యాలన్నీ దేవుడు మంచివాడని, ప్రజలు క్షేమంగా, సంపూర్ణంగా, ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాడని మనకు తెలియజేస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలను తీర్చాలని కోరుకుంటున్నాడు.

అలాంటప్పుడు దేవుడు మనిషిగా మారి మన ప్రపంచంలోకి అడుగు పెట్టాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనమందరం పాపం చేసి, మనలను సృష్టించిన దేవుని యెదుట అయోగ్యులుగా ఉన్నాము. పాపం వలన పరిణామాలు ఉంటాయి . పాపం అనేది దేవునికి మరియు మానవునికి మధ్య ఉన్న దాటలేని ఒక గొప్ప గోడ లాంటిది. పాపం మనల్ని దేవుని నుండి వేరు చేస్తుంది. అది మనల్ని సృష్టించిన సృష్టికర్తతో సహవాసాన్ని కలిగి ఉండకుండా అడ్డుకుంటుంది. అందుకే, మనలో చాలా మంది ఈ వెలితిని ఇతర విషయాలతో పూరించడానికి ప్రయత్నిస్తాము.

మన పాపాల యొక్క మరొక పరిణామం దేవుని నుండి శాశ్వతంగా విడిపోవడం. దేవుని న్యాయస్థానంలో, పాపానికి శిక్ష మరణం. మరణం అనేది నరకంలో దేవుని నుండి శాశ్వతంగా విడిపోవడం.

కానీ శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విముక్తి పొంది దేవునికి పునరుద్ధరింపబడవచ్చు. **"*ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము.*" (రోమా 6:23)** అని బైబిల్ చెబుతోంది. యేసు సిలువపై మరణించి సర్వ లోక పాపాలకు పరిహారం చెల్లించాడు. మూడు రోజుల తరువాత, అతను పునరుద్ధరించి (తిరిగి లేచి), అనేకమందికి తనను తాను సజీవంగా

దేవుడు ప్రేమామయుడు మరియు దయగల దేవుడు. ఏ మనిషి కుడా నరకానికి చేరుకోవాలని అతను కోరుకోడు. కాబట్టి, సర్వ మానవ జాతి పాపం మరియు దాని శాశ్వత పరిణామాల నుండి విముక్తినిచ్చే ఒక మార్గాన్ని అందించడానికి ఆయన వచ్చాడు. అతను పాపులను రక్షించడానికి వచ్చాడు—నీ వంటి మరియు నా వంటి వారిని పాపం మరియు శాశ్వతమైన మరణం నుండి రక్షించడానికి వచ్చాడు.

ఈ ఉచిత పాప క్షమాపణను పొందాలంటే, మనం కేవలం ఒక్కటి మాత్రమే చేయాలని బైబిల్ చెబుతోంది—ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై చేసిన దానిని నమ్మి, అంగీకరించి, ఆయనను హృదయపూర్వకంగా విశ్వసించాలి.

"*ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును...*" (అపొస్తలుల కార్యములు 10:43).

"*...యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు.*" (రోమా 10:9).

మీరు కూడా ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసిస్తే మీ పాపాలకు క్షమాపణ మరియు పాప ప్రక్షాళనను పొందవచ్చు.

ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించాలని మరియు సిలువపై ఆయన మీ కోసం చేసిన కార్యాన్ని మీరు విశ్వసించాలని నిర్ణయించుకోవడంలో మీకు సహాయపడటానికి ఈ క్రింది ప్రార్థన. ఈ ప్రార్థన యేసు మీ కోసం చేసిన దానికి మీ అంగీకారాన్ని తెలియజేయడానికి మరియు మీ పాపాలకు క్షమాపణ మరియు ప్రక్షాళనను పొందడంలో మీకు సహాయం చేస్తుంది. ఈ ప్రార్థన ఒక మార్గదర్శకం మాత్రమే. మీరు మీ స్వంత మాటలలో కూడా ప్రార్థించవచ్చు.

యేసు ప్రభువా, సిలువపై మీరు నా కోసం ఏమి చేశారో ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. మీరు నా కోసం మరణించారు, మీరు మీ విలువైన రక్తాన్ని చిందించారు మరియు నేను క్షమించబడేలా నా పాపాలకు వెలను చెల్లించారు. నిన్ను విశ్వసించే వారు తమ పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ నాకు చెబుతోంది.

ఈ రోజు, నేను నిన్ను విశ్వసించాలని నిర్ణయించుకుంటున్నాను మరియు మీరు నా కోసం సిలువపై మరణించడం మరియు మృతులలో నుండి తిరిగి లేవడం వంటి వాటిని నమ్మి, అంగీకరించాలని నిర్ణయించుకుంటున్నాను. నా

స్వంత మంచి పనుల ద్వారా నన్ను నేను రక్షించుకోలేనని నాకు తెలుసు, అలాగే మరే వ్యక్తి నన్ను రక్షించలేడు. నేను నా పాపాలకు క్షమాపణ పొందలేను.

ఈ రోజు, మీరు నా కోసం మరణించారని, మీరు నా పాపాలకు వెలను చెల్లించారని, మీరు మృతులలో నుండి తిరిగి లేచారని నేను నా హృదయంలో విశ్వసిస్తున్నాను మరియు నా నోటితో ఒప్పుకుంటున్నాను, మరియు మీపై విశ్వాసం ద్వారా, నేను నా పాపాలకు క్షమాపణ మరియు ప్రక్షాళనను పొందుతున్నాను.

యేసయ్య, నీకే కృతజ్ఞతలు. నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింత తెలుసుకోవటానికి మరియు నీకు నమ్మకంగా ఉండటానికి నాకు సహాయం చెయ్యి.

ఆమెన్.

ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

బెంగుళూరు నగరానికి ఉప్పు మరియు వెలుగుగా వుండటం, మన దేశానికి మరియు ఇతర దేశాలకు స్వరంగా వుండటం, మా ఆల్ పీపుల్స్ చర్చ్ యొక్క దర్శనం.

ఆల్ పీపుల్స్ చర్చ్ **యేసును ప్రేమించే, వాక్యాన్ని కేంద్రీకరించిన, ఆత్మతో నిండిన, ఒక కుటుంబ చర్చ్**, ఒక శిక్షణా కేంద్రం, మిషన్స్ మీద దృష్టి ఉంచి ప్రపంచాన్ని చెరుకోవలనుకునే చర్చి.

- ఒక **కుటుంబ చర్చిగా**, మేము క్రీస్తు-కేంద్రీకృత సహవాసంలో ఒక సంఘంగా కలిసి పెరుగుతాము, దేవుని సంఘంగా ఒకరినొకరు ప్రేమతో సంరక్షించుకుంటూ సేవ చేసుకుంటాము.

- ఒక **శిక్షణా కేంద్రంగా**, మేము ప్రతి విశ్వాసిని విజయవంతంగా జీవించడానికి, క్రీస్తువలె పరిణతి చెందడానికి మరియు వారి జీవితం పట్ల దేవుని ఉద్దేశాలను నెరవేర్చడానికి శిక్షణ ఇస్తాము.

- **మిషన్స్ మీద దృష్టి ఉంచె** ఒక చర్చిగా, దేవుని వాక్యం మరియు పరిశుద్ధాత్మ శక్తి యొక్క అద్భుతమైన ప్రదర్శనల ద్వారా యేసు క్రీస్తు యొక్క సువార్తతో మా నగరం, దేశం మరియు ఇతర దేశాలను ఆశీర్వదించడానికి మేము అర్థవంతమైన పరిచర్య చేస్తాము.

- **ప్రపంచాన్ని చెరుకోవలనుకునే** ఒక చర్చిగా, దేవుని రాజ్యం కోసం తమ ప్రాంతాలను ప్రభావితం చేయగల దైవభక్తిగల నాయకులను మరియు పరిశుద్ధాత్మతో నిండిన చర్చిలను పెంపొందించడానికి మేము స్థానికంగా మరియు ప్రపంచవ్యాప్తంగా సేవ చేస్తాము.

APC లో, మేము దేవుని పరిశుద్ధాత్మ అభిషేకం ద్వారా సంపూర్ణ మరియు రాజీపడని దేవుని వాక్యాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నాము. మంచి సంగీతం, సృజనాత్మక ప్రదర్శనలు, అద్భుతమైన విశ్వాస జ్ఞానము, సమకాలీన పరిచర్య పద్ధతులు, సరికొత్త సాంకేతికతలు మరియు ఇతర సంకేతాలు—అద్భుతాలు, సుచక క్రియలు మరియు ఆత్మ సంబంధమైన వరములతో, పరిశుద్ధాత్మ శక్తితో (1 కొరింథీయులకు 2:4,5; హెబ్రీయులకు 2:3,4) దేవుని వాక్యాన్ని ప్రకటించే దేవుడు నియమించిన విధానాన్ని ఎన్నటికీ ప్రత్యామ్నాయం చేయవని మేము నమ్ముతున్నాము. యేసే మా నేపథ్యం, దేవుని వాక్యమే మా విషయ సూచిక, పరిశుద్ధాత్మ యొక్క శక్తి మా పద్ధతి, ప్రజలే మా పిలుపు మరియు మా లక్ష్యం క్రీస్తు వంటి పరిపక్వత.

బెంగుళూరులో మా ప్రధాన స్థావరంతోపాటు, ఆల్ పీపుల్స్ చర్చి భారతదేశంలో అనేక ఇతర చర్చిలను కలిగి ఉంది. ఆల్ పీపుల్స్ చర్చి స్థానాల యొక్క ప్రస్తుత జాబితా మరియు సంప్రదింపు సమాచారాన్ని పొందడానికి, దయచేసి మా వెబ్‌సైట్ **apcwo.org/locations**ను సందర్శించండి లేదా **contact@apcwo.org**కి ఇమెయిల్ పంపండి.

ఉచిత ప్రచురణలు

A Church in Revival
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change
Code of Honor
Divine Favor
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Gifts of the Holy Spirit
Giving Birth to the Purposes of God
God Is a Good God
God's Word—The Miracle Seed
How to Help Your Pastor
Integrity
Interpreting Scripture
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith
The Conquest of the Mind
The End Times
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus
The Night Seasons of Life
The Power of Commitment
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power
The Wonderful Benefits of Praying in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different
Who We Are in Christ
Women in the Workplace
Work—Its Original Design

కొత్త పుస్తకాలు క్రమం తప్పకుండా విడుదలవుతాయి. ఆల్ పీపుల్స్ చర్చ్ క్రిస్టియన్ పుస్తకాలను .PDF, ఆడియో మరియు ఇతర ఫార్మాట్లలో ఉచితంగా డౌన్‌లోడ్ చేయడానికి దయచేసి **apcwo.org/books** ని సందర్శించండి. వీటిలో చాలా పుస్తకాలు ఇతర భాషల్లో కూడా అందుబాటులో ఉన్నాయి. ఉచిత ఆడియో మరియు వీడియో ప్రసంగాలు, ఉపన్యాస పాఠాలు మరియు అనేక ఉచిత ఇతర వనరుల కోసం **apcwo.org/sermons** ని కూడా సందర్శించండి.

క్రిసాలిస్ కౌన్సెలింగ్

క్రిసాలిస్ కౌన్సెలింగ్ మనుషుల జీవితంలోని సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు అధిగమించడానికి వ్యక్తిగత సలహాలను అందిస్తుంది. క్రిసాలిస్ కౌన్సెలింగ్ అనేది శిక్షణ పొందిన మరియు అనుభవజ్ఞులైన క్రైస్తవ సలహాదారుల నిపుణుల బృందం.

మా సేవలు అన్ని వయసుల వారి కోసం అందించబడతాయి మరియు జీవితంలోని అనేక సవాళ్లను పరిష్కరిస్తాయి.

యుక్తవయస్కులు
వ్యక్తిగత సర్దుబాట్లు
సంబంధాల సవాళ్లు
విద్యాసంబంధమైన వెనుకబాటు
పని సంబంధిత సమస్యలు
కుటుంబం / జంటలు: వివాహానికి ముందు, వైవాహిక
తల్లిదండ్రులు / పిల్లలు / తోబుట్టువులు / తోటివారు
ప్రవర్తన రుగ్మతలు
వ్యక్తిత్వ లోపాలు
మానసిక / భావోద్వేగ సమస్యలు
ఒత్తిడి / ట్రామా
ఆల్కహాల్ / మత్తుపదార్థాల దుర్వినియోగం
ఆధ్యాత్మిక సమస్యలు
జీవిత శిక్షణ

క్రిసాలిస్ కౌన్సెలింగ్ సేవలకు రుసుములు సరసమైనవి మరియు అందుబాటులో ఉంటాయి.

మా శిక్షణ పొందిన సలహాదారుల బృందంలో ఒకరితో అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేయడానికి:

వెబ్‌సైట్: **chrysalislife.org**
ఫోన్: +91-80-25452617 or toll-free (భారతదేశంలో) 1-800-300-00998
ఇమెయిల్: **counselor@chrysalislife.org**

క్రిసాలిస్ కౌన్సెలింగ్ అనేది ఆల్ పీపుల్స్ చర్చి & వరల్డ్ ఔట్రీచ్ యొక్క పరిచర్య.

ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చి దాని స్థానిక చర్చి స్వంత సరిహద్దులను దాటి భారతదేశం అంతటా పరిచర్య చేస్తోంది, ప్రత్యేకించి ఉత్తర భారతదేశం. (అ) నాయకులను బలపరచడం, (ఆ) యువకులను పరిచర్యకు శిక్షణ చేయడం మరియు (ఇ) క్రీస్తు శరీరాన్ని నిర్మించడంపై ప్రత్యేక దృష్టి ఉంచుతుంది. యువకుల కోసం అనేక శిక్షణా సదస్సులు మరియు "క్రైస్తవ నాయకుల సదస్సు" ఏడాది పొడవునా జరుగుతాయి. అదనంగా, వాక్యం మరియు పరిశుద్ధాత్మలో విశ్వాసులను శిక్షణ చేసే ఉద్దేశ్యంతో అనేక వేల ప్రచురణల కాపీలు ఇంగ్లీష్ మరియు ఇతర భారతీయ భాషలలో ఉచితంగా పంపిణీ చేయబడతాయి.

ఒక పర్యాయ బహుమతి లేదా నెలవారీ ఆర్థిక బహుమతిని పంపడం ద్వారా ఆర్థికంగా మాతో భాగస్వామిగా ఉండటానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశం అంతటా ఈ పనిలో మాకు సహాయం చేయడానికి మీరు పంపగల మొత్తం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

"All Peoples Church"కి చెల్లించాల్సిన చెక్కు / బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా మీరు మీ బహుమతిని మా కార్యాలయ చిరునామాకు పంపవచ్చు. లేదంటే, మీరు మా బ్యాంక్ ఖాతా వివరాలను ఉపయోగించి బ్యాంక్ బదిలీ ద్వారా నేరుగా మీ సహకారాన్ని చెల్లించవచ్చు.

ఖాతా పేరు: All Peoples Church
ఖాతా సంఖ్య: 50200068829058
IFSC కోడ్: HDFC0004367
బ్యాంకు: HDFC Bank, 7M/308 80 Ft Rd, HRBR Layout, Kalyan Nagar, Bengaluru - 560043, Karnataka.

దయచేసి గమనించండి: *ఆల్ పీపుల్స్ చర్చి భారతదేశం ఆధారిత బ్యాంక్ ఖాతా నుండి మాత్రమే బ్యాంక్ విరాళాలను ఆమోదించగలదు. మీ సహకారాన్ని అందించేటప్పుడు, కావాలనుకుంటే, మీరు మీ సహకారాన్ని ఉపయోగించాలనుకుంటున్న నిర్దిష్ట అన్ని పీపుల్స్ చర్చి శాఖను సూచించవచ్చు. అదనపు వివరాల కోసం, దయచేసి* **apcwo.org/give** *ని సందర్శించండి.*

అలాగే, దయచేసి మీకు వీలైనప్పుడల్లా మా కోసం మరియు మా పరిచర్య కోసం ప్రార్థించండి.

ధన్యవాదాలు, దేవుడు మిమ్మును దీవించుగాక!

DOWNLOAD THE FREE APP!

Search for
"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play





A daily 5-minute video devotional.
A daily Bible reading and prayer guide.
5-minute Sermon summary.
Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.
Resources with sermons, sermon notes, TV programs, books, music and more.

IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!

निःशुल्क ऐप डाउनलोड करें:

ऐप स्टोर या प्ले स्टोर में खोजें
“ऑल पीपुल्स चर्च (APCWO)”/
All Peoples Church Hindi

Available on the App Store

ANDROID APP ON Google Play



विश्वास को मजबूत करने और सुसमाचार साझा करने के लिए विभिन्न विषयों पर आधारित वचनों के टूलकिट।
उपदेशों, टीवी कार्यक्रमों, पुस्तकों, संगीत और बहुत कुछ से भरे संसाधन।
अगर आपको यह पसंद आए, तो
दूसरों को भी इसके बारे में बताएं!

ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కళాశాల

apcbiblecollege.org

భారతదేశంలోని బెంగుళూరులోని ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజ్ మరియు మినిస్ట్రీ ట్రైనింగ్ సెంటర్, పరిశుద్ధాత్మతో నిండిన, అభిషేకించబడిన, ప్రయోగాత్మక శిక్షణ మరియు పరిచర్య కోసం పరిశుద్ధాత్మ యొక్క మానవాతీతమైన శక్తితో పాటు సిద్ధాంతపరమైన మరియు మేధోపరమైన దేవుని వాక్యంలో ఉత్తమ అధ్యయనాన్ని అందిస్తుంది. దైవిక స్వభావాన్ని, దేవుని వాక్యంలో లోతైన మూలాలను మరియు సంకేతాలు, అద్భుతాలు మరియు అద్భుతాల యొక్క శక్తివంతమైన ప్రదర్శనలను నొక్కిచెప్పే పరిచర్య కోసం ప్రభువుతో సన్నిహిత సంబంధం ద్వార ఒక వ్యక్తిని అభివృద్ధి చేయాలన్నది మా విశ్వాసం.

ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజీ (APC-BC)లో, మంచి బోధనతో పాటు, మేము ప్రదర్శనలో దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం మరియు ఉనికిని మరియు దేవుని మానవాతీతమైన పనిని నొక్కిచెబుతున్నాము. అనేకమంది యువకులు మరియు మహిళలు వారి జీవితాలపై దేవుని పిలుపును నెరవేర్చడానికి శిక్షణ పొందారు మరియు పంపబడ్డారు.

మేము మూడు కార్యక్రమాలను(ప్రోగ్రామ్‌లను) అందిస్తున్నాము.

- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో ఒక-సంవత్సరం సర్టిఫికేట్ (C.Th.)
- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో రెండు సంవత్సరాల డిప్లొమా (Dip.Th.)
- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో మూడు సంవత్సరాల బ్యాచిలర్స్ (B.Th.)

తరగతులు ప్రతి వారం, **సోమవారం నుండి శుక్రవారం వరకు, భారత కాలమానం ప్రకారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి (UTC+5:30).** మేము మూడు అభ్యాస ఎంపికలను అందిస్తున్నాము.

- **క్యాంపస్‌లో**: క్యాంపస్‌లో వ్యక్తిగత తరగతులకు హాజరవుతారు.
- **ఆన్‌లైన్**: ఆన్‌లైన్‌లో ప్రత్యక్ష ఉపన్యాసాలకు హాజరవ్వండి.
- **ఇ-లెర్నింగ్**: **apcbiblecollege.org/elearn** ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వీయ-గమన(మీకు వీలైనప్పుడు) అభ్యాసం పొందవచ్చు.థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో మూడు సంవత్సరాల బ్యాచిలర్స్

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి మరియు కళాశాల, పాఠ్యాంశాలు, అర్హత ప్రమాణాలు, ట్యూషన్ ఖర్చుల గురించి మరింత సమాచారం కోసం మరియు దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేయడానికి, దయచేసి **apcbiblecollege.org**ని సందర్శించండి.

దేవుడు తన వాక్యం ద్వారా కార్యం చేస్తాడని మనకు తెలుసు. ఆయన తన వాక్యం ద్వారా విడుదలైన తన శక్తి ద్వారా సమస్తాన్నీ సృష్టించాడు. మన జీవితాల్లో ప్రతి రంగాన్నీ ప్రభావితం చేసే దేవుని జీవాన్ని, ఆయన శక్తిని మోసుకొచ్చేది ఆయన వాక్యమే. తన వాక్యాన్ని మనకు అనుగ్రహించి ఆ వాక్యపు శక్తి ద్వారా మనలో కార్యం చేయాలని దేవుడు ఆశిస్తున్నాడు. ఆయన వాక్యాన్ని ఏ విధంగా అందుకోవాలో కూడా ఆయన మనకు ప్రత్యక్షపరిచాడు. తద్వారా ఆయన వాక్యంలో దాగి ఉన్న జీవాన్ని, శక్తినీ మనలోకి విడుదల చేసి మనలో ఆయన దైవికమైన కార్యాలు మనలో జరిగేలా చేస్తాడు. దేవుడు తన పరిశుద్ధాత్మ శక్తిని ఆశ్చర్యకరమైన, సంభ్రమపరిచే గుర్తులు, అద్భుతాల ద్వారా వెల్లడి చేస్తాడన్నది సత్యమే అయినా దేవుడు తన వాక్యం ద్వారా కూడా పనిచేస్తాడనే విషయాన్ని మనం మరచిపోకూడదు. చాలామంది విశ్వాసులు ఏవో సంభ్రమపరిచే కార్యాలకోసం ఎదురు చూస్తూ దేవుడు తన వాక్యం ద్వారా విడుదల చేసే మానవాతీత కార్యాలను గుర్తించడంలో విఫలమవుతున్నారు. దేవుని వాక్యం అనే **అద్భుత విత్తనం** ద్వారా మనలో విడుదల అయ్యే దేవుని మానవాతీత శక్తిని పొంది అనుభవించడానికి ఈ పుస్తకం కొన్ని సాధారణ సత్యాలను మీకు సేర్పుతుంది.

All Peoples Church & World Outreach
319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org